


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

శుక్రవారం | 5 ఏప్రిల్ 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 160

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, పాల్గుణ మాసం బహుళ ఏకాదశి ఉ.09.56, ధనిష్ట మ.3.06 వర్జ్యం రా.9.50 నుంచి 11.20 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు, దుర్ముహూర్తం ఉ.8.14 నుంచి 9.04 వరకు తిరిగి మ.12.24 నుంచి 1.14 వరకు

# ప్రధాని పాచిక


6 లో

- తెలంగాణపై నరేంద్ర మోడీ తీరు వ్యూహాత్మకం
- రీజనల్ రింగ్ రోడ్, రీజనల్ రింగ్ రైల్‌కు నిధుల వరద
- ఈ క్రెడిట్ మాదే అంటున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- తమ కృషి వల్లనే ప్రధాని పాజిటివ్‌గా స్పందించారని చెబుతున్న ముఖ్యమంత్రి
- ప్రధాన పార్టీల క్రెడిట్ వార్

హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకొని నిర్మించబోతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం రూ.26వేల కోట్లు కేటాయించనుంది. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల అనేక పరిశ్రమలు రావడంతోపాటు వేలమందికి ఉపాధి దొరుకుతుంది. దీనికి అనుబంధంగా రీజనల్ రింగ్ రైల్ కూడా రానుంది. ఊహించనిరీతిలో ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఇది మొత్తం 338 కిలోమీటర్ల ప్రతిపాదిత ఔటర్ రింగ్ రోడ్డు కావడం విశేషం.
అలాగే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ను రూ.760 కోట్లతో విమానాశ్రయం తరహాలో తీర్చిదిద్దుతున్నారు. నాంపల్లి, కాచిగూడ స్టేషన్లను కూడా అభివృద్ధి చేస్తున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ విషయాలను వెల్లడించారు. ఆర్‌ఆర్‌ఆర్ ను ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్ కు 40 కిలోమీటర్ల దూరం నుంచి నిర్మిస్తారు. సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, చౌటుప్పల్, ఆమనగల్లు, షాద్నగర్ మీదగా వెళుతుంది. దీనివల్ల నగరంలో ట్రాఫిక్ పూర్తిగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆర్‌ఆర్‌ఆర్ ను రెండు భాగాలుగా నిర్మించబోతోంది. ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మాణం జరుగుతుంది. దీనికి సంబంధించిన భూసేకరణ పనులు జరుగుతున్నాయి. భారతమాల పథకం ఫేజ్-క్రింద సంగారెడ్డి-నర్సాపూర్-తూప్రాన్-చౌటుప్పల్ గ్రీన్ ఫీల్డ్ అలైన్మెంట్ మంజూరైంది.

## కీలక రాష్ట్రాల్లో ట్రంప్ ఆధిక్యం


6 లో

- ఒపీనియన్ పోల్‌లో బైడెన్ వెనకంజ!
- పలు రాష్ట్రాల్లో బైడెన్ పనితీరు పట్ల ఓటర్లు అసంతృప్తి
- ఇటీవల పోల్ నిర్వహించిన వాల్‌స్ట్రీట్ జర్నల్

అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఓ కీలక ఒపీనియన్ పోల్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. కీలక రాష్ట్రాల్లో డెమోక్రాటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్ కంటే రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్నకే మద్దతు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఏడు రాష్ట్రాల్లో సర్వే చేయగా ఆరు రాష్ట్రాల్లో ట్రంప్నకు ఆధిక్యం లభించనున్నట్లు తెలిసింది.

## లాభాల్లో ముగిసిన మార్కెట్లు


5 లో

- 351 పాయింట్లు లాభపడ్డ సెన్సెక్స్
- 80 పాయింట్లు పెరిగిన నిఫ్టీ
- 3 శాతానికి పైగా లాభపడ్డ హెచ్‌డిఎఫ్‌సీ బ్యాంక్ షేరు విలువ

## సోనియా ఆకాంక్షలకు రాహుల్ బాధితుడు


6 లో

- రాజకీయాల్లో కొనసాగేలా రాహుల్ , ప్రియాంకాపై ఒత్తిడి
- నటి కంగనా రనౌత్ ఘాటు వ్యాఖ్యలు

## అగ్ని ప్రైమ్ మిస్సైల్ విజయవంతం


6 లో

- పరీక్షించిన డీఆర్డీవో..!
- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హర్షం

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## వలంటీర్ ఫైల్ పైనే తొలి సంతకం


2 లో

- రాష్ట్రంలో దిగజారిన రాజకీయాలు
- మళ్లీ మన ప్రభుత్వమే రాబోతోంది
- దుష్ట చతుష్టయాన్ని ఓడించేందుకు మీరంతా సిద్ధమా?
- చంద్రబాబును హంతకుడు అందామా?
- పేద సామాజిక వర్గ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు
- చంద్రబాబులా కిచిడీ మేనిఫెస్టోతో పోటీ పడను
- తిరుపతి జిల్లా మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సీఎం జగన్

## రేపే జన జాతర

- తరలి రానున్న లక్షలాదిమంది
- జాతీయస్థాయి సభను తుక్కుగూడలో నిర్వహిస్తున్న హైకమాండ్
- ఏర్పాట్ల బాధ్యతను స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి
- చారిత్రాత్మక సభగా అభివర్ణిస్తున్న సీఎం
- సభాస్థలికి రాజీవ్ ప్రాంగణంగా నామకరణం

ఈనెల ఆరవ తేదీ న రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడలో జరగనున్న జనజాతర సభ ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రాత్ర సమయంలో పరిశీలించారు.ఆ ప్రాంతానికి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ఆయన అక్కడకు చేరుకున్నారు. రాజీవ్ ప్రాంగణం పేరిట రూపుదిద్దుకుంటున్న మైదానమంతటా కలియతిరిగి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఏర్పాట్లను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆదేశించడం జరిగింది. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సభ జాతీయ స్థాయిది కావడంతో, దానికి తగ్గట్టుగానే ఏర్పాట్లు ఉండాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. జనసమీకరణతో పాటు ఇతర అంశాలపై కూడా అక్కడికక్కడే రేవంత్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు, శ్రేణులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు శ్రీనివాస్ రెడ్డి, నాగేశ్వరరావు, సీతక్క,సురేఖ తదితరులు కూడా పాల్గొన్నారు. తుక్కుగూడ రాజీవ్ ప్రాంగణంలో సభా వేదిక, ఇతర ఏర్పాట్లను పరిశీలించిన సీఎం రేవంత్ రెడ్డి తుక్కుగూడలో కాంగ్రెస్ జాతీయస్థాయి సభ నిర్వహించడం అదృష్టంగా పేర్కొన్నారు.


2 లో

## అంతా ఇంతే!




రాజకీయ యుద్ధం అంటే మల్ల యుద్ధం చేసినంత ఈజీ కాదు సార్

## బీసీలకు 10 ఎంపీ సీట్లు


6 లో

- బీసీ డిమాండ్లను తమ తమ మేనిఫెస్టోలో పొందుపర్చాలి
- అన్ని రాజకీయ పార్టీలు తమ విధాన ప్రకటన తెలియజేయాలి
- బీసీ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం తప్పదు
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య

రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు 10 పార్లమెంటు సీట్లు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులను కోరారు. గురువారం కాచిగూడలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేసిన సమావేశానికి ముఖ్యాతిథిగా కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.సి ఉద్యమం ఉదృతం చేయడానికి తెలంగాణ జిల్లాల వారిగా బి.సి జోడో యాత్ర నిర్వహించాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. బి.సి డిమాండ్లపై విదాన ప్రకటన చేసి తమ తమ మేనిఫెస్టో లో ప్రకటించాలి. 15 లక్షల ఉద్యోగాలను ప్రకటించాలి. లేనిచో పార్టీలను చిత్తుగా ఓడిస్తాం. అన్ని రాష్ట్రాలలో పర్యటించి దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని కృష్ణయ్య హెచ్చరించారు. పోయిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు చాలా తక్కువ సీట్లు ఇచ్చారు. అధికార పార్టీ - ప్రతిపక్ష పార్టీల మధ్య హోరాహోరీ పోరు యున్నందున గెలుపు గుర్రాలు, ఆర్థిక బలం అంటూ బీసీ అభ్యర్థులకు అన్యాయం చేశారు.

## అహంకారంతో రాష్ట్రాన్ని అంధకారం చేశారు

- శవ రాజకీయాలు చేస్తున్న సీఎం జగన్
- వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయడం సరికాదు
- వాలంటీర్లు తటస్థంగా ఉండాలి
- తిరగని ఫ్యాన్‌ను ముక్కలు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- నీ పార్టీ గుర్తుగా గొడ్డలి తెచ్చుకో జగన్ మోహన్ రెడ్డీ
- కొవ్వూరు ప్రజాగళం సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు


2 లో



## సీఎం జగన్ పట్ల దిగజారుడు వ్యాఖ్యలపై ఈసీకి ఫిర్యాదు

విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పట్ల టీడీపీ అధినేత చంద్రబాబు చేస్తున్న దిగజారుడు వ్యాఖ్యలపై అడిషనల్ సీఈవో కోటేశ్వరరావుకు సచివాలయంలోని ఆయన కార్యాలయంలో ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పట్ల, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తెలుగుదేశం అధినేత చంద్రబాబు వాడుతున్న పదజాలం తీవ్ర అభ్యంతరకరమని మల్లాది విష్ణు అన్నారు. ఇప్పటికే మార్కాపురం, ఎమ్మిగనూరు, బాపట్ల బహిరంగ సభలలో సీఎంను కించపరిచేలా బాబు చేసిన వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు అందించినట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై వైసీపీ అందించిన ఫిర్యాదు పట్ల స్పందించిన ఈసీ చంద్రబాబుకు నోటీసులు అందించిందని, అయినా ఆయన తీరు మారకపోవడం బాధాకరమన్నారు. మరోసారి కొత్తపేట సభలోనూ ఆయన ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ప్రవర్తించారని, దీనిపై ఆధారాలతో సహా ఫిర్యాదు అందించినట్లు ఎమ్మెల్యే చెప్పారు. అలాగే ప్రతిఒక్క సభలోనూ బాబు నిబంధనలు అతిక్రమించడంపై ఈసీకి ఆధారాలు సమర్పించినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా వివేకానంద హత్య కేసుకు సంబంధించి బాబు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. మరోవైపు తెలుగుదేశం కుట్రల వల్ల ఆవేదనతో పింఛన్ దారులు మృతి చెందితే దానిని కూడా ముఖ్యమంత్రికి ఆపాదిస్తూ బాబు వ్యంగ్యంగా మాట్లాడటంపై ఈసీకి ఫిర్యాదు చేసినట్లు మల్లాది విష్ణు తెలిపారు. పైగా శవరాజకీయాలు చేస్తూ జోగి రమేష్, పేర్ని నానిలపై టీడీపీ నేతలు బురదచల్లడం విడ్డూరంగా ఉందన్నారు. కనుక విశ్వసనీయత లేని చంద్రబాబు, తెలుగుదేశం నేతల మాటలను రాష్ట్ర ప్రజలు ఎప్పటికీ నమ్మరని మరలా సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు బలంగా కోరుకుంటున్నట్లు తెలియజేశారు.

# తొలి సంతకం వలంటీర్ వ్యవస్థ పైనే

- రాష్ట్రంలో దిగజారిన రాజకీయాలు
- మళ్లీ మన ప్రభుత్వమే రాబోతోంది
- దుష్ట చతుష్టయాన్ని ఓడించేందుకు మీరంతా సిద్ధమా?
- చంద్రబాబును హంతకుడు అందామా?
- పేద సామాజిక వర్గ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు
- చంద్రబాబులా కిచిడీ మేనిఫెస్టోతో పోటీ పడను
- తిరుపతి జిల్లా మేమంతా సిద్ధం బస్సు యాత్రలో సీఎం జగన్

తిరుపతి నుంచి సూర్య ప్రధాన ప్రతినిధి : మరో ఐదు వారాల్లో ఎన్నికలనే కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. ప్రతి వర్గం మంచి చేసే మనం మోసం చేసే చంద్రబాబు కూటమి తలపడతున్నాం. జగన్ను ఓడించాలని వాళ్లు పేదలను గెలిపించాలని మనం. మరో చారిత్రక విజయం దక్కించుకోవడం కోసం సిద్ధమా? అని నాయుడుపేట ప్రజా ప్రభంజనంను ఉద్దేశించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి ప్రసంగించారు. తిరుపతి జిల్లా పరిధిలో గురువారం మేమంతా సిద్ధం బస్సు యాత్ర కొనసాగింది. సాయంత్రం నాయుడుపేటలో జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్ ప్రసంగించారు. ఇవి కేవలం ఎమ్మెల్యేలు, ఎంపీలను ఎన్నుకునేందుకు జరుగుతున్నవి కావు. పేద సామాజిక వర్గ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలు. ఈ ఓటు కేవలం ప్రజా ప్రతినిధుల్ని ఎన్నుకునేందుకు కాదు. మన తలరాతను, మన భవిష్యత్తులను మనంతట మనమే రాసుకునేందుకని గుర్తు ఉంచుకోండని సీఎం జగన్ గుర్తు చేశారు. నాయుడుపేటలో జన ప్రభంజనం కనిపిస్తోంది. ప్రభంజనం అనే పదానికి అర్థం చెబుతూ మంచి చేసిన ప్రభుత్వానికి మద్దతుగా ఇంటింటికి జరిగిన లబ్ధికి అడ్డుతలుగుతున్న దుష్ట చతుష్టయం పై యుద్ధం ప్రకటించడానికి వచ్చిన అన్నదమ్ములు, అక్కచెల్లెమ్మలు, అవ్వలు, తాతలు, సోదరుడు స్నేహితులు అందరికీ మీ జగన్. మీ బిడ్డ రెండు చేతులు జోడించి పేరుపేరునా కృతజ్ఞతలు. ఆ దుష్ట చతుష్టయాన్ని ఓడించేందుకు మీరంతా సిద్ధమా? అని సీఎం జగన్ గర్జించే గొంతుకతో ప్రశ్నించగా సిద్ధం అంటూ అవతలి నుంచి బదులు వచ్చిందన్నారు.

చంద్రబాబును హంతకుడు అనలేమా? : ఈ ఎన్నికలు రెండు భావజాలాలు, పేదల అనుకూల భావజాలం, పెత్తందారుల అనుకూల భావజాలం మధ్య జరుగుతున్న సంఘర్షణ. అన్ని వర్గాలకు మనం మంచి చేశాం. 75 శాతం నా అని పిలుచుకునే సామాజిక వర్గాలకు డీబీటీ ద్వారా నేరుగా అకౌంట్లలో నగదు జమ చేసి లబ్ధి అందించాం. పెన్షన్లను మూడు వేల రూపాయాలకు పెంచుకుంటూ వచ్చాం. ఒకటో తేదీన వలంటీర్ల రూపంలో పెన్షన్లు ఇంటి వద్దకే అందించాం. అలాంటిది తన మనిషితో ఫిర్యాదు చేయించి పెన్షన్ల పంపిణీన్ని అడ్డుకున్నది చంద్రబాబు. పేదలకు ఇళ్ల పట్టాలు అందవద్దని కోర్టులకు వెళ్లారు. పేదల భవిష్యత్తు కొరకు అండగా తోడుగా నిలబడేందుకు మీరంతా కూడా సిద్ధమా? అని అడుగుతున్నా అని సీఎం జగన్ మరోసారి ప్రశ్నించారు. రాజకీయాలు నిజంగా దిగజారిపోయాయి. చెడిపోయాయి. ఏ స్థాయికి అంటే అవ్వాతాతలకు ఇంటి వద్ద ఇచ్చే పెన్షన్లను తాము చెబితేనే చంద్రబాబునాయుడు ఆపించారని అహంకార ధోరణితో వాళ్ల పార్టీ ఎమ్మెల్యేల అభ్యర్థులు (రాజమండ్రి టీడీపీ అభ్యర్థి ఆదిరెడ్డి వాసు పేరు ప్రస్తావన) చెప్పారు. సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నారో చూస్తున్నాం. చంద్రబాబు దుర్మార్గం వల్లే 31 మంది అవ్వా, తాతలు ప్రాణాలు కోల్పోయారు. చంద్రబాబును హంతకుడు అందాం. అంతకంటే దారుణంగా చెబుదామా?. వలంటీర్ వ్యవస్థతో చంద్రబాబు గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. రాష్ట్రంలో 66 లక్షల మంది పెన్షన్లు అందుకుంటున్నారు. జూన్ 4వరకు ఓపిక పట్టండి. మళ్లీ మన ప్రభుత్వమే రాబోతోంది. తొలి సంతకం వలంటీర్ వ్యవస్థపైనే చేసి పెన్షన్ల పంపిణీ కొనసాగిస్తామని సీఎం జగన్ ప్రకటించారు. తెలుసా చంద్రబాబు. తెలుసా యెల్లో ముఠా..మీ జగన్ ఏం చెబుతాడో తెలుసా?. జగన్కు నా తోబుట్టువులుగా భావించే అక్కచెల్లెమ్మలు ఉన్నారు. నన్ను మనసారా ఆశీర్వదించే పేద అవ్వాతాతలు ఉన్నారు. నన్ను జగన్ మామా అని ప్రేమగా పిలిచే నా చిన్నారులు ఉన్నారని గర్వంగా చెబుతాడు ఈ జగన్. భవిష్యత్తు మార్చడం కోసం 58 నెలలుగా అడుగులు పడ్డాయని గర్వంగా ఈ విషయం చెబుతున్నానన్నారు.

చంద్రబాబులా కిచిడీ మేనిఫెస్టోతో పోటీ పడను : చంద్రబాబు ఒక మాట అడుగుతున్నా : అయ్యా చంద్రబాబు నువ్వు 14 ఏళ్లు, మూడుసార్లు సీఎం అని చెబుతావ్ కదా. మరి అన్నేళ్లు చేశానని చెప్పుకుంటూ నీ పేరు చెబితే ఒక్కటంటే



ఒక్క మంచిగానీ, సంక్షేమ పథకం ఎవరికైనా గుర్తొస్తుందా?. పైగా చంద్రబాబుకి గుర్తొచ్చేది వెన్నుపోటని సింబాలిక్గా సైగతో చూపించారు సీఎం జగన్. మనకు కోట్ల మంది అభిమానం ఉంటే ఆ ముఠాకు పొరుగు రాష్ట్రం నుంచి అభిమానులు ఉన్నారు. గత 58 నెలల్లో మీ బిడ్డ వేసిన అభివృద్ధి, సంక్షేమ విత్తనాలు రాబోయే రోజుల్లో చూస్తారు. ఇంటింటికి మంచి చేయగలిగాం కాబట్టే వాళ్ల(చంద్రబాబు అండ్ కో) మాదిరి పొత్తులు, కుట్రలు, ఎత్తులు, జిత్తులతో పని లేదు. మోసం చేయలేదు. మంచి చేశాను కాబట్టే మళ్లీ ఓటేయమని అడిగేందుకు మీ ముందుకు రాగలిగాను. కాబట్టే మీ జగన్ ఇలా ఈరోజున స్వచ్ఛమైన మనసుతో, మంచి చేశాననే ఆత్మవిశ్వాసంతో ఆశీస్సులు కోరుతున్నాడు. రాబోయే ఎన్నికల కోసం కూడా అబద్ధాలు చెప్పడు. సాధ్యం కాని వాగ్దానాలను మేనిఫెస్టోలో పెట్టడు. చంద్రబాబులా కిచిడీ మేనిఫెస్టోతో పోటీ పడాలనుకోవడం లేదు. పేదలపై ఈ జగన్కు ఉన్న ప్రేమ ఈ దేశ రాజకీయ చరిత్రలో మరే నాయకుడికి ఉండదు. మీ బిడ్డ మాట ఇస్తే తప్పేదే లేదు. గుర్తు పెట్టుకోండని సీఎం జగన్ చెప్పారు. ఇప్పటికే కొనసాగిస్తున్న పథకాలు కొనసాగిస్తాం. మరిన్ని అడుగులు వేయగలిగే అవకాశం ఉంటే తప్పక చేస్తాం. ఈ 58 నెలల పాలనలో చెప్పనివి కూడా చాలా చేశాం. భవిష్యత్తులో మేనిఫెస్టోలో చేయగలిగిన మంచి అంతా చేస్తానని మీకు తెలియజేస్తున్నా. మరి మరోసారి బాబును నమ్మొచ్చా? అని ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.

## కీలక రాష్ట్రాల్లో ట్రంప్ ఆధిక్యం

- ఒపీనియన్ పోల్లో బైడెన్ వెనకంజ!
- పలు రాష్ట్రాల్లో బైడెన్ పనితీరు పట్ల ఓటర్లు అసంతృప్తి
- ఇటీవల పోల్ నిర్వహించిన వాల్స్ట్రీట్ జర్నల్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సంబంధించి ఓ కీలక ఒపీనియన్ పోల్ ఆసక్తికర విషయాన్ని వెల్లడించింది. కీలక రాష్ట్రాల్లో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్ కంటే రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్నకే మద్దతు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. ఏడు రాష్ట్రాల్లో సర్వే చేయగా ఆరు రాష్ట్రాల్లో ట్రంప్నకు ఆధిక్యం లభించనున్నట్లు తెలిసింది. బైడెన్ ( పనితీరుపై కొన్ని అంశాల్లో అసంతృప్తిగా ఉన్నట్లు ఓటర్లు తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థ, ఉపాధి కల్పన వంటి సమస్యల పరిష్కారంలో ఆయన సామర్థ్యంపై సందేహం వ్యక్తం చేసినట్లు వాల్ స్ట్రీట్ జర్నల్ నిర్వహించిన ఒపీనియన్ పోల్ తేల్చింది. ఆరు రాష్ట్రాల్లో ట్రంప్నకు ఆరు నుంచి ఎనిమిది పర్సంటేజీ పాయింట్ల ఆధిక్యం లభించినట్లు తెలిపింది. పెన్సిల్వేనియా, మిషిగన్, అరిజోనా, జార్జియా, నెవడా, ఉత్తర కరోలినా, విస్కాన్సిన్ రాష్ట్రాల్లో సర్వే నిర్వహించారు. ఎన్నికల ఫలితాలను ఈ రాష్ట్రాలే అత్యధికంగా ప్రభావితం చేస్తాయనే అంచనాలు ఉన్నాయి. ఒక్క విస్కాన్సిన్లో మాత్రమే ట్రంప్ కంటే బైడెన్ మూడు పాయింట్లతో ముందంజలో ఉన్నారు. సర్వే జరిపిన అన్ని రాష్ట్రాల్లో బైడెన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసినవారి కంటే అసంతృప్తిగా ఉన్నవారే అధికంగా ఉండడం గమనార్హం. అదే ట్రంప్ విషయంలో మాత్రం ఆయన అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పనితీరు బాగుందని ఆరు రాష్ట్రాల్లోని ఓటర్లు అభిప్రాయపడ్డారు. ఒక్క అరిజోనాలో మాత్రమే ఆయనకు నెగెటివ్ మార్కులు వచ్చాయి. మరోవైపు ప్రధాన పోల్స్ను నిరంతరం పర్యవేక్షించే రియల్ క్లియర్ పాలిటిక్స్ మాత్రం బైడెన్, ట్రంప్ మధ్య హోరాహోరీ పోటీ ఉండనుందని తెలిపింది. ప్రధాన పోల్స్ సగటు ఆధారంగా బైడెన్ కంటే ట్రంప్ 0.8 పర్సంటేజీ పాయింట్లతో ముందంజలో ఉన్నట్లు వెల్లడించింది.

# అహంకారంతో రాష్ట్రాన్ని అంధకారం చేశారు



- శవ రాజకీయాలు చేస్తున్న సీఎం జగన్
- వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయడం సరికాదు
- వాలంటీర్లు తటస్థంగా ఉండాలి
- తిరగని ఫ్యాన్ను ముక్కలు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు
- నీ పార్టీ గుర్తుగా గొడ్డలి తెచ్చుకో జగన్ మోహన్ రెడ్డీ
- కొవ్వూరు ప్రజాగళం సభలో మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

కొవ్వూరు నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : సీఎం జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారని,.ఇలా చేయడం ఆయనకు అలవాటుగా మారిందని తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పుడు మళ్లీ శవరాజకీయాలు చేస్తూ, ముసలివారిని చంపేస్తున్నారని విమర్శించారు. 2019 లో శవ రాజకీయాలు చేసి గెలిచారని ఆరోపించారు. మొదట కోడి కత్తి డ్రామా, తర్వాత హు కిల్డ్ బాబాయ్ అన్నారు. కొవ్వూరులో ప్రజాగళం బహిరంగ సభలో సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ మీటింగులకు 1500 బస్సులు పెట్టి ప్రజలకు డబ్బులు ఇచ్చి సభలకు తరలిస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ సభ ప్రారంభం కాగానే జనం వెళ్లిపోతున్నారని విమర్శించారు. రాజకీయం మారుతోందని, జనంలో ట్రెండ్ మారిందని అన్నారు. ఈ ఎన్నికల్లో జగన్ బెండు తీయడం ఖాయమని దెప్పిపొడిచారు. జగన్కు ఇంత అహంకారం పనికిరాదన్నారు. ఆయన అహంకారంతో రాష్ట్రాన్ని అంధకారం చేశారని మండిపడ్డారు. పిల్లల భవిష్యత్తు నాశనం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రజల మనిషిని చెప్పారు. రాష్ట్రం బాగుకోసం జనంలోకి పవన్ వచ్చారని చెప్పారు. రాజమండ్ర ఎంపీ అభ్యర్థిగా బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి పోటీ చేస్తున్నారని గెలిపించాలని కోరారు. తాను ఎండలో ప్రజలు బాగుండాలని వచ్చానని అన్నారు. వైసీపీ డీఎన్ఏలో శవ రాజకీయం ఉందన్నారు. ప్రజలను చంపేసి వారితో శవ రాజకీయాలు చేస్తారని విమర్శించారు. టీడీపీ అధికారంలో ఉంటే ఒకేసారి వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేవాడినని చెప్పారు. జగన్ ముక్కుతూ మూలుగుతూ ఏడాదికి రూ. 250 చొప్పున పెంచాడని మండిపడ్డారు. వలంటీర్ వ్యవస్థకు తాను వ్యతిరేకం కాదన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత వలంటీర్లను కొనసాగిస్తానని స్పష్టం చేశారు. వలంటీర్లు రాజకీయాలు చేయొద్దని సూచించారు. కొంతమంది వైసీపీకి మద్దతుగా ప్రచారం చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకుంటామని చంద్రబాబు హెచ్చరించారు.

వాలంటీర్ల విషయంలో ఇదొక్కటే అభ్యంతరం : టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో ప్రజాగళం సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ రాష్ట్రంలో ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీలనివ్వకూడదని పవన్ కల్యాణ్ మొదటి నుంచి చెబుతున్నారని, ప్రజల కోసం రాజకీయాల్లోకి వచ్చిన మనిషి పవన్ కల్యాణ్ అని కొనియాడారు. కేంద్రంలో మళ్లీ వచ్చే పార్టీ బీజేపీయేనని, రాష్ట్రాన్ని కాపాడుకోవాలన్న ఉద్దేశంతో ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ ఒక కూటమిగా కలిశాయని వెల్లడించారు. ఇక్కడ రాజమండ్ర నుంచి కూటమి అభ్యర్థిగా బీజేపీ నేత పురందేశ్వరి పోటీ చేస్తున్నారని, రాజానగరం, నిడదవోలు అసెంబ్లీ స్థానాల్లో జనసేన అభ్యర్థులు పోటీ చేస్తున్నారని వివరించారు.

వాలంటీర్లు వైసీపీ కోసం పనిచేయడం న్యాయం కాదు : నేను వాలంటీర్ వ్యవస్థకు వ్యతిరేకం కాదు. ప్రజల నుంచి వసూలు చేసిన పన్నులతో రూ.5 వేల జీతం తీసుకుంటూ, ఒక రాజకీయ పార్టీ అయిన వైసీపీ కోసం పనిచేయడం న్యాయమా అని అడుగుతున్నా. ఈ మాటే నేను అడుగుతున్నా. మేం అధికారంలోకి వచ్చినా మిమ్మల్ని తీసెయ్యం. వాలంటీరు వ్యవస్థను కొనసాగిస్తాం. మీరు ఏ రాజకీయ పార్టీకి మద్దతు ఇవ్వకూడదు. ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించడమే మీ విధి. ఈ మాటే నేను చెబుతున్నాను. ఎన్నికల సంఘం కూడా ఇదే చెబుతోంది. వాలంటీర్లు ఏ పార్టీకి మద్దతు ఇవ్వకూడదు, ఎన్నికలు అయిపోయేవరకు వీళ్లెక్కడా జోక్యం చేసుకోకూడదు, ఎన్నికలకు దూరంగా ఉండాలని ఈసీ చెప్పింది. ఇక అక్కడ్నించి జగన్ శవరాజకీయాలు బయల్దేరాయని, పండుటాకుల వంటి ముసలివాళ్లను చంపేయాలని కక్షగట్టాడన్నారు.

జగన్ రెడ్డికి అది అలవాటే : జగన్ రెడ్డికి శవరాజకీయాలు చేయడం అలవాటు. వైసీపీ డీఎన్ఏలోనే శవరాజకీయం ఉంది. వాళ్ల వారసత్వమే శవరాజకీయం. ఎవరైనా మంచి పని చేసి, నాకు ఓటేయండని అడుగుతారు. కానీ కొందరు మనుషులను చంపేసి, దండేసి, ఎదుటివాళ్లపై ఆరోపణలు చేసి ఓట్లు అడిగే దుర్మార్గుడు ఈ జగన్ మోహన్ రెడ్డి. వీళ్ల తండ్రి హెలికాప్టర్ యాక్సిడెంట్లో చనిపోయాడు. కానీ, మా తండ్రిని రిలయన్స్ అధినేత చంపేశాడని అన్నాడా, లేదా? రిలయన్స్ షాపులపై దాడి చేశాడా, లేదా? మళ్లీ రిలయన్స్ వారికి ఒక ఎంపీ సీటు ఇచ్చాడా, లేదా?. తండ్రి లేని బిడ్డను అని చెప్పి 2014లో ఓట్లు అడిగాడు. కానీ ప్రజలు నమ్మలేదు. కొత్త రాష్ట్రం కాబట్టి అనుభవజ్ఞుడైన చంద్రబాబు అయితేనే రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లగలడని నమ్మి మాకు ఓటేశారు. అందుకు కృతజ్ఞతలు. 2019 ఎన్నికల్లో మళ్లీ శవరాజకీయానికి తెరలేపాడు. ముందు కోడికత్తి డ్రామా, ఆ తర్వాత బాబాయ్ గొడ్డలివేటు. జగన్ మోహర్ రెడ్డీ ఇప్పుడైనా చెప్పు. హూ కిల్డ్ బాబాయ్? ఈ దుర్మార్గుడు నారాసుర రక్తచరిత్ర అని దుష్ప్రచారం చేశాడు. ఇప్పుడు వాళ్ల చెల్లెలే చెబుతోంది. రక్తంతో మునిగిపోయిన వైసీపీకి ఓటేయొద్దని అంటోందన్నారు.

ఆ శవాన్ని తీసుకెళ్లి జగన్ ఇంట్లోనే పూడ్చేవాడ్ని : జగన్ ఇంకో మాటకు కూడా భయపడిపోయాడు. నువ్వు పెన్షన్ ఇవ్వకపోతే, నేను వచ్చాక మొదటి నెల నుంచే రూ.4 వేల పెన్షన్ ఇస్తానని చెప్పడంతో భయపడ్డాడు. జగన్ నిన్న డబ్బులు విడుదల చేశాడు. ఇవాళ 80 శాతం మందికి పెన్షన్ ఇచ్చారు. ఈ బుద్ధి ముందేమైంది జగన్ మోహన్ రెడ్డీ? జగన్ ఇంకొక్క రోజు ఆలస్యం చేసుంటే ఆ శవాన్ని తీసుకెళ్లి నేరుగా వాళ్లింట్లోనే పూడ్చేవాడ్ని. అప్పుడు బుద్ధి వచ్చేది. నువ్వు తప్పు చేస్తే ప్రజా సహకారంతో భూస్థాపితం చేస్తాం తప్ప వదిలిపెట్టేది లేదు. శవ రాజకీయాలు చేసే ఫ్యాన్ ఆగిపోయింది. తిరగని ఫ్యాన్ ను ముక్కలు ముక్కలు చేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఫ్యాన్ లాభం లేదు కాబట్టి నీ పార్టీ గుర్తుగా గొడ్డలి తెచ్చుకో జగన్ మోహన్ రెడ్డీ అని చంద్రబాబు ఆవేశంగా ప్రసంగించారు.

## వైసిపికి ఆమంచి రాజీనామా

- చీరాల టిక్కెట్ ఇవ్వాల్సిందేనని పట్టు బట్టిన కృష్ణమోహన్
- కొన్నాళ్లుగా ఆమంచిని పట్టించుకోని వైసీపీ హైకమాండ్
- స్వతంత్రంగా పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నట్టు గుసగుసలు
- 9న కార్యాచరణ ప్రకటిస్తానని ప్రకటన

ఒంగోలు... ప్రకాశం జిల్లా వైసీపీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ పార్టీకి గుడ్ బై చెబుతున్నట్లుగా ప్రకటించారు.. ఈ నెల 9న భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ప్రజల ఆకాంక్షల మేరకే తాను వైసీపీ నుంచి బయటకు వస్తున్నానని ప్రకటించారు.

చీరాల గడ్డను ఎట్టి పరిస్థితుల్లో వదలకూడదనుకుంటున్న ఆమంచి కృష్ణమోహన్ పర్చూరు వైసీపీ టిక్కెట్ ను సైతం వదిలేసుకున్నారు. కొన్నాళ్లు పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గా ఉన్నారు. అయితే ఆయనకు అక్కడ పోటీ చేయడం ఇష్టం లేదు. ఈ విషయాన్ని హైకమాండ్కు తేల్చి చెప్పారు. దీంతో హైకమాండ్ ఆయనను తప్పించి.. యడం బాలాజీని పర్చూరు ఇంచార్జ్ గా నియమించారు. తనకు చీరాల టిక్కెట్ ఇవ్వాల్సిందేనని ఆయన పట్టుబట్టారు. కానీ వైసీపీ హైకమాండ్ పట్టించుకోలేదు. కొన్నాళ్లుగా ఆయన స్వతంత్రంగా పోటీ చేసేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

జనసేన, టీడీపీల్లో చీరాల నుంచి టిక్కెట్ లభించే అవకాశం కూడా లేదు. ఆయన సోదరుడు ఆమంచి స్వాములు జనసేనలో చేరినా ఆయనకూ టిక్కెట్ లభించలేదు. ఈ కారణంగా తనకు ఇచ్చ చీరాల సమన్వయకర్త పదవికి రాజీనామా చేశారు. జనసేనలోనే ఉన్నానంటున్నారు కానీ జనసేన కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. ఆమంచి కృష్ణమోహన్ చీరాల నుంచి ఇండిపెండెంట్ గా పోటీ చేయడానికి సన్నాహాలు చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఆయనకు మంచి అనుచరగణం ఉంది. ఓ సారి ఇండిపెండెంట్ గా గెలిచిన సందర్భం కూడా ఉంది. కానీ ఇప్పుడు రాజకీయం మారిపోయింది. అయినా ఆయన ముందడుగు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

ఆమంచి బ్రదర్స్ కలిసే రాజకీయాలు చేసేవారు. కానీ వారు వేసిన తప్పటడుగులు, ప్రత్యర్థులపై దాడులు వంటి ఘటనలతో చీరాల నియోజకవర్గంలో బలమైన వ్యతిరేక వర్గం ఏర్పడింది. గతంలో ఇండిపెండెంట్ గా గెలిచిన తర్వాత ఆయన టీడీపీలో చేరారు. టీడీపీలో ఆయనకు ప్రాధాన్యత ఇచ్చినా చివరికి వైసీపీలో చేరారు. న్యాయమూర్తులను దూషించిన కేసులోనూ సీబీఐ విచారణ ఎదుర్కొన్నారు. అయినా టిక్కెట్ దొరకలేదు. ఇప్పుడు మళ్లీ ఇండిపెండెంట్ గా పోటీకి సిద్ధమవుతున్నారు.

చీరాలలో గత ఎన్నికల్లో ఆమంచి కృష్ణమోహన్ వైసీపీ తరవున పోటీ చేశారు. అక్కడ చివరి క్షణం వరకూ ఆయనే టీడీపీ అభ్యర్థి అనుకున్నారు. కానీ వైసీపీలో చేరడంతో చివరి క్షణంలో బలమైన అభ్యర్థిగా భావించి కరణం బలరాంకు టిక్కెట్ ఇచ్చారు టీడీపీ అధినేత చంద్రబాబు, అద్దంకి నుంచి కరణం బలరాం రాజకీయాలు చేసేవారు. చీరాలలో గెలవడంతో అక్కడి నుంచే రాజకీయాలు చేస్తున్నారు. వైసీపీలో చేరడంతో ఆమంచికి ప్రాధాన్యం తగ్గించి.. కరణంకే ఇంచార్జ్ పదవి ఇచ్చారు. కరణం బలరాం కుమారుడు కరణం వెంకటేష్ కు ఈ సారి వైసీపీ తరవున టిక్కెట్ లభించింది.



# రేపే జన జాతర

- తరలి రానున్న లక్షలాదిమంది
- జాతీయస్థాయి సభను తుక్కుగూడలో నిర్వహిస్తున్న హైకమాండ్
- ఏర్పాట్ల బాధ్యతను స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి
- చారిత్రాత్మక సభగా అభివర్ణిస్తున్న సీఎం
- సభాస్థలికి రాజీవ్ ప్రాంగణంగా నామకరణం

లోక్సభ ఎన్నికల ప్రచారం ప్రారంభించేందుకు కాంగ్రెస్ సిద్ధమైంది. ఏప్రిల్ 6న తుక్కుగూడ వేదికగా ప్రచార శంఖం పూరించనుంది. లోక్ సభ ఎన్నికలకు సంబంధించిన మేనిఫెస్టో ను తెలంగాణ గడ్డ మీద.....అదీ శాసనసభ ఎన్నికలకు సమర శంఖం పూరించిన తుక్కుగూడ వేదికగానే విడుదల చేయాలని కాంగ్రెస్ అగ్రనాయకత్వం నిర్ణయించింది. తుక్కుగూడలోని 60 ఎకరాల విశాలమైన మైదానంలో జన జాతర బహిరంగ సభను కాంగ్రెస్ నిర్వహించనుంది. మైదానం పక్కనే వాహనాల పార్కింగ్ కోసం సుమారు 300 ఎకరాల స్థలాన్ని అందుబాటులో ఉంచింది. ఈ భారీ బహిరంగ సభలో మేనిఫెస్టోతో ) పాటు తాము అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ఐదు గ్యారంటీలను కాంగ్రెస్ అగ్రనాయకత్వం ప్రకటించనుందిజన జాతర పేరుతో నిర్వహించనున్న ఈ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేత రాహుల్ గాంధీ సహా పలువురు ముఖ్య నేతలు హాజరుకానున్నారు. ఈ క్రమంలో తుక్కుగూడ సభపై మంత్రులతో సీఎం రేవంతడ్డి సమీక్ష నిర్వహించారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, శ్రీధర్బాబు, పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, ఉత్తమ్ కుమార్రెడ్డి, వెంకట్రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్.. సభా ప్రాంగణానికి వెళ్లి ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. తెలంగాణ గడ్డపై ప్రకటించే కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో భారతావని దశ దిశ మార్చనుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. 6 హామీల లబ్ధిదారులు, దరఖాస్తుదారులను ఓటర్లుగా మార్చేందుకు వచ్చే 50 రోజుల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనుంది. తుక్కుగూడలో జరిగే బహిరంగ సభలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ పాల్గొంటారని పార్టీ వర్గాలు చెవుతున్నాయి. ఈ సమావేశంలో లోక్ సభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టో ను ఏఐసీసీ నేతలు విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సిఎం రేవంత్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికల్లో గెలువు కాంగ్రెస్ప్రభుత్వ వంద రోజుల పరిపాలనకు రెఫరెండంగా ఉంటుంది. తెలంగాణలో పార్టీని 14 స్థానాల్లో గెలిపించి సోనియమ్మకు కృతజ్ఞత చెబుదాం అని పిలువునిచ్చారు మహాలక్ష్మి, గృహజ్యోతి, ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, దరఖాస్తుదారుల జాబితాను పార్టీ బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలకు అందజేయనున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి పార్టీకి మద్దతు కూడగట్టే ప్రయత్నం చేయనున్నారు. ఇందుకోసం బృందాలకు శిక్షణ ఇస్తారు. గృహజ్యోతి పథకం పరిధిలోకి వచ్చే 40 లక్షల కుటుంబాలకు ఫిబ్రవరి నుంచి జీరో బిల్లులు అందుతున్నాయి. 40 లక్షలకు పైగా కుటుంబాలు రూ.500 ఎల్పీజీ సిలిండర్లను వినియోగిస్తున్నాయి. దాదావు 35 లక్షల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వీరందరి ఇళ్లకు, లబ్దిదారులకు చేరువై లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గెలుపుకోసం రంగంలోకి దిగుతున్నారని వివరించారు. కార్యకర్తలకు అండగా నిలబడేందుకు, దేశాన్ని కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు నడిచారు. పార్టీకి అండగా నిలబడి సోనియమ్మ నాయకత్వాన్ని బలపరచాల్సిన బాధ్యత అందరిపై ఉంది. అని చెప్పారు రేవంత్

## అనపర్తి అభ్యర్థి మారొచ్చు

- అది టిడిపికి వస్తే రాజమండ్రి ఎంపి గెలుపు సులువు
- చంద్రబాబు కీలక వ్యాఖ్యలు

కొవ్వూరు: పొత్తులో భాగంగా భాజపాకు కేటాయించిన అనపర్తి అసెంబ్లీ స్థానం మార్పు ఉంటుందంటూ పార్టీ వర్గాల్లో జరుగుతున్న చర్చపై చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. అనపర్తి సీటు భాజపాకు కేటాయించినా ఇంకా నిర్ణయం కాలేదని కొవ్వూరు ప్రజాగళం సభలో ఆయన చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలో ఉన్న అనపర్తి స్థానానికి నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని తొలి జాబితాలో తెలుగుదేశం అభ్యర్థిగా ప్రకటించింది. భాజపాతో పొత్తు కుదిరాక ఆ స్థానంలో భాజపా శివకృష్ణంరాజును అభ్యర్థిగా నిలబెట్టింది. అయితే, అనపర్తి స్థానం నుంచి తెలుగుదేశం అభ్యర్థి పోటీ చేస్తే రాజమహేంద్రవరం పార్లమెంట్ స్థానంలో భాజపాకు గెలువు సులభతరం అవుతుందనే వాదన గత కొంతకాలంగా నడుస్తోంది.

దీనిపై తెలుగుదేశం, భాజపా పునరాలోచనలో పడి స్థానం మార్పుపై చర్చలు జరువుతున్నాయి. ఈ తరుణంలో చంద్రబాబు వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.

### రేపు ది ముంబై ఆంధ్ర మహాసభలో

## ఉగాది సందడి - జబర్దస్త్ హంగామా



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ది ముంబై ఆంధ్ర మహాసభ అండ్ జింఖానా దాదర్ లో ధర్మకర్తల మండలి అధికార వర్గం మహిళా శాఖ ఆధ్వర్యంలో ఆరవ తేదీ శనివారం ఉగాది సందడి (జబర్దస్త్ హంగామా) కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కల్చరల్ విభాగం ఉపాధ్యక్షురాలు డాక్టర్ రాధామోహన్ తెలిపారు. ది ముంబై ఆంధ్ర మహాసభ జింఖానా దాదర్ లో నిర్వహించే ఉగాది సందడి జబర్దస్త్ హంగామా కార్యక్రమానికి అధ్యక్షులు సంకు సుధాకర్, ప్రధాన కార్యదర్శి వేముల మనోహర్ ల సారధ్యంలో కొనసాగుతుందని తెలిపారు.

తెలుగువారి సాంస్కృతిక వైభవాన్ని సంతరించే విధంగా ఉగాది సందడి బాలు కొంపల్లి బృందం చే జబర్దస్త్ హంగామా కార్యక్రమాన్ని నిర్వర్తిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వినోదిని (జబర్దస్త్ షో), జబర్దస్త్ నెమలి రాజు లు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అమర్లపూడి శ్వేతా వర్షిని (ఖమ్మం), వడ్లమూడి రేవ(వరంగల్) భరత నాట్యంలో పాల్గొంటారని తెలిపారు. బాలు కంపల్లి బృందంచే తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా కార్యక్రమాలు కొనసాగిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా అఖిల భారత పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల స్వామి, ప్రధాన కార్యదర్శి గడ్డం జగన్నాథంలో పాల్గొంటారని తెలిపారు. ఔత్సాహికులైన కళా బంధువులు హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని డాక్టర్ రాధా మోహన్ తెలిపారు.



# జాతికి స్ఫూర్తి - జగ్జీవన్ రామ్ కీర్తి

● అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగిన నేత
● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
● నేడే బాబు జగ్జీవన్ రామ్ 117 వ జయంతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధానమంత్రి బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతిని పురస్కరించుకొని బాబూజీ సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. జాతీయోద్యమంలో పాల్గొన్న బాబూజీ రాజ్యాంగ పరిషత్ సభ్యునిగానూ సేవలందించారని, స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో తొలి కార్మిక శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి కార్మిక సంక్షేమానికి పాటుపడ్డారన్నారు. కార్మిక పక్షపాతిగా గుర్తింపు పొందిన బాబూజీ రెండు దఫాలు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగానూ సేవలు అందించారని ముఖ్యమంత్రి తెలిపారు.

దేశవ్యాప్తంగా కరవు తాండవిస్తున్నప్పుడు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవం విజయవంతంలో కీలక పాత్ర పోషించారని, రైల్వే, జాతీయ రవాణా శాఖ మంత్రిగానూ బాబూజీ తనదైన ముద్ర వేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్లాఘించారు. అంటరానితనం, కుల వివక్ష నిర్మూలనకు బాబూజీ పోరాడారని, దళితుల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.



# రేవంత్ రెడ్డికి హైకమాండ్ నిర్దేశం

● కాంగ్రెస్‌లో తెగని టికెట్ల పంచాయితీ ● సిగపట్లతో అయోమయం
● బెట్టు వీడని భట్టి, పొంగులేటి ● ప్రత్యామ్నాయాలపై సైతం ముఖ్యమంత్రి కసరత్తు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో మిగిలిన మూడు పార్లమెంటరీ నియోజకవర్గాల అభ్యర్థుల ఎంపికకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం మల్లగుల్లాలు పడుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ లో లోక్ సభ సీట్ల పంచాయితీ కొనసాగుతోనే ఉంది. ప్రత్యేకించి మూడు స్థానాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాగా పోటి ఉండడం ప్రాధాన్యతను సంతరించుకుంది.కరీంనగర్, హైదరాబాద్, ఖమ్మం మూడు స్థానాలు కూడా అత్యంత ప్రతిష్టాత్మకమైనవి కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎటు తేల్చుకోలేని పరిస్థితుల్లో ఉన్నారు. అయితే కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం మాత్రం గెలువు గుర్రాలను ఈ మూడు స్థానాలకు అన్వేషించాల్సిందిగా ముఖ్యమంత్రి కి నిర్దిష్టమైన ఆదేశాలను జారీ చేసింది .ఆ దిశగానే కసరత్తు తుది దశకు చేరింది. మరో రెండు రోజుల్లో దీనికి సంబంధించి మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఆలస్యం కావడంతో ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థులు వెనుకబడి పరిస్థితులు ఉన్నాయని ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. 17 స్థానాలకు గానూ ఇప్పటికే 14 నియోజవర్గాల్లో పార్టీ అభ్యర్థులను ప్రకటించింది.

మిగిలిన స్థానాలపై చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా కరీంనగర్, ఖమ్మం సీట్లపై ఉత్కంఠ నెలకొంది. ఖమ్మం టికెట్ తన భార్యకు కేటాయించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడికి టికెట్ కోసు తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఇద్దరికి కాకుండా రామసహాయం రఘురాంరెడ్డికి టికెట్ ఇవ్వాలని అధిష్ఠానం భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇటు కరీంనగర్ స్థానంపై కూడా ఉత్కంఠ నెలకొంది. కరీంనగర్ రేసులో అల్గిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, రాజేందర్ రావు, తీన్మార్ మల్లన్న ఉన్నారు. ప్రవీణ్ రెడ్డి హుస్నాబాద్ అసెంబ్లీ స్థానాన్ని వదులుకున్నందున.. ఆయనకే టికెట్ ఇవ్వాలని ఆయన అనుచరులు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం మాత్రం ఖమ్మంలో ఓసీకి టికెట్ కేటాయిస్తే కరీంనగర్ లో బీసీ ఇవ్వాలని భావిస్తునట్లు తెలుస్తోంది. భట్టి, పొంగులేటి పట్టు వీడకపోవడంతో మధ్య మార్గంగా రామసహాయం రఘురాంరెడ్డి పేరును పరిశీలిస్తున్నారు. రఘురామ రెడ్డి పొంగులేటికి వియ్యంకుడు అవుతారు. పొంగులేటి కుమార్తెను రఘురాంరెడ్డి చిన్న కుమారుడికి ఇచ్చారు. రఘురాంరెడ్డి పెద్ద కుమారుడు హీరో వెంకటేశ్ కుమార్తెను పెళ్లి చేసుకున్నారు. దీంతో కమ్మ సామాజిక వర్గం కూడా కలిసి వస్తుందని భావిస్తున్నారు. భట్టి మాత్రం తన భార్యకు టికెట్ కేటాయించాలని పట్టుబడుతున్నారు. కరీంనగర్ లో బీజేపీ నుంచి బండి సంజయ్, బీఆర్ఎస్ నుంచి వినోద్ కుమార్ పోటీ చేస్తున్నారు. అయితే బండి అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడంతో కాస్త సెంటిమెంట్ కలిసివస్తుందని కాంగ్రెస్ భావిస్తోంది. బండి సంజయ్ ని తట్టుకుని గెలిచే అభ్యర్థి ఎంపిక చేయాలని భావిస్తోంది. ప్రవీణ్ రెడ్డికీ దాదాపు టికెట్ ఖరారు చేసే అవకాశం ఉంది. ఇక హైదరాబాద్ కు సంబంధించి ఫిరోజ్ ఖాన్ లేదా మరో నేతకు టికెట్ ఇచ్చే అవకాశం ఉంది.



# ఎండ తీవ్రత నేపథ్యం

## యాదాద్రిలో భక్తులకు సౌకర్యాల కల్పన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: రాష్ట్రంలో పది, ఇంటర్ పరీక్షలు పూర్తయి పాఠశాలు, కళాశాలలకు సెలవులు ప్రకటించిన దృష్ట్యా రాష్ట్రంలోని పలు దేవాలయాలను సందర్శించే భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో అన్ని దేవాలయాల్లో భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించాలని దేవాదాయ ధర్మాదాయ కమీషనర్ హనుమంత రావు ఆదేశించడంతో అన్ని ప్రధాన దేవాలయాల్లో భక్తులు ఎండబారిన పడకుండా షామియానాలు, ఆలయ ప్రాంగణంలో పలు చోట్ల తాగునీటి సౌకర్యాలు, చిన్న పిల్లలకు పాలిచ్చే లాక్టేషన్ గదులు, వృద్ధులు, వికలాంగులకు వీల్ ఛైర్లు, క్యూ కాంప్లెక్స్ ల వద్ద షెడ్ తదితర ఏర్పాట్లను చేపట్టాయి. దీనిలో భాగంగా, రాష్ట్రంలోనే ప్రధాన ఆలయమైన యాదగిరి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి ఆలయంలో భక్తులకు విస్తృత ఏర్పాట్లను కల్పించారు. భక్తులు ఎండకు ఎండకుండా, కాళ్ళు కాలకుండా, వానకు తడవకుండా ఉండేందుకు గుట్ట పైన ప్రధాన ఆలయంలో ఆధునిక జర్మన్ హాంగర్ షెడ్ ను ఏర్పాటు చేశారు. ఉత్తర మాడ వీధిలో 23000 చ.అ. విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ హాంగర్ షెడ్ వల్ల స్వామి వారి దర్శనానంతరం భక్తులు సేద తీరడానికి సౌకర్యం ఏర్పడింది.

అదేవిధంగా, క్యూ లైన్లలో బాలింతలు తమ పిల్లలకు పాలిచ్చేందుకు వీలుగా ప్రత్యేకంగా లాక్టేషన్ గదులను ఏర్పాటు చేశారు. వేసవి సందర్భంగా దాహార్తి తీర్చేందుకు జర్మన్ హాంగర్ సమీపంలోనూ, క్యూ లైన్ల వద్ద మంచినీటి నల్లాలను ఏర్పాటు చేయడంతో పాటు, భక్తులు కూర్చోవడానికి ప్రత్యేకంగా సీటింగ్ సదుపాయం ఏర్పాటు చేశారు. భక్తుల రద్దేని దృష్టిలో ఉంచుకొని క్యూ కాంప్లెక్స్ వద్ద ఏసీ సామర్థ్యాన్ని పెంచడం జరిగింది. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ప్రోటోకాల్ విభాగం వద్ద వీల్ చైర్ల సదుపాయం కల్పించారు. దైవ దర్శనానికి వెళ్లే భక్తులకు టికెట్ కౌంటర్ నుండి క్యూ కాంప్లెక్స్ వరకు షెడ్ లను ఏర్పాటు చేయడం జరిగింది. సామాన్య భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ వసతుల పట్ల భక్తులు హర్షామోదాలు వ్యక్తం చేస్తున్నారు.

# దేశ భద్రతకే ప్రమాదం

## గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మల్లు భట్టి విక్రమార్క ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్తో దేశ భద్రతకు ప్రమాదం తెచ్చారని గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ను గత పాలకులు వ్యక్తిగతంగా వినియోగించారని మండిపడ్డారు. ఈ వ్యవహారంపై పద్ధతి ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు భట్టి తెలిపారు. గురువారం ఆయన తుక్కుగూడలో సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. తుక్కుగూడలో జరిగే జన జాతర సభ దేశానికి దిశా నిర్దేశం చేయబోతోందన్నారు డిప్యూటీ సీఎం భట్టి. దేశంలోనే తుక్కుగూడ సభ చారిత్రాత్మకం కానుందని, లోక్సభ ఎన్నికల మేనిఫెస్టోను జన జాతర సభ నుంచే ఏఐసీసీ ప్రకటించనుందని పేర్కొన్నారు. మరోవైపు, ఫోన్ ట్యాపింగ్ కేసుపైనా స్పందించారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను, గత పాలకులు వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని దుయ్యబట్టారు. వ్యక్తిగత కుటుంబ జీవితాలు, వ్యాపారులు, అధికారులు, జడ్జీలు ఏం మాట్లాడుకుంటున్నారో నిబంధనలకు విరుద్ధంగా విన్నారని మండిపడ్డారు.దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్కు కాంగ్రెస్ మాత్రమేనని తెలిపారు. అవాస్తవాలు మాట్లాడే బీఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదని భట్టి ఎద్దేవా చేశారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ నాయకులు.. గత పాపాలకు బాధ్యత లేదంటే ఎలా అని భట్టి నిలదీశారు.

జూన్ మాసంలో వచ్చిన వర్షాలను కేసీఆర్ ఒడిసి పట్టలేదని, అవసరం లేకున్నా గొప్పల కోసం నాగార్జున సాగర్ నీటిని కిందికి వదిలారని మండిపడ్డారు. నిర్మాణ లోపంతో కాళేశ్వరంలో గోదావరి నీటిని కిందికి వదలాల్సి వచ్చిందన్న భట్టి విక్రమార్క.. కేసీఆర్ తప్పిదాల వల్ల రాష్ట్రం ఇబ్బంది పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీల అమలులో ఒక్కరోజు ఆలస్యమైనా ఆలస్యమేనని భావించి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమల్లోకి తెచ్చామని చెప్పుకొచ్చారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో డ్వాక్రా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలను అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేసీఆర్ ఫాంహౌస్లో మూడు నెలలు పడుకొని బయటికి వచ్చి, కరెంటు లేదంటూ మాట్లాడుతున్నారని భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్కు పనికిరాని సబ్ క్రిటికల్ టెక్నాలజీని వాడారని మండిపడ్డారు. డిస్కంలు, జెన్కోలు బీఆర్ఎస్ పాలనలో కుప్పకూలిపోయాయని దుయ్యబట్టారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు, వరంగల్ నుంచి మహబూబ్నగర్ వరకు తుక్కుగూడ సభకు కదలి రావాలని పిలుపునిచ్చారు భట్టి. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను ఎలా అమలు చేస్తుందో, తెలంగాణ మోడల్గా తుక్కుగూడలో ఏఐసీసీ నాయకత్వం సందేశం ఇవ్వబోతోందని భట్టి తెలిపారు.

# శిఖర ప్రతిష్ఠ, కుంభాభిషేకం

## కార్యక్రమంలో మంత్రి సురేఖ



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:హైదరాబాద్ హైటెక్ సిటీలోని అన్నమయ్య సమేత స్వరసిద్ధి వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన శిఖర ప్రతిష్ట, కుంభాభిషేకం కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి సురేఖ పాల్గొన్నారు. అనంతరం శ్రీనివాస కళ్యాణంలో పాల్గొన్నారు.

# హోంగార్డ్స్,ఐజి, స్టీఫెన్ రవీంద్రలపై పలు ఆరోపణలు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫిర్యాదు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: సైబరాబాద్ మాజీ సీపీ, ప్రస్తుత హోంగార్డ్స్ ఐజీగా ఉన్న స్టీఫెన్ రవీంద్రపై ముఖ్యమంత్రి రేవంతడ్డికి ఫిర్యాదు అందింది. కమాండ్ కంట్రోల్ డీఎస్పీ గంగాధర్ ఈ ఫిర్యాదు చేశారు. తాను నార్సింగి సీఐగా ఉన్న సమయంలో భూ వివాదంలో జోక్యం చేసుకున్నానంటూ స్టీఫెన్ రవీంద్ర తనను సస్పెండ్ చేశారని తెలిపారు. శంకర్ పల్లి జన్వాడ భూ కబ్జాదారులతో ఆయన చేయి కలిపి, తనపై ఎటువంటి విచారణ చేయకుండానే సస్పెండ్ చేశారని ఆరోపించారు. తన సస్పెన్షన్ ఉత్తర్వులను కూడా ఓ పెళ్లికి పిలిచి డీసీపీ వెంకటేశ్వర్లు అందించారన్నారు. రవీంద్ర వల్ల తాను ఏడాది సమయం నష్టపోయానని, అతనిపై చర్యలు తీసుకోవాలని గంగాధర్ కోరారు. సస్పెండ్ వల్ల తాను ప్రమోషన్ అవకాశం కోల్పోయానని గంగాధర్ ఆవేదన వ్యక్తం చేశారు. తనకు ప్రమోషన్ కల్పించే అవకాశాన్ని పరిశీలించాలంటూ హైకోర్టు ఆదేశించినప్పటికీ న్యాయస్థానం ఉత్తర్వులను స్టీఫెన్ లెక్కచేయలేదనే విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. తననే కాదని పలువురు కిందిస్థాయి అధికారులను కూడా ఆయన ఎంతో ఇబ్బంది పెట్టారంటూ ఫిర్యాదు కాపీలను చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, డీజీపీ రవిగుప్తా, హోంశాఖకు, డీవోపీటీకి పంపించారు. స్టీఫెన్ రవీంద్ర ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఏపీలో అధికారంలోకి వచ్చిన తర్వాత రవీంద్రను ఏపీకి తీసుకువెళ్లాలనుకున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రాలేదు. అప్పట్లో రాష్ట్రంలో అధికారంలో కేసీఆర్ ప్రభుత్వం మాత్రం అంగీకరించింది. ఐజీ హోదాలో ఉన్న రవీంద్రకు కొద్దిరోజుల క్రితమే తెలంగాణ ప్రభుత్వం అదనపు డైరెక్టర్ జనరల్ గా ప్రమోషన్ కల్పించింది. హోంగార్డుల సంక్షేమం చూస్తున్న స్టీఫెన్ కు ప్రమోషన్ సమయంలో పోలీసు క్రీడలు, సంక్షేమం బాధ్యతలను ప్రభుత్వం అదనంగా అప్పగించింది.



# ప్రధాని పాచిక

● నరేంద్ర మోడీ తీరు వ్యూహాత్మకం ● రీజనల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్‌కు నిధుల వరద ● ఈ క్రెడిట్ మాదే అంటున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
● తమ కృషి వల్లనే ప్రధాని పాజిటివ్‌గా స్పందించారని చెబుతున్న ముఖ్యమంత్రి ● ప్రధాన పార్టీల క్రెడిట్ వార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకొని నిర్మించబోతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం రూ.26వేల కోట్లు కేటాయించనుంది. ఆర్ఆర్ఆర్ నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల అనేక పరిశ్రమలు రావడంతోపాటు వేలమందికి ఉపాధి దొరుకుతుంది. దీనికి అనుబంధంగా రీజనల్ రింగ్ రైల్ కూడా రానుంది. ఊహించనిరీతిలో ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయి. ఇది మొత్తం 338 కిలోమీటర్ల ప్రతిపాదిత ఔటర్ రింగ్ రోడ్డు కావడం విశేషం.

అలాగే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ను రూ.760 కోట్లతో విమానాశ్రయం తరహాలో తీర్చిదిద్దుతున్నారు. నాంపల్లి, కాచిగూడ స్టేషన్లను కూడా అభివృద్ధి చేస్తున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ విషయాలను వెల్లడించారు. ఆర్ఆర్ఆర్ ను ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్ కు 40 కిలోమీటర్ల దూరం నుంచి నిర్మిస్తారు. సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, చౌటుప్పల్, ఆమనగల్లు, షాద్నగర్ మీదగా వెళుతుంది. దీనివల్ల నగరంలో ట్రాఫిక్ పూర్తిగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆర్ఆర్ఆర్ ను రెండు భాగాలుగా నిర్మించబోతోంది. ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మాణం జరుగుతుంది. దీనికి సంబంధించిన భూసేకరణ పనులు జరుగుతున్నాయి. భారతమాల పథకం ఫేజ్- క్రింద సంగారెడ్డి-నర్సాపూర్-తూప్రాన్-చౌటుప్పల్ గ్రీన్ ఫీల్డ్ అలైన్మెంట్ మంజూరైంది. దక్షిణ భాగం పరిధిలోకి వచ్చే చౌటుప్పల్-ఆమనగల్లు-షాద్నగర్-సంగారెడ్డి మధ్య 182 కిలోమీటర్ల మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించేందుకు కేంద్ర జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ అంగీకరించారు. యుటిలిటీస్ ఛార్జీలు భరించేందుకు తాము సిద్ధమన్నారు. వీటిని భరించేందుకు కేంద్రం సిద్ధం కావడంతో ఈ ప్రాజెక్టులో కదలిక వచ్చింది. ఇన్ని నిధుల కేటాయింపు అనేది కిషన్ రెడ్డి కోసం, బీజేపీ కోసం అన్నట్లుగా లేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోసం కేటాయించినట్లుగా ఉందంటూ స్థానిక బీజేపీ నాయకులు విమర్శిస్తున్నారు. వాస్తవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నా రని భారతీయ జనతా పార్టీ నాయకులు అంటున్నారు. ట్రిపుల్ ఆర్ కు నిధులు కేటాయింపుకు సంబంధించి ఇది తమ ప్రభుత్వ ఘనతగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పుకుంటుంది. ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రం మంచి సంబంధాలు ఏర్పరచుకున్నామనీ పలుమార్లు ప్రకటించారు .కేంద్రం మరియు రాష్ట్ర మధ్య అనేక ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉంది అని చెప్పారు. ఈ క్రమంలోనే రీజినల్ రింగ్ రోడ్డు కు నిధులు ప్రధానమంత్రి కేటాయించారని చెబుతున్నారు .పనిలో పనిగా దీనిని ఎన్నికల ప్రచార అస్త్రంగా కూడా వాడుకునేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు. ఇటీవల పలు మార్లు రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఇదే విషయాన్ని పదే పదే ప్రస్తావించారు. ప్రధానమంత్రి తనకు బాగా సన్నిహితులు అని పేర్కొన్నారు. అయితే రీజినల్ రింగ్ రోడ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను ప్రధానమంత్రి పరిగననలోకి తీసుకున్నారని మంత్రి చెప్పారు. నిధులు మంజూరైన నేపథ్యంలో రీజినల్ రింగ్ రోడ్ పనులు ఊపందుపూరు ఉన్నాయని కూడా ఆయన వెల్లడించడం కొసమెరుపు.

**బిజెపి ఘనత అంటున్న కిషన్ రెడ్డి**

ఇదిలా ఉండగా కేవలం కేంద్రమంత్రి మరియు తెలంగాణ రాష్ట్రానికి కిషన్ రెడ్డి చెందినవారు కావడం వల్లనే 26 వేల కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని భారతీయ జనతా పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఈ మేరకు బహిరంగంగానే వారు ప్రచారం చేసుకుంటున్నారు. తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సైతం దీనికి సంబంధించి పలుమార్లు ప్రస్తావిస్తున్నారు. తన కృషి వల్లనే ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్రం పట్ల చొరవ చూపారని, నిధులు కేటాయించారు అని తెలియజేశారు. సమీప భవిష్యత్తులో మరిన్ని నిధులు తెలంగాణకు కేటాయించడానికి అనుకూలంగా ఉన్నారని కూడా ఆయన స్పష్టం చేశారు. దీంతో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న తీరుతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కు నిధుల కేటాయింపు జరగడం కదలిక రావడం తమ వల్లనే అని కాంగ్రెస్ పార్టీ అంటోంది. అయితే ఇది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వల్లనే సాధ్యమైంది అని కూడా భారతీయ జనతా పార్టీ నాయకులు చెప్తున్నారు. ప్రస్తుతం ఇది హాట్ టాపిక్ గా మారింది.

**వ్యూహాత్మకమేనా!**

ప్రధానమంత్రి ఎన్నికల సమయంలో భారీగా నిధులు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది.వ్యూహాత్మకంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీకి కలిసి వచ్చే విధంగా తెలంగాణపై మమకారాన్ని ప్రదర్శించారని అంటున్నారు .ఇది ప్రధాని ద్విముఖ వ్యూహంతో వ్యవహరించారు అనడానికి ప్రబల నిదర్శనంగా మారిందని విశ్లేషకుల భావన. రీజనల్ రింగ్ రోడ్ మరియు రీజినల్ రింగ్ రైలు వల్ల కనీసం ఐదు జిల్లాలలో భారతీయ జనతా పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అంటున్నారు.

# అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ

## నాగార్జునసాగర్ ఘటనపై కలెక్టర్ ఆగ్రహం



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : నాగార్జునసాగర్ హిల్ కాలనీలో తాగునీటి ట్యాంకులో కోతులు పడి చనిపోయిన సంఘటనపై జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు . ఈ విషయంపై నందికొండ మున్సిపల్ కమిషనర్, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లకు ఆమె షోకాజ్ నోటీసులు జారీ చేశారు. అంతేకాక స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టీ. పూర్ణచందర్ ను విచారణ అధికారిగా నియమించారు.సంఘటనపై తక్షణమే పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ఆమె ఆదేశించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గురువారమే నందికొండ హిల్ కాలనీని సందర్శించి విచారణ చేపట్టి తన నివేదికను సమర్పించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విచారణ నివేదిక ప్రకారం నాగార్జునసాగర్ విజయ విహార్ హిల్ కాలనీలో కోతులు పడి చనిపోయిన వాటర్ ట్యాంక్ ద్వారా కేవలం 9 గృహాలకు మాత్రమే తాగునీరు సరఫరా అవుతున్నట్లు తన విచారణలో తేలిందని, ఈ ఇండ్లలో 49 మంది మాత్రమే ఉన్నారని వెల్లడించారు. మొత్తం హిల్ కాలనీలో 3 పెద్ద ట్యాంకులు ఉన్నాయని, 2 హిల్ కాలనీకి, మరొకటి పైలాన్ కాలనికి తాగునీరు అందిస్తున్నాయని, కోతులు పడి చనిపోయిన తాగునీటి ట్యాంకు ప్రత్యేకంగా ఉందని, ఇది కేవలం 9 ఇండ్లకు మాత్రమే తాగునీటిని సరఫరా చేస్తున్నట్లు తన విచారణలో తెలిసిందని పేర్కొన్నారు. సంఘటన జరిగిన వెంటనే నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కోతులు పడి చనిపోయిన నీటి ట్యాంకు నుండి నీరు రావటం లేదని గుర్తించడం జరిగిందని, ఈ నెల 3 తేదీన మధ్యాహ్నం 2 గంటలకు ఈ విషయాన్ని గమనించడం జరిగిందని, తక్షణమే నీటి సరఫరా నిలిపివేయడమే కాకుండా, చనిపోయిన కోతులను తొలగించినట్లు వెల్లడించారు. అంతేకాక మిషన్ భగీరథ ప్రధాన ఇంట్రా పైపులైన్ తో ఉన్న లింకును కూడా తీసివేయడం జరిగిందని, ఈ సంఘటన వల్ల ఇప్పటివరకు ఎవరికి ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తలేదని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సైతం హిల్ కాలనీని సందర్శించి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సమీక్షించడం జరిగిందని, ఆరోగ్య శాఖ ద్వారా అవసరమైన మందులు కూడా సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. అలాగే 9 గృహాలకు సంబంధించిన ప్రజలకు తాగునీరు అందించేందుకు ప్రత్యామ్నాయ పైపులైను ఏర్పాటు చేయడం జరిగిందని తన విచారణ నివేదికలో పేర్కొన్నారు.

## దేశ పునర్నిర్మాణంలో

# అద్వితీయమైన పాత్ర

### పీడిత , తాడిత వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా సాగిన బాబు జగ్జీవన్ రామ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: పీడిత, తాడిత వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తన జీవితాన్ని అర్పించిన గొప్ప యోధుడు బాబు జగ్జీవన్ రామ్ (బాబూజీ) అని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి (ఏప్రిల్ 5) సందర్భంగా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం, కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాలు, స్వాతంత్ర్యానంతరం దేశ పునర్నిర్మాణంలో ఆయన పోషించిన అద్వితీయమైన పాత్రను మంత్రి సురేఖ స్మరించుకున్నారు. భారత ఉపప్రధానిగా, కార్మిక మంత్రిగా, ఆహార, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా ఎన్నో శాఖలను సమర్థవంతంగా నిర్వహించి భారతదేశ పురోగమనంలో ప్రభావంతమైన పాత్రను బాబూజీ పోషించారని అన్నారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటానికి గుర్తుగా ప్రతి ఏటా ఏప్రిల్ 5 న సమతా దివస్ (సమానత్వ దినోత్సవం) ను జరువుకుంటున్నామని మంత్రి తెలిపారు. భారత రాజకీయాల్లో ఆయనది చెరగని ముద్ర అని, యువ నాయకత్వానికి బాబూ జగజ్జీవన్ రామ్ స్ఫూర్తిప్రదాతగా నిలుస్తారని మంత్రి సురేఖ తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ ఆదర్శాలను, సిద్ధాంతాలను ఆవాహన చేసుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి అహరహం శ్రమిస్తున్నదని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# చట్టాన్ని ఉల్లంఘిస్తే శిక్షార్హులు

## ఫోన్ ట్యాపింగ్‌పై కేంద్ర మంత్రి కీలక వ్యాఖ్యలు



తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్: తెలంగాణలో కలకలం స్పష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్ర మంత్రి స్పందంచారు. టెలిగ్రాఫ్ చట్టాన్ని ఉల్లంఘించి ఫోన్ ట్యాపింగ్ చేస్తే కేంద్రం తగిన చర్యలు తీసుకుంటుందని కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద నేరంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు. ఎవరిదైనా ఫోన్ ట్యాపింగ్ చేయాలనుకుంటే ప్రత్యేక అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు.ఈసారి తెలంగాణలో బీజేపీ గణనీయంగా పుంజుకుంటుందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరాటం చేసినందుకు తమ ఓటు బ్యాంకు 14 శాతానికి పెరిగినట్లు అనురాగ్ గుర్తు చేశారు. గిరిజన విశ్వవిద్యాలయానికి భూమి ఇవ్వడానికి గత కేసీఆర్ ప్రభుత్వానికి 6 సంవత్సరాలు పట్టిందన్నారు. 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న తమ పార్టీ ప్రభుత్వాన్ని ఎలా కూల్చగలదని ఠాకూర్ ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి అనవసరంగా మాట్లాడుతున్నారని చెప్పారు.ఎలక్షన్స్ కు ముందే! బీఆర్ఎస్ కుటుంబ పార్టీగా ఉందన్నారు. అందుకే ఆ పార్టీని నేతులు వీడుతున్నట్లు చెప్పారు. ఇదిలా ఉండగా మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ కొనసాగుతోంది. ప్రణీత్ రావు టీమ్ హైకోర్టు జడ్జీల ఫోన్లు కూడా ట్యాప్ చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రాధాకిషన్ రావు కస్టడీ పిటిషన్ సందర్భంగా పోలీసులు నాంపల్లి కోర్టుకు ఈ విషయాన్ని తెలిపారు. ఎస్ఐబీ టీం రాజకీయ నాయకులు, ప్రైవేట్ వ్యక్తులతో పాటు హైకోర్టు జడ్జీల ఫోన్లను ట్యాప్ చేసినట్లు అనుమానం వస్తుందని వాదించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న రాధాకిషన్ రావుపై మరో కేసు నమోదు చేశారు పోలీసులు ఆయన తన కూతురు పేరిట కొనుగోలు చేసిన ప్లాటు సేల్ డీడ్ ను బలవంతంగా రద్దు చేయించారని ఓ వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రాధా కిషన్ రావుపై కేసు నమోదు అయింది. టాస్క్ఫోర్స్ మాజీ ఓఎస్డీ రాధాకిషనరావుపై మరో కేసు నమోదైంది. తన కుమార్తె పేరిట కొనుగోలు చేసిన ఫ్లాటు సేల్ డీడ్ను బలవంతంగా రద్దు చేయించారని సుదర్శన్కుమార్ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కూకట్పల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. రాధాకిషనరావుతో పాటు.. ఎంవీ రాజు, విశ్వనాథరాజు మరికొందరి పేర్లను జాబితాలో చేర్చారు. ఫిర్యాదులో పేర్కొన్న మేరకు వివరాలిలా ఉన్నాయి. కూకట్పల్లి విజయనగర్ కాలనీకి చెందిన మునగపాటి సుదర్శన్కుమార్ (52) వ్యాపారి. ఆయన స్నేహితులు ఎస్ఆర్నగర్కు చెందిన ఎంవీ రాజు, సనత్నగర్కు చెందిన ఏవీకే విశ్వనాథరాజు తమకు చెందిన రాజేశ్వర కన్స్ట్రక్షన్స్లో పెట్టుబడి పెడితే 10 శాతం వాటా ఇస్తామని సుదర్శన్కు సూచించారు.

సంపాదకీయం
editpage@suryaa.com

# చెత్తబుట్టలుగా మారుతున్న సముద్రాలు!

భూతలంపై 70 శాతం జలావరణమే. జల వనరుల్లో దాదాపు 97 శాతం సాగర జలమే. సముద్రాలు సకల జీవరాసులకు నెలవు. భూగ్రహం మీద వెలసిన మహాద్భుతం మహాసముద్ర సృష్టి మాత్రమే. జీవవైవిధ్యాలకు ఆదరువు, పర్యావరణ పరిరక్షణకు హితవరిగా సముద్రాలు విశ్వమానవాళికి ఎనలేని సేవలను అందిస్తున్నది. సముద్రడిని దైవంగా పూజించడం, తన సంతానంగా లక్ష్మి, చందమామలను భావించడం మన సంప్రదాయంలో ఉన్నది. సముద్రాలు సకల జీవరాశుల ఉనికికి, మనుగడకు ప్రత్యక్ష, పరోక్ష సంబంధాన్ని కలిగి ఉన్నాయి. సముద్రాల పరిశుద్ధ జలఆరోగ్యాన్ని కాపాడుకోవలసిన కనీస బాధ్యత మనందరి మీద ఉన్నది. అనాదిగా సముద్రాలు వ్యాపార విస్తరణలు, ప్రయాణాలు, వస్తు రవాణలు, వర్ష దాతలు, సముద్ర జీవ సంపదలకు నెలవులుగా వినియోగించబడుతున్నాయి.

సముద్ర జలాల ప్రాధాన్యత అవగాహన, భారత నావీలోని నావికుల సేవలను ప్రస్తుతించడం, దేశసేవలో ప్రాణాలర్పించిన నావికుల కుటుంబాలను ఆదుకోవడం/నివాళులు అర్పించడం, మర్చంట్ నావీ ఫ్లాగ్ డే నిర్వహించడం, సదస్సులు/రక్తదాన శిబిరాలు/వైద్య శిబిరాల ఏర్పాటు చేసుకునేందుకు ప్రతి ఏటా 05 ఏప్రిల్ రోజున 'భారత జాతీయ సముద్ర దినం (నేషనల్ మారిటైమ్ డే ఆఫ్ ఇండియా)' పాటించుట 1964 నుంచి జరుగుతున్నది. మార్చి 29 నుంచి ఏప్రిల్ 05 వరకు "జాతీయ సముద్ర వారోత్సవాలు లేదా నేషనల్ మారిటైమ్ వీక్" కూడా నిర్వహించడం పరిపాటిగా మారింది. ఈ వేడుకలను విశాఖపట్నం, చెన్నై, కలకత్తా, ముంబాయ్ లాంటి మహానగరాల నావీ కేంద్రాల్లో ఘనంగా నిర్వహిస్తారు. గత దశాబ్దకాలంలో నావికుల సంఖ్య 140 శాతం వరకు పెరగడం గమనించారు. సముద్ర ఉపరితలం మీదుగా చొంబాట్లు, స్మగ్లింగ్ కార్యకలాపాలు, నావికాదళ పహారాలు నిరంతరం కొనసాగుతూనే ఉన్నాయి

సముద్ర జలాలు మానవ ప్రగతి రథ గమనాలకు కందెనలుగా పని చేస్తున్నాయి. ఇలాంటి సముద్ర జలాలను, సముద్ర జీవులను, సముద్ర కాలుష్యాలను కట్టడి చేసుకుంటూ కాపాడుకోవడం మన కనీస కర్తవ్యం. ఆధునిక మానవుడి అనాలోచిత, స్వార్థపూరిత కార్యాలతో సముద్రాలు కాలుష్య కేంద్రాలుగా మారుతూ, సముద్ర జీవులను, మానవజాతి ఉనికిని అతి ప్రమాదకర స్థితిలోకి నెట్టుతున్నాయి. సాగర కాలుష్యాల్లో రసాయన, కాంతి, శబ్ద, ప్లాస్టిక్ కాలుష్య రకాలు ఉన్నాయి. సముద్ర కాలుష్యానికి కారణంగా ప్లాస్టిక్, చెత్తాచెదారం, మురికి నీరు, సముద్ర తవ్వకాలు, చమురు లీకేజీలు, వ్యవసాయ రంగంలోని పురుగుమందుల వ్యర్థాలు, విషతుల్య రసాయనాలు, గాలి కాలుష్య ఫలిత ఆమ్లత్వం, సముద్ర రవాణ వ్యవస్థలు లాంటివి అతి ముఖ్యమైనవి. సముద్ర కాలుష్యంతో జలాల్లో ఆక్సీజన్ గాఢత తగ్గడం, సముద్ర జీవులు ప్రభావితం కావడం, పగడపు దిబ్బలు విచ్ఛిన్నం కావడం, మానవ ఆరోగ్య దెబ్బతినడం, ఆహార చక్రం కలుషితం కావడం, సముద్ర జీవుల పునరుత్పత్తి విఫలం కావడం లాంటి అవాంఛనీయ ప్రమాదకర మార్పులు ఏర్పడుతాయి.

సాగర కాలుష్యానికి ప్రధాన కారణంగా ప్రమాదకర ప్లాస్టిక్ అని గుర్తించబడింది. మానవులు వాడి వదిలేసిన ప్లాస్టిక్ వ్యర్థాలు నేల కాలుష్యానికే కాకుండా సముద్ర జలాలకు చేరి సముద్ర జల కాలుష్యానికి కారణం అవుతున్నది. జీవ విచ్ఛిన్నం కావడానికి వందల సంవత్సరాలు తీసుకునే ప్లాస్టిక్స్ వల్ల సముద్ర జీవుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని పర్యావరణ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రతిఏటా 18 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ వ్యర్థాలు సాగరజలాలను కలుషితం చేస్తున్నాయి. ముఖ్యమైన ప్లాస్టిక్ వ్యర్థాల్లో సింగిల్-యూజ్ ప్లాస్టిక్స్, సిగరెట్ బట్స్, ఆహార పొట్లాలు, ప్లాస్టిక్ బ్రెవరేజ్ బాటిల్స్, ప్లాస్టిక్ బాటిల్ మూతలు, స్ట్రాలు, టేబుల్‌వేర్, ప్లాస్టిక్ బ్యాగులు, స్టిరర్స్ లాంటివి వస్తాయి. సముద్ర జలాల్లో 25 ట్రిలియన్ల ప్లాస్టిక్ పదార్థ వ్యర్థ ముక్కలు ఉన్నాయని, వీటిలో 2.69 లక్షల టన్నులు సముద్ర నీటిపై తేలుతున్నాయని, చదరపు కిమీకు 4 బిలియన్ మైక్రో-ఫైబర్ ప్లాస్టిక్స్ సాగర గర్భానికి చేరుతున్నాయని అంచనా వేశారు. సముద్రానికి చేరిన 80 శాతం ప్లాస్టిక్స్ నేల-ఆధార మూలా లైన పరిశ్రమల వ్యర్థాలు, వ్యర్థాల నియంత్రణ సక్రమంగా లేకపోవడం, వ్యక్తులు వదిలిన వ్యర్థాలు, మురికి నీరు లాంటివి గుర్తించబడినవి. సముద్ర కాలుష్యంతో ప్రతియేటా ఒక మిలియన్ సాగర పక్షులు చనిపోతున్నాయి. సముద్ర గర్భంలో ప్లాస్టిక్ బ్యాగులు, లోహ డబ్బాలు, చేపలు పట్టే పరికరాలు, గాజు బాటిళ్లు, బూట్లు, టైర్లు లాంటి అనేక వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. కొన్ని సముద్ర ప్రాంతాల్లో కాలుష్యం ప్రమాదకర స్థాయికి చేరి, ఆ జలాల్లో ప్రాణవాయువు గాఢత పడిపోవడంతో జీవ మనుగడ సాధ్యపడడం లేదు. ఇలాంటి సముద్ర జలాలున్న ప్రాంతాలను 'డెడ్ జోన్స్' అంటున్నాం. నేడు ప్రపంచవ్యాప్తంగా 500లకు పైగా డెడ్ జోన్లు ఉన్నాయని అంచనా. ప్లాస్టిక్ కాలుష్యంతో ప్రతి ఏటా ఒక లక్ష సముద్ర జంతువులు చనిపోతున్నాయి. గాలి కాలుష్యంతో వెలువడిన కార్బన్ వ్యర్థాలు సముద్ర జలాల ఆమ్ల స్వభావాన్ని 150 శాతం పెంచుతున్నాయి. దాదాపు 80 శాతానికి పైగా మురికి నీటిని శుద్ధి చేయకుండానే సముద్రా ల్లోకి వదిలి వేయడం జరుగుతోంది. చమురు లీకేజీ వల్ల 12 శాతం, నగరాలు/పరిశ్రమల వల్ల 36 శాతం చమురు సముద్ర జలాల్లో కలుస్తున్నది. పడవలు, ట్యాంకర్లు లాంటి రవాణ యంత్రాల వల్ల సముద్రం శబ్ద కాలుష్యానికి లోనై చేపలు, ఇతర జంతువులకు హానిని కలుగజేస్తుంది. ఇలాగే ప్లాస్టిక్ కాలుష్యం పెరిగితే 2050 నాటికి సముద్రాల్లో చేపల కన్న ప్లాస్టిక్ కలుష్య వ్యర్థాలు అధికం అవుతాయని అంచనా. సముద్ర జంతువులు ఆహారానికి, ప్లాస్టిక్‌కు తేడా గుర్తించనందున, ప్లాస్టిక్‌ను ఆహారంగా భ్రమపడి తినడం జరుగుతుంది. జీర్ణ కావడానికి అవకాశం లేని ప్లాస్టిక్‌తో జంతువులు చనిపోవడం జరుగుతుంది. చైనా, ఇండోనేషియా దేశాలు అధికంగా 33 శాతం ప్లాస్టిక్ కాలుష్యానికి కారణం అవుతున్నాయి. సముద్రజలాల్లో ప్లాస్టిక్ విచ్ఛిన్నం కావడానికి 400 ఏండ్ల సమయం పడుతుంది.

సముద్ర కాలుష్యాన్ని అరికట్టే మార్గాలుగా చెత్త నియంత్రణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగించడం (రెడ్యూజ్), తిరిగి వాడుకోవడం (రీయూజ్), ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైకిల్ చేయడం తప్పక జరగాలి. ప్రమాదకర ప్లాస్టిక్‌ను నిషేధించడం, అతి ప్యాకేజీలను తగ్గించడం, షాపింగ్‌కు వెళ్లే సందర్భాల్లో స్వంత బ్యాగులను వెంట తీసుకెళ్లడం, పేపర్ బ్యాగులను వినియోగించడం, ప్లాస్టిక్ కాలుష్యం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడం, పారిశ్రామిక వ్యర్థాలను శుద్ధి చేసి వదలడం, మురికి నీటిని సముద్రాలు నదుల్లో కలువకుండా చూడడం లేదా శుద్ధి చేసిన తరువాతనే వదలడం, గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, చమురు లీకేజీలను అరికట్టడం, రేడియోధార్మిక వ్యర్థాలు సముద్రజలాలను చేరకుండా చూడడం, షిప్/ట్యాంకర్ల కదలికలను తగ్గించడం, వేస్ట్/రేయిన్ వాటర్ మేనేజ్‌మెంట్‌ను అభివృద్ధి చేయడం, ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ గ్రీన్ ఉత్పత్తులను రూపొందించడం లాంటి చర్యలను తీసుకోవాలి. ప్లాస్టిక్ కాలుష్య నియంత్రణలో రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్, రికవర్ మంత్రాలను సదా పాటిద్దాం. సముద్రాలను పరిశుద్ధ దేవాలయాలుగా పూజిద్దాం. మన ఆరోగ్య భవితకు మనమే పునాదులు వేసుకుందాం.

# బీహార్‌లో రంజుగా మారుతున్న రాజకీయం

■ నిన్న మొన్నటివరకుమహాఘట్‌బంధన్‌లో తీవ్ర విభేదాలు ■ కొలిక్కి వచ్చిన మహాఘట్‌బంధన్‌లో సీట్ల కేటాయింపు ■ ఆర్జేడీ 26 స్థానాల్లో కాంగ్రెస్ 9 సీట్లలో వామపక్షాలు ఐదు స్థానాల్లో పోటీ
■ దూకుడు ప్రదర్శిస్తున్న నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్
■ నితీష్ చేరికతో బలంకన్నా ఎన్డీయే కూటమికి మైనస్ ఎక్కువ

బి.వి.రమణ
9440740015



బీహార్ మహాఘట్‌బంధన్‌లో సీట్ల కేటాయింపు ఒక కొలిక్కి వచ్చింది. జాతీయ పార్టీ కాంగ్రెస్ అలాగే లాలూ ప్రసాద్ యాదవ్ నాయకత్వంలోని రాష్ట్రీయ జనతాదళ్ మధ్య కొంతకాలంగా విభేదాలున్నాయి. అయితే ఇటీవల ఈ విభేదాలకు తెరపడింది. చర్చోపచర్చల తరువాత ఈ విభేదాలకు తెరపడింది. కాంగ్రెస్ %--% ఆర్జేడీ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం మొత్తం 40 లోక్‌సభ సీట్లలో రాష్ట్రీయ జనతాదళ్ 26 సీట్లలో పోటీ చేస్తుంది. బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏకు వ్యతిరేకంగా ఏర్పడిన ఇండియా కూటమిలో బిహార్ లో అతిపెద్ద భాగస్వామ్య పక్షమైన ఆర్జేడీ 26 స్థానాల్లో పోటీ చేయనుంది. మరోవైపు, కాంగ్రెస్ 9 సీట్లలో అభ్యర్థులను నిలపనుంది. ఆర్జేడీకి లభించిన స్థానాలలో పూర్నియా, హాజీపూర్ కూడా ఉన్నాయి. కాంగ్రెస్ పోటీ చేసే సీట్లలో కిషన్ గంజ్, పాట్నా సాహిబ్ మొదలైనవి ఉన్నాయి. కూటమిలో మరో భాగస్వామ్య పక్షమైన వామపక్షాలు ఐదు స్థానాల్లో పోటీ చేయనున్నాయి. తొలివిడతలో భాగంగా ఏప్రిల్ తొమ్మిదిన బీహార్‌లోని నాలుగు సీట్లకు ఎన్నికలు జరగనున్నాయి.

బిహార్ లో సీట్ల పంపకానికి సంబంధించి కాంగ్రెస్, ఆర్జేడీల మధ్య పూర్నియా, కతిహార్ స్థానాలు కీలకంగా మారాయి. ఈ రెండు స్థానాలు తమకే కావాలని కాంగ్రెస్, ఆర్జేడీలు పట్టుబట్టాయి. ఈ రెండు స్థానాల్లో గత ఎన్నికల్లో జేడీయూ విజయం సాధించింది. ఈ ఎన్నికల్లో పూర్నియా స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీ చేయాలని రాజ్యసభ ఎంపీ రంజీత్ రంజన్ భర్త పప్పు యాదవ్ ఆశించాడు. ఈ విషయంలో తనకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల నుంచి కాంగ్రెస్ టికెట్ ఇస్తామని హామీ లభించిందని పప్పు యాదవ్ ధీమాగా ఉన్నాడు. దాంతో, ఈ స్థానంపై కాంగ్రెస్, ఆర్జేడీల మధ్య పోటీ నెలకొన్నది. చివరకు, ఆర్జేడీ తన పట్టు నిలుపుకుంది. అయితే, ఈ స్థానం నుంచి ఆర్జేడీ ఇప్పటికే అనధికారికంగా బీమా భారతికి టికెట్ కన్ఫర్మ్ చేయడం విశేషం. బీమాభారతి ఇటీవల జేడీ యూ నుంచి ఆర్జేడీలో చేరారు. అంతేకాదు, బీహార్ లోని ఏడు నియోజక వర్గాలకు ఆర్జేడీ ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించింది.

విపక్షాల మహాఘట్‌బంధన్‌లో నిన్న మొన్నటివరకు తీవ్ర విభేదాలు నడిచాయి. ప్రధానంగా కాంగ్రెస్, రాష్ట్రీయ జనతాదళ్ మధ్య విభేదాలు తలెత్తాయి. సీట్ల కేటాయింపుపై రెండు పార్టీల అధినేతలు ఎటు వంటి నిర్ణయం తీసుకోకముందే 13 సీట్లకు ఏకపక్షంగా అభ్యర్థులను ప్రకటించింది రాష్ట్రీయ జనతాదళ్. ఇందులో ఏప్రిల్ 19న జరగనున్న నాలుగు సీట్లకు కూడా అభ్యర్థులను ప్రకటించింది ఆర్జేడీ నాయక త్వం. ఔరంగాబాద్ నుంచి అభయ్ కుష్వాహ్, నవాడా నుంచి శ్రావణ్ కుష్వాహ్, గయ నుంచి కుమార్ సర్వజీత్ చివరగా జమూయ్ సెగ్మెంట్ నుంచి అర్చనా రవిదాస్ పేర్లను ప్రకటించింది రాష్ట్రీయ జనతాదళ్. కాగా ఆర్జేడీ వ్యవహరించిన తీరుపై కాంగ్రెస్ పార్టీ మండిపడింది. సీట్ల కేటాయింపు ఒక కొలిక్కిరాకముందే ఏకపక్షంగా అభ్యర్థులను ఎలా ప్రకటిస్తారని బీహార్ కాంగ్రెస్ సీనియర్ నేత నిఖిల్ కుమార్ ప్రశ్నించారు. పొత్తు ధర్మాన్ని రాష్ట్రీయ జనతాదళ్ అటకెక్కించిందని ఆయన నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా తీరు మార్చుకోవాలని రాష్ట్రీయ జనతాదళ్ అగ్రనాయకత్వాన్ని ఆయన సున్నితంగా మందలించారు. ఆర్జేడీ భవిష్యత్తులో కూడా ఇలాగే ప్రవర్తిస్తే మహాఘట్‌బంధన్ విచ్ఛిన్నం అవుతుందని నిఖిల్ కుమార్ హెచ్చరించారు. ఇదే జరిగితే కాంగ్రెస్ కంటే రాష్ట్రీయ జనతాదళ్ ఎక్కువగా నష్టపో తుందని ఆయన పేర్కొన్నారు.

కాంగ్రెస్ పార్టీ పట్ల రాష్ట్రీయ జనతాదళ్ నారాజ్ కావడానికి పప్పు యాదవ్ ఒక కారణం అంటున్నారు రాజకీయ పరిశీలకులు. పప్పు యాదవ్ చిన్నా చితకా నాయకుడు కాదు. బీహార్ నుంచి ఐదు సార్లు ఎంపీగా వ్యవహరించిన నాయకుడు. పప్పు యాదవ్ గతంలో రాష్ట్రీయ జనతాదళ్‌లో పనిచేశారు. ఆర్జేడీలో ఉన్నప్పుడు లాలూ ప్రసాద్ యాదవ్ విధానాలను పప్పు యాదవ్ తీవ్రంగా విమర్శించే వారు. ఒక్కమాటలో చెప్పాలంటే లాలూ యాదవ్‌పై పప్పు యాదవ్ రాజకీయ యుద్ధం చేశారనే చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో 2015లో రాష్ట్రీయ జనతాదళ్ నుంచి పప్పు యాదవ్‌ను బహిష్కరించారు లాలూ ప్రసాద్ యాదవ్. ఆ తరువాత జన్ అధికార్ పార్టీ పేరుతో పప్పు యాదవ్ స్వంత పార్టీ పెట్టుకున్నారు. ఇటీవల జన్ అధికార్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేశారు పప్పు యాదవ్. అయితే పప్పు యాదవ్ పార్టీ కాంగ్రెస్‌లో విలీనం కావడం రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్‌కు మింగుడుపడలేదంటారు రాజకీయ విశ్లేషకులు. బీహార్‌వరకు బీజేపీ నాయకత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ ఫ్రంట్ దూకుడు మీద ఉంది. ఎన్డీయే కూటమిలో సీట్ల కేటాయింపు కూడా ఒక కొలిక్కి వచ్చింది. పొత్తులో భాగంగా భారతీయ జనతా పార్టీ 17 సెగ్మెంట్లలో పోటీ చేస్తోంది. కాగా నితీశ్ కుమార్ నాయకత్వంలోని జనతాదళ్ యునైటెడ్ 16 సీట్లలో పోటీకి అంగీకరించింది. అలాగే రామ్ విలాస్ వర్గానికి చెందిన లోక్ జనశక్తి పార్టీకి ఐదు నియోజకవర్గాలు కేటాయించారు. మిగతా రెండు సెగ్మెంట్లను ఇతర భాగస్వామ్యపక్షాలకు కేటాయించారు. కాగా ఎన్డీయే కూటమిలో భాగస్వామ్యపక్షంగా ఉన్న లోక్ జనశక్తి తరఫున ఆ పార్టీ సీనియర్ నేత చిరాగ్ పాశ్వన్ హాజీపూర్ నుంచి పోటీ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్డీయే కూటమిలోని మరో భాగస్వామ్య పక్షమైన పశుపతి పరాస్ నాయకత్వంలోని లోక్ జనశక్తి పార్టీకి ఎక్కడా సీటు కేటాయించలేదు. దీంతో పశుపతి పరాస్ తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. కేంద్ర మంత్రిపదవికి కూడా పశుపతి పరాస్ రాజీనామా చేశారు.

2019 లోక్‌సభ ఎన్నికల్లో మొత్తం 40 సెగ్మెంట్లలో 39 సెగ్మెంట్లను ఎన్డీయే కూటమి కైవసం చేసుకుంది. ఒకే ఒక్క సీటును కాంగ్రెస్ గెలుచుకుంది. ఈసారి కూడా మెజారిటీ సీట్లు తామే గెలుచుకుంటామంటు న్నారు ఎన్డీయే కూటమి నేతలు. ఇదిలాఉంటే నిన్న మొన్నటివరకు ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షంగా ఉన్న జనతాదళ్ యునైటెడ్ పార్టీ రాజకీయంగా యూ టర్న్ తీసుకోవడం మెజారిటీ బీహార్ ప్రజలకు మింగుడు పడడం లేదన్న వార్తలు వస్తున్నాయి. ఇండియా కూటమికి గుడ్‌బై కొట్టిన నితీశ్ కుమార్ వెనువెంటనే భారతీయ జనతా పార్టీ శిబిరంలో చేరారు. బీజేపీ అండతో తొమ్మిదోసారి బీహార్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. దీంతో నితీశ్ కుమార్‌కు అవకాశవాది అనే ముద్ర పడింది. నితీశ్ కుమార్ కూటమి మారిన తీరు ఎన్డీయే కూటమికి మైనస్ పాయింట్ అవుతుందని ఒక వర్గం భావిస్తోంది. ఇదిలా ఉంటే యాదవ సామాజికవర్గాన్ని ప్రసన్నం చేసుకోవడానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ సేవలను ఉపయోగించుకోవాలని భారతీయ జనతా పార్టీ భావిస్తున్నట్లు పాట్నా రాజకీయ వర్గాల సమాచారం. కొన్ని నెలల కిందట జరిగిన మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ గెలు పొందింది. మధ్యప్రదేశ్ శాసనసభ ఎన్నికల్లో కమలం పార్టీ గెలుపొందిన వెంటనే మరోసారి ముఖ్య మంత్రి కుర్చీ ఎక్కాలని శివరాజ్ సింగ్ చౌహాన్ ఉవ్విళ్లూరారు. అలాగే వసుంధరా రాజే, ప్రహ్లాద్ సింగ్ పటేల్, మహంత్ బాలక్‌నాథ్ కూడా ముఖ్యమంత్రి పదవి కోసం పోటీపడ్డారు. అయితేవీరందరినీ పక్కన పెట్టి మోపాన్ యాదవ్ మెడలో జయమాల వేశారు ప్రధాని నరేంద్ర మోడీ. లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లోని యాదవ సామాజికవర్గాన్ని ప్రసన్నం చేసుకోవడానికే మోహన్ యాదవ్‌ను ముఖ్యమంత్రిగా ప్రధాని నరేంద్ర మోడీ ఎంపిక చేశారని అప్పట్లోనే రాజకీయ పండితులు పరిస్థితిని విశ్లేషించారు. బీహార్‌లో ఇప్పటికీ మెజారిటీ యాదవులు, లాలూ ప్రసాద్ నాయకత్వాన్ని బలపరుస్తున్నట్లు చెబుతారు రాజకీయ పండితులు. అయితే మోహన్ యాదవ్ బీహార్‌లో ప్రచారం చేస్తే యాదవ సామాజిక వర్గంపై ఆ ప్రభావం ఉంటుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. ఏమైనా బీహార్ రాష్ట్రంపై భారతీయ జనతా పార్టీ ప్రత్యేక దృష్టి పెట్టింది. ఇదిలా ఉంటే ఈసారి లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి బీహార్‌కు ఒక ప్రత్యేకత ఉంది. మొత్తం ఏడు దశల్లో బీహార్ ఎన్నికలు జరగబోతున్నాయి.

# ఏపి సర్కారువి దింపుడు కల్లం ఆశలు

■ రాజకీయ డ్రామాలు రక్తి కట్టిస్తున్న అభినవ నటుడు ■ జనం గోడు విన్నవించుకునే ప్రయత్నం పై ఉక్కుపాదం
■ రెండు కిలోమీటర్లకు కూడా హెలికాప్టర్ లో వెళ్లిన పరిస్థితి.
■ మాట తప్పను, మడెమ తిప్పను అంటూనే అనేక హామీలు తుంగలోకి
■ చిత్త శుద్ధి లేని నేతకు ఓటుతో గుణపాఠం చెప్పేందుకు జనం సిద్ధం



నీరుకొండ ప్రసాద్
9849625610

అయిదేళ్లుగా ప్రజల ముఖం చూడటానికి కూడా ఇష్టపడని జగన్ రెడ్డి పరదాలు మాటున పర్యటనలు చేసి అధికారులు రాసిచ్చిన ప్రసంగ పాఠాలు చదివి తాడేపల్లి ప్యాలెస్ లో పడుకొన్న జగన్ రెడ్డి ఎన్నికలు వస్తున్నాయని బస్సు యాత్ర పేరుతొ ఇప్పుడు ముఖమంతా చిక్కటి చిరునవ్వు పులుముకొని ఓట్ల కోసం దయామయుడు,అవతారం ఎత్తి అయిదేళ్ల తర్వాత జనంలోకి వస్తున్నారు. బారికేడ్లు పెట్టి, పరదాలు కట్టి జనాన్ని ఆమడ దూరంలో ఉంచిన జగన్ రెడ్డి మరో సారి అధికారం కోసం నానా జగన్నాటకాలు మొదలు పెట్టారు. రాజకీయ డ్రామాలు రక్తి కట్టించడంలో జగన్ అభినవ నటుడు ,ఆయన జగన్నాటకం ముందు పగటి వేషం అనేక కళారూపం వెనకబడి పోయింది. ఎంతగా నటిస్తే అంతగా రాజకీయం పండుతుందని జగన్ ఆశ .అయిదేళ్లుగా అమరావతి రైతులు, ఆ కుటుంబాలకు చెందిన మహిళలు, వృద్ధులు రోడ్డుపైకి వచ్చి సీఎం జగన్ కు తమ గోడు విన్నవించుకునే ప్రయత్నం చేస్తే భద్రతా సిబ్బంది వారిని రోడ్ల పై ఈడ్చి పడేశారు. వృద్ధులు, మహిళల్ని రోడ్డుపై నుంచి లాగి పడేస్తున్నదంతా చూసి కూడా జగన్ రెడ్డి పట్టించుకోలేదు.ముఖం పక్కకు తిప్పుకొని కాన్వాయిలో వేగంగా వెళ్లిపోయారు. ఇలా అనేక మంది తమ సమస్యలు చెప్పుకొనేందుకు వచ్చిన వారిని జగన్ భద్రతా సిబ్బంది రోడ్ల పై జుట్టు పట్టి ఈడ్చి పారేశారు.జగన్ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ఇదే తంతు. జనం అడ్డుకొంటారని, రెండు కిలోమీటర్లకు కూడా హెలికాప్టర్ లో వెళ్లిన పరిస్థితి. భారీ కేడ్లు అడ్డు పెట్టడం, పరదాలు కట్టడం, ఏ ఒక్కరూ ఆయన సమీపానికి కూడా వచ్చే వీలు లేకుండా చేశారు. ఒకవేళ ఎవరైనా ధైర్యం చేసి రోడ్డుపక్క నిలబడి ఏ వినతి పత్రమో ఇచ్చే ప్రయత్నం చేస్తే పోలీసులు వారిని పక్కకు తోచారు.ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలను ఒకరోజు ముందే గృహ నిర్బంధం చేశారు.

నమ్మక ద్రోహానికి నిలువెత్తు రూపం జగన్మోహన్ రెడ్డి. ఆయన ఏలుబడిలో రాష్ట్ర భవిత అంధకారమైంది.ఒక్క చాన్సు ఇస్తే అద్భుతంగా పరిపాలిస్తానని బులిపించిన జగన్ కపట నాటకాన్ని కనిపెట్టకపోవడం ప్రజలకు పెనుశాపం అయింది. అహంకారంతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి ఈ రోజు ప్రజల పట్ల నాకే ప్రేమ వుందంటూ ప్రజల్ని బురిడీ కొట్టిస్తున్నాడు. ప్రజాధనం దోపిడి తప్ప ప్రజాసేవ అంటే ఏంటో తెలియని జగన్ జనం కోసమే పుట్టినట్టు జగన్నాటకాలు ఆడుతున్నారు .మేమంతా సిద్ధం భహిరంగ సభల్లో మీ బిడ్డ,మీ బిడ్డను అంటూ సంభోదిస్తూ నంగనాచి మాటలు వింటున్న ప్రజలు సిగ్గుపడుతున్నారు. మాకు నీ వంటి అరాచక,అవినీతి, అబద్ధాల బిడ్డ అవసరమా అంటున్నారుప్రజలు . మాట తప్పను, మడెమ తిప్పను, విశ్వసనీయత,నిజాయితీ అంటూ వేసే వల్లే వెతలను ప్రజలు విశ్వసించడం లేదు .చిత్త శుద్ధి లేని నేతకు ఓటుతో గుణపాటం చెప్పేందుకు సిద్ధమయ్యారు ప్రజలు. లక్షల కోట్లు అప్పులు తెచ్చి నొక్కుడు పేరు తో బొక్కారు తప్ప రాష్ట్రానికి ఆవగింజంత మేలు జరిగలేదంటున్నారు. అనైతిక జీవి అబద్ధాల బ్రా%శీ%డ్ అంబాసిండర్ తాను పేదలకు ప్రతినిధిని అంటే ప్రజలు ఎలా నమ్ముతారు ? రక్త సంభాదాలను కాలదన్ని,జనాన్ని దూరం పెట్టి ,అధికారం ఉంటే చాలు అనుకొంటున్న జగన్ కి జనం దూరం అవుతున్నారన్న దిగులు పుట్టి ఒంటరి డ్రామా మొదలు పెట్టారు. అన్ని బటన్లు,ఇన్ని బటన్లు నొక్కాను అంటున్నారు.ఎన్ని సార్లు మీటలు నొక్కినా తల్లుల ఖాతాల్లో కోతలే కనిపిస్తాయి.నవరత్న లబ్దిదారుల సంఖ్యలోను,లబ్దిలోను కోతలే. గొంతులోకి జారని గోరుముద్ద,అరకొర అమ్మవడి,నాడు నేడు పేరుతొ మారని బడుల దుస్థితి,బడుగు రైతులకు దక్కని భరోసా,బటన్లు నొక్కానని చెప్పినా నెలల తరబడి ఖాతాల్లో పడని సొమ్ములు,మూడో వారంలో కూడా పడని ఉద్యోగుల జీతాలు, కరెంటు బిల్లులు షాకులతో సామాన్యులు. ఇలా అన్ని వర్గాలను ఫీడిస్తుంటే పీడకుల వెంట ఎవరు నడుస్తారు? అందుకే ఒంటరి భయం వెంటాడటంతో ఒంటరిని అయిపోయాననంటూ మైకు దొరికితే చాలు మీ బిడ్డ ఒంటరి అయిపోయాడు. పదో పరకో పంచి పెట్టి జనం నా వెంటే ఉన్నారనే భ్రమల్లో ఉన్న జగన్ ఇప్పుడు తత్త్వం తలకెక్కిన తరువాత ప్యాలెస్ ఒంటరిగా మిగిలి పోవాల్సి వస్తుందన్న నిజం మింగుడు పడటం లేదు. ఒంటరి తనం వెంటబడుతుండటంతో ప్రజల తనవెంట లేరనే నిరాశ,నిస్పృహ లను బయటికి రానియ్యకుండా సానుభూతి కోసం పాట్లు పడుతున్నారు.జగన్ అవినీతి,అసమర్థత,అబద్దాలు రాష్ట్ర ప్రజలకు అర్థమైంది.

ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని బస్సు యాత్రలో ఐదేళ్లలో చేసిందేమి లేకపోగా రాష్ట్రాన్ని ప్రపంచంలో నెంబర్ వన్ గా నిలబెట్టానని ఏకరువు పెట్టడం జుగుప్స కలిగిస్తుంది. ఐదేళ్లు గా 100 రూపాయలు తాము తిని ఇంటికో పది పైసలు పంచి ప్రజల బతుకులు బంగారం చేశామని చెప్పుకొంటున్నారు.బటన్లు నొక్కి పది,పరక పంచి జనాన్ని మాయ చేసిన జగత్ కంత్రి జగన్ భరతం పట్టేందుకు ప్రజలు సిద్ధమయ్యారు. ఖాళీలు ఉన్నాయంటూ ఏటా జాబ్ క్యాలెండర్,డీ ఎస్సీలు నిర్వహిస్తామని హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చాక మర్చిపోయి మాట ఇచ్చి మడమ తిప్పిన జగన్ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను మోసం చేశారు. సమాన పనికి సమాన వేతనం, రెగ్యులరైజ్ చేయడం, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్‌లోకి తెస్తామని ఇచ్చిన హామీకి సీఎం జగన్ మంగళం పాడారు. జిల్లాలో వివిధ శాఖల్లో పనిచేస్తున్న సుమారు 8వేల మందికి పైగా ఉద్యోగుల ఆశలపై నీళ్లు చల్లారు. జగన్ ఇచ్చిన హామీలు అమలు కోసం ఐదేళ్లుగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు నాయకులు చుట్టూ తిరిగినా ఫలితం కనిపించలేదు. జగన్ ఇచ్చిన హామీని అమలు చేసి ఉంటే జిల్లాలో సుమారు 8 వేల మందికి పైగా ఉద్యోగులకు మేలు జరిగేది. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు మేలు చేస్తామని, మాట ఇచ్చి మడమ తిప్పారని ఇచ్చిన హామీ అమలు చేయకుండా నమ్మించి మోసం చేశారని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు వాపోతున్నారు. ముఖ్యమంత్రి పదవికి జగన్మోహన్ రెడ్డి యోగ్యుడు కాదని, అయన తత్వం తెలియక తప్పు చేశామని,మరోసారి అటువంటి తప్పు చెయ్యమని. ,అయన నిజస్వరూపం తెలుసుకోకుండా కారాగారంలో ఉండాల్సిన వ్యక్తిని అధికార పీఠం ఎక్కించి ఆంధ్రప్రదేశ్ ఆగం కావడానికి కారణం అయ్యామని ప్రజలు పశ్చాత్తాప పడుతున్నారు.బటన్లు తో మాయచేయడం జగన్ కి వెన్నతో పెట్టిన విద్య. కానీ ప్రజలు అమాయకులు కాదు అదే బటన్ తో పాతాళానికి నొక్కడానికి సిద్దపడుతున్నారు.ఉత్తిత్తి బటన్లు నొక్కి గొప్పగా పరిపాలించానంటూ బొంకగానే మరో సారి పంగనామాలు పెట్టించుకోవడానికి సిద్ధంగా లేరు ప్రజలు.

సిద్ధం సభల్లో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్ని నెరవేర్చామని అబద్దాలు ఏకరువు పెట్టడం వినలేక సభలో జగన్ ప్రసంగం మొదలు పెట్టకముందే జనం వెనుదిరుగుతున్నారు. ఆర్భాటంగా చేపట్టిన జగన్ బస్సుయాత్రకు జనం కరువయి రోడ్డు షో వెలవెల పోతుంది. బస్సుయాత్ర సాగుతున్న మార్గంలో పలు గ్రామాల వద్ద జనం ఉండటం లేదు. మేమంతా సిద్ధం బహిరంగ సభలకు ప్రజలను తరలించడానికి పెద్దఎత్తున డబ్బులు పంపిణీ చేస్తూ,చుట్టుపక్కల జిల్లాల నుంచి దాదాపు 1000కి పైగా ఆర్టీసీ బస్సులు పంపి జనాన్ని తరలిస్తున్నారు. అయిదేళ్ల తరువాత కూడా అవే ఊకదంపుడు ప్రసంగాలు భరించలేక మాట్లాడుతుండగానే బయటకు పరుగులు తీస్తున్నారు.ప్రతి సభలోను పాడిందే పాటగా అధికారంలోకి వచ్చి 58 నెలలు అవుతోందని, ఈ కాలమంతా అంతులేని సంక్షేమాన్ని అందించానని, లక్షల కోట్ల రూపాయలు బటన్ నొక్కి జనం ఖాతాల్లో జమ చేశానని, ఇవన్నీ కేవలం తాను మాత్రమే చేయగలిగానని, తాను అందించిన పథకాల గురించి, నొక్కిన బటన్‌ల గురించి జగన్ మాట్లాడేటప్పుడు జనం నుంచి స్పందన కరువైంది. ఇది గ్రహించిన సీఎం జగన్. తన ప్రసంగాన్ని ప్రతిపక్షాల పైకి మళ్లించి విమర్శలు గుప్పిస్తున్నారు . ఆ కూటమిని నమ్మవద్దని, తననే నమ్మాలని, తనకే ఓటు వేయాలని పదే పదే చెబుతున్నారని, ఆయన ప్రతి సభలో ఇదే చెబుతున్నారనీ, మళ్లీ కొత్తగా చెప్పేదేమీలేదని నిర్ధారణ చేసుకున్న ప్రజలు మెల్లిగా వెళ్లిపోతున్నారు.చివరకు వచ్చే సరికి జగన్ ఖాళీ ప్రాంగణానికి తన ఎమ్మెల్యే అభ్యర్థులను పరిచయం చేయాల్సిన సమయంలో జనం లేకపోవడంతో పోలీసులు ప్రజలు పారిపోకుండా వారికి కాపలాగా ఉండాల్సిన దుస్థితి. సిద్ధం సభలకు జనసమీకరణ భారీగా చేసి సభను విజయవంతం చెయ్యడం కోసం వైసీపీ నాయకులు అవస్థలు ఆడుతున్నారు. స్థానిక నేతలు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి బస్సుల్లో ప్రజలను తరలిస్తున్నారు. ఇలా తరలించిన వారికి ఒక్కొక్కరికి రూ.200- 300 పురుషులకు క్వార్టర్ బాటిళ్లు ఇస్తున్నారు. బస్సు యాత్రలో ఐప్యాక్ ఏర్పాటు చేసిన మనుషులతో తప్ప ఇంకెవరితో మాట్లాడరు. నోరు విప్పింది లేదు.ఒక్కొక్క చోట బస్సుపై నిలబడి చేతులు ఊపడం తప్ప నోట మాట లేదు. బలవంతంగా తరలించిన ప్రజలు, మహిళలు మండుటెండలో నిలబడలేక అల్లాడిపోతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనూ పెద్దగా స్పందన కనిపించలేదు. ప్రజాసంకల్ప పాదయాత్ర సమయంలోనూ, ఆ తర్వాత సీఎం హోదాలోనూ జిల్లాలో పలుమార్లు జగన్ పర్యటించారు. అనేక హామీలు ఇచ్చారు. ఐదేళ్లు గడిచినా ఏ ఒక్కటీ నెరవేర్చింది లేదు. వీటిపై జగన్ నోరు మెదపడం లేదు. జనాన్ని వెర్రి వాళ్ళను చేద్దామనుకొంటున్న జగన్ వెర్రి వాడిగా మిగిలి పోక తప్పదు. జగన్ ని మళ్ళీ మళ్లీ భరించలేమని ఈ పీడ ఎప్పుడు విరగడ అవుతుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారు. తలరాతలు మారుస్తామని అధికారంలోకి వచ్చి తలకాయలు తీసివేశారు.మరో సారి అధికారంలోకి వస్తామని జగన్ రెడ్డి దింపుడు కల్లం ఆశ తో వున్నారు. కానీ ఏపీ ప్రజలు వైసిపిని పాతాళంలో పాతరవెయ్యడానికి సిద్దంగా వున్న విషయాన్ని గుర్తించాలి.ఏ బస్సు యాత్ర చేసినా జగన్ గ్యాంగ్ కి ఘోర ఓటమి తప్పదు. మరోసారి ఛాన్స్ ఇచ్చి వారి జీవితాలను నాశనం చేసుకోవడానికి సిద్దంగా లేరు.

# రఘురామకృష్ణంరాజుని అధ్యక్షా అని అనిపించాలి

రఘురామకృష్ణంరాజు గారు ఈనాలుగుసంవత్సరాలనుండి జగన్కి వ్యతిరేకంగా చేసిన పోరాటం నభూతో నభవిషత్ అని చెప్పవచ్చు.రఘురామ కృష్ణం రాజుగారు నిన్నటిదాకా బిజెపి ఎంపీగా నరసాపురం నుండి రాబొయే ఎన్నికలలో పోటీచేస్తారు అని రాష్ట్రప్రజలు భావించారు.ఎందుకంటే టిడిపి , జనసేనలతో బిజెపి పొత్తు లో ఎక్కువకృషిచేసిన వ్యక్తిగా రఘురాంరాజుని చెప్పుకోవచ్చు .

ఓట్లలో ఒక్క శాతం కూడా రాష్ట్రంలో లేని బిజెపి కి ఆరు పార్లమెంట్లు , పది అసెంబ్లీ స్థానాలు ఇప్పించిన ఘనత రఘురాం రాజు గారిదిగా చెప్పవచ్చు .అయనకు బిజెపి ఎంతో రుణపడి ఉండాలి. బిజెపి వారు పిలిచి సత్కారంచేది ఎంపి సీటుఇచ్చిఉండాల్సింది. మరి అలాంటిది బిజెపి అయనకు సీటులేకుండాచేసింది . ఇదేనా బిజెపి నిత్యం ఉదరగొట్టె సంస్కృతి ...దేశభక్తి ...విలువలు ..,? ఆరుపార్లమెంట్లు , పది అసెంబ్లీ సీట్లను ఇప్పించినవ్యక్తికి బిజెపి ఇచ్చే గౌరవం , మర్యాద ఇదేనా !! అని రాష్ట్రప్రజలు విస్తుపోతున్నారు.

సరే ఇప్పటికయినా టిడిపి వారు అసెంబ్లీ సీటు ఇచ్చి , తరువత రఘురామకృష్ణం రాజుకు గౌరవహోదాలో స్పీకర్ పదవి ఇచినట్లైతే .....ఇక జగన్ కు నిత్యం ( ఒక`వేళ జగన్ గెలిస్తే ) నరకయాతన చూపించవచ్చు. ఎందుకంటె రఘురామ కృష్ణంరాజు ను అద్యక్షా అని పిలవాలి.సరేలే కూర్చో అని స్పీకరు అనాలి. ఈసీనుని రాష్ట్రప్రజలు కోరుకుంటున్నారు .

నార్నెవెంకటసుబ్బయ్య .
9290617819

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# బిజినెస్

# ఆల్‌టైమ్ గరిష్ఠాలకు సూచీలు

## సెన్సెక్స్ 350 పాయింట్లు, నిఫ్టీ 80 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో మన సూచీలు సరికొత్త రికార్డులను తిరగరాశాయి. కొత్త జీవనకాల గరిష్ఠ స్థాయిని అందుకున్నాయి. గరిష్ఠాల వద్ద మదుపరులు లాభాల స్వీకరణకు దిగడంతో సూచీలు ఓ మోస్తరు లాభాలకు పరిమితమయ్యాయి. సెన్సెక్స్ 351 పాయింట్లు లాభపడగా.. నిఫ్టీ 22,500 ఎగువన ముగిసింది.

సెన్సెక్స్ 74,413.82 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపు ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. మధ్యాహ్నం తర్వాత మళ్లీ లాభాల్లోకి వెళ్లింది. ఈ క్రమంలో 74,501.73 పాయింట్ల వద్ద జీవనకాల గరిష్ఠాలను అందుకుంది. చివరికి 350.81 పాయింట్ల లాభంతో 74,227.63 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 80 పాయింట్లు లాభపడి 22,514.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.44గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టైటాన్, టెక్ మహీంద్రా, ఏషియన్ పెయింట్స్, టీసీఎస్ షేర్లు లాభపడ్డాయి. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, భారతీ ఎయిర్‌టెల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐటీసీ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ రకం చమురు బ్యారెల్ ధర 89.32 డాలర్లు, ఔన్సు బంగారం ధర 2,312.60 డాలర్ల వద్ద



## కడపలో కల్యాణ్ జ్యుయలర్స్ సరికొత్త షోరూమ్




కడప: భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన, దిగ్గజ జ్యుయలరీ బ్రాండ్స్‌లో ఒకటైన కల్యాణ్ జ్యుయలర్స్ సంస్థ ఆంధ్రప్రదేశ్‌లోని కడపలో తమ అప్‌డేటెడ్ షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించనుంది. సరికొత్తగా తీర్చిదిద్దిన షోరూమ్‌ను ఏప్రిల్ 5న 3 గం.లకు టాలీవుడ్‌స్టార్ శ్రీలీల ప్రారంభిస్తారు. ప్రస్తుతం విజయవాడ, విశాఖపట్నం, నెల్లూరు, కర్నూలు, తిరుపతితో పాటు మరెన్నో ప్రధాన నగరాల్లో కల్యాణ్ జ్యుయలర్స్ కార్యకలాపాలు సాగిస్తోంది. కొత్త షోరూం ఆవిష్కరణపై స్పందిస్తూ,"ఆంధ్రప్రదేశ్‌లోని మా షోరూమ్‌ను సరికొత్తగా తీర్చిదిద్ది, అందుబాటులోకి తెస్తున్నామని తెలిపేందుకు ఎంతగానో సంతోషిస్తున్నాం. మా విలువైన కస్టమర్లకు ఇది ఒక చక్కని షాపింగ్ అనుభూతిని అందించగలదు. కొత్తగా తీర్చిదిద్దిన కడప షోరూమ్, కస్టమర్లకు మమ్మల్ని మరింత చేరువ చేయగలదని విశ్వసిస్తున్నాం" అని కల్యాణ్ జ్యుయలర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమేష్ కల్యాణరామన్ తెలిపారు.

## సింక్రోనీకి యాంబిషన్ బాక్స్ ఎంప్లాయీ ఛాయిస్ అవార్డ్

synchrony

హైదరాబాద్ : ప్రీమియర్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ, సింక్రోనీ, యాంబిషన్ బాక్స్ ఎంప్లాయీ ఛాయిస్ అవార్డ్స్ 2024 దక్కించుకుంది. ఇది మధ్య తరహా విభాగంలో అగ్రశ్రేణి వర్క్‌ప్లేస్‌లలో ఒకటిగా దాని స్థానాన్ని హైలైట్ చేస్తుంది. సింక్రోనీ, మూడు అంశాలలో విజయాన్ని సాధించింది. టాప్ 20 మిడ్-సైజ్ కంపెనీలలో ఒకటిగా గుర్తింపు పొందడంతో పాటుగా మహిళలు మరియు అగ్రశ్రేణి ఆర్థిక సేవల కంపెనీల కోసం అగ్రశ్రేణి కంపెనీలలో ఒకటిగా 3వ స్థానంలో నిలిచింది. ఈ గుర్తింపు విశ్వాసం, ఇంక్లూజన్ అధిక పనితీరుపై నిర్మించబడిన పని సంస్కృతిని రూపొందించడంలో సింక్రోనీ యొక్క అంకితభావాన్ని వెల్లడిస్తుంది.కంపెనీ సమీక్షలు మరియు జీతంకు సంబంధించిన పరిజ్ఞానం కోసం భారతదేశం ప్రముఖ ప్లాట్‌ఫారమ్ గా యాంబిషన్ బాక్స్ వెలుగొందుతుంది. వార్షిక యాంబిషన్ బాక్స్ ఎంప్లాయీ ఛాయిస్ అవార్డ్స్ ఇది అందిస్తుంది. ఈ ప్రతిష్ఠాత్మక పోటీలో, కంపెనీలు ప్రస్తుత మరియు మాజీ ఉద్యోగులు సమర్పించిన రేటింగ్‌లు మరియు సమీక్షల ఆధారంగా మాత్రమే ర్యాంక్ చేయబడతాయి. ఈ సంవత్సరం, 50,000 పైగా కంపెనీలు పోటీ పడగా 14 లక్షల మంది వ్యక్తులు పోటీని తీవ్రంగా మార్చారు. ఈ పోటీలో సింక్రోనీ సాధించిన విజయం దాని ఉద్యోగుల యొక్క అవిశ్రాంత మద్దతుకు నిదర్శనం. గణనీయమైన సంఖ్యలో సింక్రోనీ ఉద్యోగులు పాల్గొన్నారు, కంపెనీకి 5 స్టార్ లో 4.3 స్టార్ లను సొంతం చేసుకుంది. ఉద్యోగుల శ్రేయస్సు మరియు సాధికారతకు ప్రాధాన్యతనిచ్చే సానుకూల మరియు ఆకర్షణీయమైన పని వాతావరణాన్ని పెంపొందించడంలో సింక్రోనీ యొక్క నిబద్ధతకు ఈ అధిక రేటింగ్ లభించింది.

హ్యూమన్ రిసోర్సెస్ - ఆసియా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ సెహగల్ మాట్లాడుతూ, "మా ఉద్యోగుల నుండి వచ్చిన సమీక్షల ద్వారా ఈ గుర్తింపును పొందడం నిజంగా సంతోషంగా ఉంది. మేము మా ఉద్యోగుల నుండి ఫీడ్‌బ్యాక్‌ను చురుకుగా కోరుతాము మరియు ఉద్యోగి అనుభవాన్ని నిరంతరం మెరుగుపరచడానికి దాన్ని ఉపయోగిస్తాము. కెరీర్ పురోగతికి అవకాశాలను అందించడం నుండి ఓపెన్ కమ్యూనికేషన్ , ఇన్నోవేషన్ సంస్కృతిని సృష్టించడం వరకు ప్రతి చోటా ఇది ఉంటుంది. యాంబిషన్ బాక్స్ ఎంప్లాయీ ఛాయిస్ అవార్డ్స్ 2024 ద్వారా గుర్తింపు పొందడం ఈ అభ్యాసాలకు మా నిబద్ధతను ధృవీకరిస్తుంది మరియు ఉద్యోగుల శ్రేయస్సు, వృద్ధి మరియు అభివృద్ధిపై బలమైన దృష్టిని కలిగి ఉన్న కంపెనీగా మా స్థానాన్ని పటిష్టం చేయడానికి మరియు కొత్త ఆవిష్కరణలు , సహకారాన్ని కొనసాగించడానికి మమ్మల్ని ప్రేరేపిస్తుంది..." అని అన్నారు.

### లుబ్రిజోల్ అడిటివ్స్ ఐఎంఈఏ

## వైస్ ప్రెసిడెంట్‌గా నితిన్ మెంగిని



ఇండియా , మిడిల్ ఈస్ట్ ఆఫ్రికాలో దాని వృద్ధిలోభాగంగా, లుబ్రిజోల్ అడిటివ్స్ ఐఎంఈఏ వైస్ ప్రెసిడెంట్‌గా మరియు లుబ్రిజోల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్‌గా నితిన్ మెంగి కంపెనీలో చేరనున్నట్లు లుబ్రిజోల్ ప్రకటించింది.

ఈ బాధ్యతలలో భాగంగా నితిన్ ఈ ప్రాంతంలోని మా కస్టమర్‌లతో కలిసి కంపెనీ యొక్క అడిటివ్స్ వ్యాపారం, రవాణా మరియు పారి శ్రామిక మార్కెట్‌లకు సేవలందించడం మరియు రీజియన్‌లోని కస్టమర్‌లకు అవకాశాలను అందించడం కోసం పని చేస్తారు. ఈ ప్రాంతంలో సంస్థ వ్యూహాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు లుబ్రిజోల్ ఐఎంఈఏమేనేజింగ్ డైరెక్టర్‌గా ఇటీవల బృందంలో చేరిన భావన బింద్రాతో కూడా ఆయన కలిసి పనిచేస్తారు." ఐఎంఈఏ అంతటా తమ ప్రాధాన్యతలను లుబ్రిజోల్ కొనసాగించింది, మా ప్రాంతీయ నాయకత్వ బృందానికి ఈ జోడింపు మా పనిని వేగవంతం చేయడంలో సహాయపడుతుంది" అని లుబ్రిజోల్ ఎడిటివ్స్ ఎస్‌విపి, ప్రెసిడెంట్ ఫ్లావియో క్లిగర్ అన్నారు."పరిశ్రమలో లుబ్రిజోల్ నాయకత్వం గురించి నాకు కొంత కాలంగా తెలుసు మరియు ఈ సంస్థ పై గౌరవం ఉంది. లుబ్రిజోల్ భవిష్యత్తు కోసం ఆకట్టుకునే ప్రణాళికల్లో భాగమైనందుకు నేను ఇప్పుడు సంతోషిస్తున్నాను " అని నితిన్ అన్నారు.

## పీవీ మాడ్యూల్ ఉత్పత్తిని ప్రారంభించిన ఇండోసోల్ సోలార్



రామాయపట్నం : షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ఆం ధ్రప్రదేశ్‌లోని నెల్లూరులోని రామాయపట్నంలో ఉన్న అత్యాధునిక సోలార్ పీవీ మాడ్యూల్ తయారీ కేంద్రం నుండి ఉత్పత్తిని ప్రారంభించింది. 500 మెగావాట్స్ మాడ్యూల్స్ లైన్‌ను ప్రారంభించటానికి స్ట్రింగర్ యూనిట్‌ను అధికారికంగా మానుగుంట మహీధర్ రెడ్డి ఆన్ చేసారు. పిఎల్ఐ పథకం కింద, దేశీయంగా సోలార్ మాడ్యూల్స్ తయారీ సామర్థ్యాలను పెంచటానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలలో తొలి అడుగుగా ఈ ప్లాంట్ కార్యకలాపాల ప్రారంభం నిలుస్తుంది. ఈ సదుపాయం టన్నెల్ ఆక్సైడ్ పాసివేటెడ్ కాంటాక్ట్ మరియు హెటెరోజంక్షన్ టెక్నాలజీ మాడ్యూల్స్‌తో సహా వివిధ గ్లాస్ -గ్లాస్ మరియు గ్లాస్-బ్యాక్ షీట్ కాంబినేషన్‌తో 500 ఎండబ్ల్యూ పూర్తి ఆటోమేటెడ్, సోలార్ పీవీ మాడ్యూల్‌లను తయారు చేయడానికి తీర్చిదిద్దబడింది. ఇప్పటివరకు కేటాయించిన 30 ఎకరాల భూమిలో ప్రారంభించి డిసెంబర్ 2024 నాటికి, మొదటి దశ ఏఐ అభివృద్ధి కార్యక్రమల పూర్తి కోసం రూ.1,300 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు.

ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత, ప్రపంచంలోని మొట్టమొదటి పూర్తి సమీకృత క్వార్ట్జ్-టు-మాడ్యూల్ తయారీ కర్మాగారంగా నిలుస్తుంది. ఇది మొత్తం 30 జిడబ్ల్యూ అప్‌స్ట్రీమ్ మెటలర్జికల్ సిలికాన్ పాలి సిలికాన్ మరియు 20 జిడబ్ల్యూ ఇంగోట్-వేఫర్ , సెల్, మాడ్యూల్ మరియు 3600 మెట్రిక్ టన్ / డే గ్లాస్ ఉత్పత్తి సౌకర్యాలను కలిగి ఉంటుంది. ఈ ప్రాజెక్టును వచ్చే ఐదేళ్లలో దశలవారీగా పూర్తిగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

## స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌తో ఫోన్‌పే భాగస్వామ్యం




దేశపు అతిపెద్ద రిటైల్ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ అయిన స్టార్ హెల్త్ అండ్ అలైడ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్. (స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్)తో భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ఫోన్‌పే ఈరోజు ప్రకటించింది. యూజర్లకు నెలవారీ, వార్షిక పేమెంట్ ఆప్షన్‌తో హెల్త్ ఇన్సూరెన్స్‌ను అందించడం కోసం ఈ ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లుగా వెల్లడించింది. ఈ భాగస్వామ్యంతో, ఫోన్‌పే యూజర్లు ఇప్పుడు ఫోన్‌పే యాప్‌లోనే రూ.1 కోటి వరకు కవరేజ్‌తో 'స్టార్ కాంప్రెహెన్సివ్ ఇన్సూరెన్స్ పాలసీ'ని పొందవచ్చు. గతంలో ఫోన్‌పే తీసుకొచ్చిన మోటార్ ఇన్సూరెన్స్ ఉత్పత్తులు మార్కెట్లో కలకలం సృష్టించగా, తాజాగా, ఈ హెల్త్ ఇన్సూరెన్స్ విభాగంలో అది తన యూజర్లకు అందుబాటులో ఉన్న ఆప్షన్లను మరింత పెంచింది.

ఈ భాగస్వామ్యం గురించి ఫోన్‌పే ఇన్సూరెన్స్ సిఈఓ విశాల్ గుప్తా మాట్లాడుతూ "స్టార్ హెల్త్‌తో ఈ భాగస్వామ్యం కుదుర్చుకున్నందుకు ఫోన్‌పే సంతోషిస్తోంది. ఫోన్‌పేకు ఉన్న వినియోగ శక్తి, కస్టమర్‌కు తొలి ప్రాధాన్యతను ఇచ్చే విధానం, సాధారణ గిఐవై (మీకు మీరే చేసుకునే పద్ధతి) స్టార్ వారి విభిన్న ప్రయోజనాలను జోడించడం వల్ల దేశంలో ఇన్సూరెన్స్ తీసుకునే వాళ్ల సంఖ్య, దీని గురించి ప్రజల్లో అవగాహన గణనీయంగా పెరుగుతుంది. మేము భారతదేశాన్ని ఇన్సూరెన్స్ చేయించుకున్న వాళ్లు తక్కువగా ఉన్న దేశం నుంచి ఇన్సూరెన్స్ పొందిన వాళ్లు సంతృప్తకర స్థాయిలో ఉన్న దేశంగా మార్చాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్నాము, ఇప్పుడు స్టార్‌తో మేము కుదుర్చుకున్న ఈ భాగస్వామ్యాన్ని ఈ ప్రయాణంలో కీలకమైన మైలురాయిగా పరిగణిస్తున్నాము." అని అన్నారు.

### ఏషియా సొసైటీ ఇండియా సెంటర్ బోర్డ్

## నూతన చెయిర్‌గా సంగీత జిందాల్



ముంబై: ఏషియా సొసైటీ ఇండియా సెంటర్ బోర్డు తమ బోర్డు కొత్త చెయిర్‌గా సంగీతా జిందాల్ ఎన్నికైనట్లు ప్రకటించింది. ఆమె ఎన్నిక 2024 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తుంది. "ఏషియా సొసైటీ ఇండియా సెంటర్ బోర్డు చెయిర్‌గా సంగీత జిందాల్ ఎన్నికవడాన్ని హృదయపూర్వకంగా స్వాగతిస్తున్నాను. దక్షిణాసియాలో మా కృషికి ఆమె ఎనలేని తోడ్పాటు అందిస్తున్నారు. అలాగే భారతదేశంలో మరియు దక్షిణాసియాలో సమకాలీన ఆర్ట్‌కు ఆమె ఎంతగానో తోడ్పాటు అందిస్తున్నారు" అని ఏషియా సొసైటీ ఇండియా సెంటర్ సీఈవో ఇనాక్షి సోబ్టి తెలిపారు.

ఆర్ట్ ఇండియాకి ప్రెసిడెంటుగా, జేఎస్‌డబ్ల్యూ గ్రూప్ ఆఫ్ కంపెనీకి సంబంధించిన సామాజిక అభివృద్ధి ప్రాజెక్టులను అమలు చేసే జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ చైర్‌పర్సన్‌గా సంగీతా జిందాల్ వ్యవహరిస్తున్నారు. గడిచిన ఇరవై ఏళ్లుగా ఆమె జేఎస్‌డబ్లయూ ఫౌండేషన్‌కి సారథ్యం వహిస్తున్నారు. ఆమె నేతృత్వంలో ఫౌండేషన్ కార్యకలాపాలు విద్య, ఆరోగ్యం, జీవనోపాధి కల్పన, స్థానిక క్రీడల అభివృద్ధి, కళలు మరియు సాంస్కృతిక వారసత్వ సంపద పరిరక్షణ మొదలైన వాటికి కూడా విస్తరించింది. ఆమె 1992లో జిందాల్ ఆర్ట్స్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. భారతదేశ ప్రీమియర్ ఆర్ట్ మ్యాగజైన్ ఆర్ట్ ఇండియాను 1994లో నెలకొల్పారు. ఏషియా సొసైటీని 1956లో మూడో జాన్ డి. రాక్‌ఫెల్లర్ నెలకొల్పారు. ఇది నిష్పాక్షికమైన, లాభాపేక్షరహితమైన సంస్థ. న్యూయార్క్, హ్యూస్టన్, హాంకాంగ్ వంటి ప్రధాన నగరాలు కేంద్రంగా పని చేస్తోంది. లాస్ ఏంజెలిస్, మనీలా, ముంబై, సియాటిల్, సిడ్నీ తదితర ప్రాంతాల్లో కార్యాలయాలు ఉన్నాయి. ఇండియా సెంటర్ 2006లో ఏర్పాటైంది.

## విరాట్ కోహ్లీతో 'అమేజ్' హమేషా #రెడీ టు పెరఫార్మ్



లక్నో : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎనర్జీ సొల్యూషన్స్ బ్రాండ్, అమేజ్, తమ సరికొత్త బ్రాండ్ క్యాంపెయిన్ హమేషా చరెడీ టు పెరఫార్మ్‌ను ప్రారంభించింది. ఈరోజు లక్నోలో జరిగిన ఒక కార్యక్రమం లో తమ విస్తృత శ్రేణి ఇన్వర్టర్లు, బ్యాటరీలు మరియు సోలార్ ఉత్పత్తులను ప్రదర్శించిం ది. వినియోగదారులు తమ కలలను సాకారం చేసుకో వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండేలా ప్రేరేపిస్తూ, అత్యుత్తమ శక్తి పరిష్కారాలను అందించడం లో అమేజ్ యొక్క నిబద్ధతను ఈ ఆవిష్కరణ సూచిస్తుంది. సుదీర్ఘమైన మరియు తరచుగా ఎదురయ్యే విద్యుత్ కోతలు, విపరీతమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొనేలా మరియు వేగవంతమైన ఛార్జింగ్ ఫీచర్‌ను కలిగి ఉన్న విస్తృతమైన ఉత్పత్తి శ్రేణిని ఇది అందిస్తుంది.

కొత్త హమేషా చరెడీ టు పెరఫార్మ్ ప్రచారంలో భాగం గా, అమేజ్ తమ మొట్టమొదటి బ్రాండ్ నేపథ్య ఉత్ప త్తి చలనచిత్రాన్ని ఆవిష్కరించింది, ఇది వినియోగ దారు లను వారి సరిహద్దులను అధిగమించడానికి, సవాళ్లను ఎదుర్కోవటానికి మరియు శ్రేష్ఠత కోసం నిరంతరం కృషి చేయడానికి ప్రేరేపించడం లక్ష్యంగా పెట్టుకుంది. క్రికెట్ మైదానంలో అసమానమైన అంకితభావం మరియు స్థిరత్వానికి ప్రసిద్ధి చెందిన విరాట్ కోహ్లి, సంసిద్ధత మరియు అత్యుత్తమ ప్రదర్శన యొక్క స్ఫూర్తిని ప్రతిబింబిస్తాడు.

ఈ సందర్భంగా సిఇఓ - ఎండి ప్రీతి బజాజ్ మాట్లాడు తూ, "అధిక-నాణ్యత మరియు శక్తి-సమర్థవంతమైన ఇంధన పరిష్కారాలను అందించడం ద్వారా భారత దేశంలో నమ్మదగిన బ్రాండ్‌గా అమేజ్ స్థిరపడింది. పెరుగుతున్న పట్టణీకరణ మరియు వినియోగదారుల కొనుగోలు శక్తి పెరుగుదల కారణంగా రిటైల్ మరియు ఇంధన రంగాలు ప్రస్తుతం నూతన , అభివృద్ధి చెందుతున్న భారత్‌లో సరికొత్త తరహా వృద్ధిని సాధి స్తున్నాయి . సోలార్ విధానంతో పాటుగా ఆవిష్కరణ మరియు విస్తరణపై వ్యూహాత్మక దృష్టితో, భారతదేశం లోని ఇంధన రంగం పై అమేజ్ గణనీయమైన ప్రభా వాన్ని చూపడానికి సిద్ధంగా ఉంది మరియు రాబోయే 3 సంవత్సరాలలో మా వృద్ధి మరియు కస్టమర్ టచ్ పాయింట్‌లను మూడు రెట్లు పెంచడం మా లక్ష్యం. నిరంతర విద్యుత్ సరఫరాతో అభివృద్ధి చెందుతున్న భారతకలలు - ఆకాంక్షలకు శక్తినివ్వడం కొనసాగించా లని మేము భావిస్తున్నాము..." అని అన్నారు.

## విటెరో సెలక్ట్‌తో నెల్లూరులోకి అపర్ణ ఎంటర్‌ప్రైజెస్



నెల్లూరు : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న బిల్డింగ్ మెటీరియల్స్ తయారీసంస్థ అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ తమ నూతన విటెరో సెలెక్ట్ షోరూమ్‌ను తెరువటం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరులో ప్రవేశించినట్లు వెల్లడిం చింది. వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ షోరూమ్, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ తమిళనాడులోని పొరుగు నగరాలతో పాటు నెల్లూరులోని ఇంటి యజమానులు, ఆర్కిటెక్ట్‌లు మరియు ఇంటీరియర్ డిజైన్‌లకు టైల్స్ ప్రపంచంలోని సరికొత్త పోకడలు మరియు ఆవిష్కరణలను అన్వేషించడానికి అనుకూలమైన కేంద్రంగా సేవలను అందించనుంది. విటెరో సెలెక్ట్ షోరూమ్‌ల ద్వారా, అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ యొక్క విభాగం విట్రిఫైడ్ టైల్స్ యొక్క సమగ్ర ఎంపికలను విటెరో టైల్స్ అందిస్తుంది

విటెరో టైల్స్‌కు సంబంధించిన తమ విజన్‌ను అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీమతి అపర్ణ రెడ్డి పంచుకుంటూ, " పెరుగుతున్న పట్టణీకరణ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి కారణాలతో భారతీయ నిర్మాణ సామగ్రి విభాగం గణనీయమైన వృద్ధిని నమోదుచేస్తుంది. ఈ సానుకూల వృద్ధి అపర్ణ ఎంటర్‌ప్రైజెస్ వృద్ధికి దోహద పడుతుంది. విటెరో టైల్స్‌తో సహా మా ఆఫర్‌లను దూకుడుగా విస్తరించడానికి వీలు కల్పిస్తుంది. ఈ కొత్త షోరూమ్ ప్రారంభం, అసాధారణమైన నాణ్యత, వినూత్న ఉత్పత్తులు మరియు అసమానమైన కస్టమర్ సేవతో ఈ ప్రాంతమంతటా వివేకవంతులైన వినియోగదారులకు సేవలను అందించాలనే మా అచంచలమైన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది" అని అన్నారు

## ఇన్వెస్ట్‌మెంట్-గ్రేడ్ పబ్లిక్ కంపెనీగా జీఈ ఏరోస్పేస్



న్యూయార్క్ - జీఈ వెర్నోవా విభజన పూర్తయిన తర్వాత, విమాన రంగం భవిష్యత్తు ను నిర్వచించే ఒక స్వతంత్ర పబ్లిక్ కంపెనీగా జీఈ ఏరోస్పేస్ అధికారి కంగా ప్రారంభమైనట్లుగా సంస్థ ప్రకటించింది. జీఈ ఏరోస్పేస్ న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్లో "జీఈ" టిక్కర్ క్రింద వర్తకం చేస్తుంది. ఈరోజు, ఏప్రిల్ 2, 2024, ఉదయం 9:30 గంటలకు ఈటీ, జీఈ ఏరోస్పేస్ మరియు జీఈ వెర్నోవా కలిసి న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్లో ప్రారంభ గంటను మోగిస్తాయి.

జీఈ ఏరోస్పేస్ ఛైర్మన్, సీఈఓ హెచ్ లారెన్స్ కల్ప్ జూనియర్ మాట్లాడుతూ, "మూడు స్వతంత్ర, పబ్లిక్ కంపెనీల విజయవంతమైన ప్రారంభం ఇప్పుడు పూర్తయింది ఎన్నో ఏళ్లుగా కొనసాగిన జీఈ పరివర్తనలో చారిత్రాత్మక చివరి దశను ఈ రోజు సూచిస్తుంది. ఈ నిర్ణయాత్మక క్షణాన్ని సాధించడంలో మా బృందం, వారి శక్తిసామ ర్థ్యాలు, వారి అంకితభావం గురించి నేను చాలా గర్వపడుతున్నాను"" అని అన్నారు.

## హయర్ ఇండియా నుంచి పర్ హెవీ డ్యూటీ రేంజ్ ఎయిర్ కండీషనర్



న్యూఢిల్లీ, : భారతదేశంలో అత్యుత్తమ ఎలక్ట్రిక్ గృహోపకరణాల సంస్థ అని అనగానే అందరికి గుర్తుకు వచ్చే సంస్థ హయర్ ఇండియా. అంతేకాకుండా వరుసగా 15 ఏళ్ల పాటు గ్లోబల్ అప్లయన్సెస్ బ్రాండ్ గా పేరు తెచ్చుకుంది. ఎన్నో ఏళ్లుగా భారతీయుల మనసుని ఆకట్టుకున్న హయర్ ఇండియా.. ఇప్పుడు.. ఈ వేసవి కోసం సరికొత్త ఉత్పత్తులతో సిద్ధమైంది. అందులో భాగంగానే సూపర్ హెవీ-డ్యూటీ ఎయిర్ కండీషనర్‌లను విడుదల చేసింది. హెక్సా ఇన్వర్టర్ మరియు సూపర్‌సోనిక్ కూలింగ్ టెక్నాలజీని కలిగి ఉన్న కొత్త ఎయిర్ కండీషనర్లు... 20 రెట్ల వేగవంతమైన కూలింగ్‌ను అందిస్తాయి. అంతేకాకుండా దాదాపు 65% శక్తిని కూడా ఆదా చేస్తాయి.

అభివృద్ధి చెందుతున్న భారతీయుల అవసరాలకు అనుగుణంగా కస్టమర్ కు కావాల్సిన ఆవిష్కరణలను రూపొందించడంలో తన అంకితభావాన్ని కొనసాగిస్తోంది హయర్ ఇండియా. అందులో భాగంగానే హెక్సా ఇన్వర్టర్ టెక్నాలజీ, కేవలం 10 సెకన్లలో సూపర్‌సోనిక్ కూలింగ్, ఫ్రాస్ట్ సెల్ఫ్-క్లీన్ టెక్నాలజీ మరియు ఇంటెల్లి కన్వర్టిబుల్ 7-ఇన్-1 వంటి అధునాతన ఫీచర్ లను కలిగి ఉన్న ఉత్పత్తులను అందిస్తూ సరికొత్త ప్రమాణాలను సెట్ చేస్తుంది. వేసవిలో ఫాస్ట్ కూలింగ్‌కు ఉన్న డిమాండ్‌కు అనుగుణంగా మరియు కస్టమర్ యొక్క సౌకర్యానికి ప్రాధాన్యతనిస్తూ, కొత్త శ్రేణి ఆవిష్కరణ, రూపకల్పన మరియు శక్తి సామర్థ్యాన్ని సజావుగా అనుసంధానిస్తుంది.

ఈ సందర్భంగా హయర్ అప్లయెన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ సతీష్ మాట్లాడుతూ... "మా వినియోగదారుల జీవితాన్ని తెలివిగా, సౌకర్యవంతంగా మరియు సౌకర్యవంతంగా ఉండేలా వినూత్న సాంకేతికతలతో ఆధారితమైన ఉత్పత్తులను రూపొందిం చాలని మేము విశ్వసిస్తున్నాము. భారతదేశం తీవ్రమైన వాతావరణ పరిస్థితులను చవిచూస్తుంది. ముఖ్యంగా కఠినమైన వేసవి కాలం. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, మేము విపరీతమైన ఉష్ణోగ్రతలలో మనకు కావాల్సిన కూలింగ్‌ను నిర్ధారించడానికి మరియు సౌలభ్యం, విశ్వసనీయత మరియు పనితీరును పెంచడానికి హెక్సా ఇన్వర్టర్ సాంకేతికతతో శక్తి సామర్థ్యాన్ని కూడా చూసుకోవడానికి కొత్త శ్రేణి సూపర్ హెవీ-డ్యూటీ ఎయిర్ కండీషనర్‌లను రూపొందించాము. అభివృద్ధి చెందుతున్న వినియోగదారుల డిమాండ్‌ను తీర్చడానికి మరియు 2024లో రెండంకెల వృద్ధి పథం కోసం మేము సిద్ధంగా ఉన్నాము" అని అన్నారు ఆయన.

### ఎస్ ఎస్ ఎన్ ఇంజినీరింగ్ కాలేజ్ లో

## ఎంటెక్ మరియు ఎం ఈ కోర్సులకు ఆహ్వానం




చెన్నై : ఎస్ ఎస్ ఎన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఎన్ ఐ ఆర్ ఎఫ్ 2023 ప్రకారం ఇంజనీరింగ్ విభాగంలో 45వ ర్యాంక్‌ని పొందింది. తమిళనాడులోని ఒక ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థ మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ (ఎం. ఈ.) మరియు మాస్టర్ ఆఫ్ టెక్నాలజీ (ఎం. టెక్) ప్రోగ్రామ్‌ల కోసం ప్రవేశ ప్రక్రియను ప్రారంభించినట్లు ప్రకటించింది. అత్యాధునిక రంగాలలో రాణించడానికి అవసరమైన నైపుణ్యాలు మరియు నైపుణ్యంతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఈ కోర్సులు చాలా జాగ్రత్తగా రూపొందించబడ్డాయి. ఈ కోర్సులు టెలికమ్యూనికేషన్స్, కంప్యూటర్ సైన్స్, పునరుత్పాదక శక్తి, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ శాస్త్రం మరియు మరిన్ని వంటి పరిశ్రమల యొక్క వేగంగా అభివృద్ధి చెందుతున్న డిమాండ్‌లను తీరుస్తాయి. 9 పీజీ కోర్సుల్లో ఒక్కోదానికి 18 సీట్లు ఉన్నాయి. మెరిట్ ని బట్టీ ఈ కోర్సుల్లో ప్రవేశం ఉంటుంది. గేట్ మరియు ట్యాన్ సెట్ స్కోర్లు కూడా పరిగణించబడతాయి. చివరి తేదీ ఆగస్ట్ 2024 రెండవ వారం :. ఆమోదలు మరియు స్కాలర్‌షిప్ లు అర్హత మీద ఆధారపడి ఉంటాయి.'ఎస్ఎస్ఎన్‌లో మేము ప్రతిభను పెంపొందించడానికి, సృజనాత్మకతను పెంపొందించ డానికి మరియు మా విద్యార్థులను నాయకులుగా తీర్చిదిద్దడానికి కట్టుబడి ఉన్నాము. మా సమగ్ర పాఠ్యప్రణాళిక, ప్రపంచ స్థాయి అధ్యాపకులు, అత్యాధునిక సౌకర్యాలు మరియు మంచి క్యాంపస్ సంస్కృతి విద్యాపరమైన మరియు వ్యక్తిగత వృద్ధికి మంచి వాతావరణాన్ని అందిస్తాయి. మెకానికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, సివిల్ ఇంజనీరింగ్ మరియు బయోటెక్నాలజీకి మాత్రమే పరిమితం కాకుండా వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో విస్తరించి ఉన్న విభిన్న స్పెషలైజేషన్‌లతో, ఎస్ ఎస్ ఎన్ లో ప్రతి ఒక్కరికీ ఏదో ఒకటి ఉంటుంది". అని ఎస్ ఎస్ ఎన్ ఇంజనీరింగ్ కాలేజ్, చెన్నైయొక్క ప్రెసిడెంట్ డాక్టర్ కళా విజయ్ కుమార్ అన్నారు.

### బంధన్ మ్యూచువల్ ఫండ్ నుంచి

## బంధన్ ఇన్నోవేషన్ ఫండ్ ఆవిష్కరణ

Bandhan Mutual Fund

హైదరాబాద్ : బంధన్ ఇన్నోవేషన్ ఫండ్‌నుఆవిష్కరించినట్లు బంధన్ మ్యూచువల్ ఫండ్ వెల్లడించింది, ఇది అభివృద్ధి పథం లో వున్న కంపెనీలలో పెట్టుబడి పెట్టడానికి అంకితమైన ఓపెన్-ఎండ్ థీమ్ ఫండ్. ఈ కొత్త ఫండ్ ఆఫర్ బుధవారం, ఏప్రిల్ 10, 2024న ప్రారంభమవుతుంది మరియు ఏప్రిల్ 24, 2024 బుధవారం ముగుస్తుంది. బంధన్ ఇన్నోవేషన్ ఫండ్‌లో పెట్టుబడులను లైసెన్స్ పొందిన మ్యూచువల్ ఫండ్ డిస్ట్రిబ్యూటర్‌లు, పెట్టుబడి సలహాదారులు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు ద్వారా చేయవచ్చు

బంధన్ ఏఎంసి యొక్క సీఈఓ విశాల్ కపూర్ ఈ కొత్త ఆఫర్ గురించి మాట్లాడుతూ , "ఆవిష్కరణ స్థిరంగా కంపెనీలను ముందుకు నడిపిస్తుంది. నేడు, భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న ఇన్నోవేషన్ ల్యాండ్‌స్కేప్ అద్భుతమైన పెట్టుబడి అవకాశాన్ని అందజేస్తుంది. మేము సాంకేతికతలో మాత్రమే కాకుండా ఫైనాన్స్, ఆటో, టెక్నాలజీ, హెల్త్‌కేర్, ఎంటర్‌టైన్‌మెంట్, రిటైల్ మొదలైన రంగాలలో కూడా అద్భుతమైన మార్పులను గమనిస్తున్నాము. బంధన్ ఇన్నోవేషన్ ఫండ్ ఈ కీలక మార్పులను ఉపయోగించుకోవడానికి రూపొందించబడింది, ఇన్నోవేషన్-ఆధారిత వృద్ధిలో చేరడానికి పెట్టుబడిదారులను ఆహ్వానిస్తుంది" అని అన్నారు.

## బెంగళూరు, ముంబయిలకు వర్జిన్ అట్లాంటిక్ నూతన సేవలు




బెంగళూరుకు తన నూతన రోజువారీ సేవలను ఈ వారం ప్రారంభించి, భారతదేశం పట్ల తాము నిరంతరం నిబద్ధతను కలిగి ఉన్నామని వర్జిన్ అట్లాంటిక్ పేర్కొంది. ఎయిర్‌లైన్ ముంబయికి రెండవ రోజువారీ విమానాన్ని అక్టోబర్ 2024 నుంచి ప్రారంభిస్తున్నామని వెల్లడించింది.ముంబయికి అందుబాటులోకి తీసుకువచ్చే కొత్త విమానం సేవలతో భారతదేశానికి ఎయిర్‌లైన్ తీసుకువచ్చే ఐదవ రోజువారీ సేవ కానుంది. వర్జిన్ అట్లాంటిక్ 2025 నుంచి భారత్‌కు ఒక మిలియన్ సీట్లను అందుబాటులోకి తీసుకురానుంది. ఇది 2019 నుంచి 350% సామర్థ్యాన్ని వృద్ధి చేసుకుంటూ వస్తోంది. ఇది విమానయాన సంస్థకు కీలకమైన వ్యూహాత్మక మార్కెట్‌గా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేస్తుండగా, యునైటెడ్ స్టేట్స్ వెలుపల తన అతిపెద్ద వృద్ధి ప్రాంతాన్ని సూచిస్తుంది. కస్టమర్ ఫ్లైయింగ్‌తో పాటు, ఫ్యాషన్, ఫార్మాస్యూటికల్స్ మరియు టెక్ రంగాల నుంచి వస్తువుల తరలింపుకు మద్దతు ఇచ్చే అదనపు సామర్థ్యంతో కార్గో కార్యకలాపాలకు ఈ వృద్ధి భారీ ప్రోత్సాహాన్ని అందిస్తోంది. ఐదు రోజువారీ సేవలతో, వర్జిన్ అట్లాంటిక్ కార్గో 40 మిలియన్ కిలోల స్పేస్‌ను అందిస్తుంది. ఇది 2019తో పోలిస్తే 336% మేర సామర్థ్యం వృద్ధి చెందింది.

నూతన సేవలను అందుబాటులోకి తీసుకువస్తున్న నేపథ్యంలో, వేడుకలను ఆచరించుకునేందుకు వర్జిన్ అట్లాంటిక్ సీఈఓ, షాయ్ వీస్ సందడిగా ఉండే బెంగళూరులో భాగస్వాములు మరియు వినియోగదారుల తో సమావేశమయ్యారు. నగరంలోని కొన్ని ప్రముఖ ప్రాంతాలను ఆటోరిక్షాలో డిప్యూటీ బ్రిటీష్ హైకమీషనర్ చంద్రు అయ్యర్‌తో కలిసి షాయ్ సందర్శించినప్పుడు, ఎయిర్‌లైన్స్ అవార్డు గెలుచుకున్న క్యాబిన్ సిబ్బంది ఆర్గానిక్ ఐస్ లాలీలు మరియు మైల్ హై ఆఫ్టర్‌నూన్ టీ వంటి కొన్ని వర్జిన్ అట్లాంటిక్ సిగ్నేచర్ ఆన్‌బోర్డ్ ట్రీట్‌లను అందజేశారు.

## ఈ ఉగాది నాడు తనైరా - మంజేరి కలెక్షన్

ఈ ఉగాది నాడు తనైరా మంజేరి కలెక్షన్‌తో నూతన ఆరంభాలను మరియు మీలో నూతనత్వం ను వేడుక చేసుకోండి , బోల్డ్ పైస్లీ మోటిఫ్‌లతో అలంకరించబడిన సున్నితమైన చీరలను ప్రదర్శిస్తూ, నూతన సంవత్సరానికి సంతోషకరమైన స్వాగతాన్ని అందిస్తూ కొత్త ప్రారంభాలను వేడుక చేసుకోండి .ప్రతి చీర, ఈ సీజన్ సారాంశాన్ని ప్రతిబింబిస్తూ విభిన్న అల్లికలు మరియు శక్తివంతమైన నమూనాలతో రూపొందించబడింది.వసంత ఋతువులో వికసించే ఉత్సాహభరితమైన అందం నుండి స్ఫూర్తిని పొందుతూ, మంజేరి కలెక్షన్ వికసించే మామిడి మొగ్గలు మరియు దాని చెల్లాచెదురుగా ఉన్న ఆకులతో కూడిన గంభీరమైన మామిడి చెట్టు యొక్క సారాంశాన్ని కలిగి ఉంది. సౌత్ సిల్క్ మరియు సిల్క్ కాటన్ ఫ్యాబ్రిక్స్‌లో సూక్ష్మంగా రూపొందించబడిన ప్రతి పీస్ కాలాతీత ఆకర్షణ మరియు గాంభీర్యాన్ని వెదజల్లుతుంది.ఈ చీరలు శక్తివంతమైన రంగులు మరియు సమకాలీన మోటిఫ్స్ ను కలిగి ఉంటాయి, ఇది పెరుగుదల మరియు పునరుద్ధరణకు ప్రతీకగానూ నిలుస్తుంది. రూ. 10,999/- నుండి రూ. 13,999/- వరకు ధర లలో వున్న తనైరా యొక్క మంజేరి కలెక్షన్‌తో చక్కదనాన్ని అనుభవించండి. మీ సమీప తనైరా స్టోర్‌ని సందర్శించండి మరియు మార్చి 30 నుండి ఏప్రిల్ 9 వరకు రూ. 20,000 మరియు అంతకంటే ఎక్కువ కొనుగోలు చేసినట్లయితే 0.2%గ్ర% తనిష్క్ గోల్డ్ కాయిన్‌ను ఉచితంగా పొందండి.

## రాపిడో 100 కోట్ల రైడ్‌ల మైలురాయి




దేశంలో ప్రముఖ ప్రయాణ యాప్ అయిన రాపిడో, 120 నగరాల్లో 100 కోట్ల రైడ్‌లను అధిగమించిన మహోన్నత ఘనతను సాధించడం ద్వారా భారతదేశ మొబిలిటీ ల్యాండ్‌స్కేప్‌లో చెరగని ముద్ర వేసింది. 2015లో కార్యకలాపాలు ప్రారంభించిన నాటి నుండి, ఇది సరసమైన మరియు సౌకర్యవంతమైన సేవలతో సుమారు 9 కోట్ల మంది భారతీయుల జీవితాలను తాకి, ఉపాధి కల్పనలో కీలకమైన సహకారి గా ఉద్భవించింది. స్త్రీ మరియు పురుష రైడర్‌లతో సహా సుమారు 1.4 కోట్ల మంది కెప్టెన్‌లను కలిగిన రాపిడో, గిగ్ వర్కర్లను శక్తివంతం చేసే ఒక వేదికగా ఉద్భవించింది, ఈ మైలురాయి గురించి రాపిడో సహ వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ, "100 కోట్ల రైడ్‌ల మైలురాయిని చేరుకోవడం రాపిడో ప్రయాణంలో ఒక అసాధారణ ఘట్టాన్ని సూచిస్తుంది. మా వినయపూర్వకమైన ప్రారంభం నుండి, మా లక్ష్యం కేవలం ఒక ఆలోచన గా ప్రారంభమై , ఈ రోజు మేము నిలబడి ఉన్న స్థానం తో మిలియన్ల మంది జీవితాలను తాకి, అది నమ్మశక్యం కాని విధంగా నెరవేరుతోంది. ఈ రోజు, మేము ఈ మైలురాయిని వేడుక చేసుకుంటున్నప్పుడు, మా కస్టమర్‌లు మరియు భాగస్వాములు మాపై ఉంచిన నమ్మకానికి మేము కృతజ్ఞత 'వికసిత్ భారత్'ను ప్రోత్సహించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఇక్కడ ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. మా లక్ష్యం కేవలం సవారీలకు మించి విస్తరించిందిబీ ప్రతి ప్రయాణంతో, సానుకూలంగా ప్రభావితం చేయడానికి , ఒక సమయంలో ఒక ప్రయాణాన్ని చేయటానికి మేము మా నిబద్ధతను పునరుద్ఘాటిస్తాము..." అని అన్నారు.

## ఆహా' 'సర్కార్' సీజన్4లో హోస్ట్‌గా సుడిగాలి సుధీర్




నిరంతరం వినోదంతో ప్రేక్షకులను మెప్పిస్తోన్న ఏకైక తెలుగు ఓటీటీ ఛానెల్ 'ఆహా'. తన సెన్సేషనల్ రియాలిటీ గేమ్ షో సర్కార్ సీజన్ 4తో సందడి చేయటానికి సిద్ధమవుతోంది. ఆసక్తికరమైన విషయమేమంటే ఈ షోకి సుడిగాలి సుధీర్ హోస్ట్ గా అలరించబోతున్నారు. మునుపెన్నడూ లేనంత పెద్దగా, గొప్పగా, మనలో ఆసక్తిని మరింత పెంచేదిగా ఈ రియాలిటీ గేమ్ షో ఉండనుంది.సర్కార్ సీజన్ 3 వరకు ప్రేక్షకులను మెప్పించి విజయాన్ని సొంతం చేసుకుంది. ఇందులో రానా, సాయి పల్లవి, సిద్దు జొన్నలగడ్డ, విశ్వక్, శ్రీవిష్ణు, ప్రియమణి వంటి అతిథులు హాజరు కావటం కూడా కార్యక్రమానికి సరికొత్త ఎనర్జీని తీసుకొచ్చింది. ఇప్పుడు సీజన్ 4 కోసం అభిమానులు, ప్రేక్షకులు ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు.

# సోనియా గాంధీ ఆకాంక్షలకు రాహుల్ బాధితుడు

ఢిల్లీ: కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ , రాహుల్ గాంధీ ని ఉద్దేశించి.. నటి, మండి నియోజకవర్గ భాజపా అభ్యర్థి కంగనా రనౌత్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన తల్లి ఆకాంక్షలకు రాహుల్ బాధితుడయ్యారని అన్నారు. ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ ఆమె ఈవిధంగా స్పందించారు. 3 ఇడియట్స్ సినిమాలో చూసినట్లు.. కుటుంబసభ్యుల వల్ల పిల్లలు ఇబ్బందిపడుతుంటారు. రాహుల్కి కూడా ఇదే పరిస్థితి. ఒత్తిడి లేకుండా వారి ఇష్టాలకు తగ్గట్టుగా సొంతంగా జీవించేందుకు రాహుల్, ప్రియాంకకు స్వేచ్ఛ ఉండాలి. ఆయన నటనలో ప్రయత్నించి ఉంటే.. మంచి నటుడు అయ్యుండేవారు అని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాహుల్ వయసు 50 సంవత్సరాలు దాటినప్పటికీ.. ప్రతిసారీ యువ నేతగా రీలాంచ్ అవుతుంటారన్నారు. ఆయన ఒత్తిడికి గురవుతున్నారని, ఒంటరితనంతో బాధ పడుతున్నారని తాను భావిస్తున్నట్లు చెప్పారు. ఓవైపు సినిమాల్లో నటిస్తూనే రాజకీయాల్లోకి అడుగుపెట్టారు నటి కంగనా రనౌత్ . హిమాచల్ ప్రదేశ్లోని మండి లోక్సభ అభ్యర్థిగా భాజపా తరఫున ఆమె పోటీ చేయనున్నారు. ప్రధాని మోదీ పాలనపై తరచూ ప్రశంసలు కురిపిస్తుంటారు. తమ గురించి నిరంతరం ఆలోచించే నాయకుడొకరు మోదీ రూపంలో తొలిసారి దొరికినట్లు ప్రస్తుతం మహిళలు భావిస్తున్నారని ఎన్నికల ప్రచారంలో పేర్కొన్నారు





# ప్రధాని పాచిక

● తెలంగాణపై నరేంద్ర మోడీ తీరు వ్యూహాత్మకం ● రీజనల్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రైల్కు నిధుల వరద ● ఈ క్రెడిట్ మాదే అంటున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ● తమ కృషి వల్లనే ప్రధాని పాజిటివ్గా స్పందించారని చెబుతున్న ముఖ్యమంత్రి ● ప్రధాన పార్టీల క్రెడిట్ వార్

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:: హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకొని నిర్మించబోతున్న రీజనల్ రింగ్ రోడ్డుకు కేంద్ర ప్రభుత్వం రూ. 26వేల కోట్లు కేటాయించనుంది. ఆర్ఆర్ఆర్ నిర్మాణం పూర్తయితే చుట్టుపక్కల అనేక పరిశ్రమలు రావడంతోపాటు వేలమందికి ఉపాధి దొరుకుతుంది. దీనికి అనుబంధంగా రీజనల్ రింగ్ రైల్ కూడా రానుంది. ఊహించనిరీతిలో ఆయా ప్రాంతాలు అభివృాద్ధి చెందుతాయి. ఇది మొత్తం 338 కిలోమీటర్ల ప్రతిపాదిత ఔటర్ రింగ్ రోడ్డు కావడం విశేషం.

అలాగే సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ను రూ. 760 కోట్లతో విమానాశ్రయం తరహాలో తీర్చిదిద్దుతున్నారు. నాంపల్లి, కాచిగూడ స్టేషన్లను కూడా అభివృాద్ధి చేస్తున్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ విషయాలను వెల్లడించారు. ఆర్ఆర్ఆర్ ను ప్రస్తుతం ఉన్న ఔటర్ రింగ్ రోడ్ కు 40 కిలోమీటర్ల దూరం నుంచి నిర్మిస్తారు. సంగారెడ్డి, నర్సాపూర్, తూప్రాన్, గజ్వేల్, చౌటుప్పల్, ఆమనగల్లు, షాద్నగర్ మీదగా వెళుతుంది. దీనివల్ల నగరంలో ట్రాఫిక్ పూర్తిగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఆర్ఆర్ఆర్ ను రెండు భాగాలుగా నిర్మించబోతోంది. ఉత్తర, దక్షిణ భాగాలుగా నిర్మాణం జరుగుతుంది. దీనికి సంబంధించిన భూసేకరణ పనులు జరుగుతున్నాయి. భారతమాల పథకం ఫేజ్-క్రింద సంగారెడ్డి-నర్సాపూర్-తూప్రాన్-చౌటుప్పల్ గ్రీన్ ఫీల్డ్ అలైన్మెంట్ మంజూరైంది. దక్షిణ భాగం పరిధిలోకి వచ్చే చౌటుప్పల్-ఆమనగల్లు-షాద్నగర్-సంగారెడ్డి మధ్య 182 కిలోమీటర్ల మార్గాన్ని జాతీయ రహదారిగా ప్రకటించేందుకు కేంద్ర జాతీయ రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ అంగీకరించారు. యుటిలిటీస్ ఛార్జీలు భరించేందుకు తాము సిద్ధమన్నారు. వీటిని భరించేందుకు కేంద్రం సిద్ధం కావడంతో ఈ ప్రాజెక్టులో కదలిక వచ్చింది. ఇన్ని నిధుల కేటాయింపు అనేది కిషన్ రెడ్డి కోసం, బీజేపీ కోసం అన్నట్లుగా లేదని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం కోసం కేటాయించినట్లుగా ఉందంటూ స్థానిక బీజేపీ నాయకులు విమర్శిస్తున్నారు. వాస్తవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంపై ప్రత్యేక శ్రద్ధ చూవుతున్నా రని భారతీయ జనతా పార్టీ నాయకులు అంటున్నారు. ట్రిపుల్ ఆర్ కు నిధులు కేటాయింపుకు సంబంధించి ఇది తమ ప్రభుత్వ ఘనతగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చెప్పుకుంటుంది. ప్రభుత్వం అధికారంలోకి రాగానే కేంద్రం మంచి సంబంధాలు ఏర్పరచుకున్నామనీ పలుమార్లు ప్రకటించారు .కేంద్రం మరియు రాష్ట్ర మధ్య అనేక ప్రాజెక్టులు వచ్చే అవకాశం ఉంది అని చెప్పారు. ఈ క్రమంలోనే రీజినల్ రింగ్ రోడ్డు కు నిధులు ప్రధానమంత్రి కేటాయించారని చెబుతున్నారు .పనిలో పనిగా దీనిని ఎన్నికల ప్రచార అస్త్రంగా కూడా వాడుకునేందుకు ముఖ్యమంత్రి ప్రయత్నిస్తున్నారు.

ఇటీవల పలు మార్లు రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కూడా ఇదే విషయాన్ని పదే పదే ప్రస్తావించారు. ప్రధానమంత్రి తనకు బాగా సన్నిహితులు అని పేర్కొన్నారు. అయితే రీజినల్ రింగ్ రోడ్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్థనను ప్రధానమంత్రి పరిగనసలోకి తీసుకున్నారని మంత్రి చెప్పారు. నిధులు మంజూరైన నేపథ్యంలో రీజినల్ రింగ్ రోడ్ పనులు ఊపందుపూరు ఉన్నాయని కూడా ఆయన వెల్లడించడం కొసమెరుపు.

### బిజెపి ఘనత అంటున్న కిషన్ రెడ్డి

ఇదిలా ఉండగా కేవలం కేంద్రమంత్రి మరియు తెలంగాణ రాష్ట్రానికి కిషన్ రెడ్డి చెందినవారు కావడం వల్లనే 26 వేల కోట్ల రూపాయల నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని భారతీయ జనతా పార్టీ శ్రేణులు అంటున్నాయి. ఈ మేరకు బహిరంగంగానే వారు ప్రచారం చేసుకుంటున్నారు. తాజాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సైతం దీనికి సంబంధించి పలుమార్లు ప్రస్తావిస్తున్నారు. తన కృాషి వల్లనే ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్రం పట్ల చొరవ చూపారని, నిధులు కేటాయించారు అని తెలియజేశారు. సమీప భవిష్యత్తులో మరిన్ని నిధులు తెలంగాణకు కేటాయించడానికి అనుకూలంగా ఉన్నారని కూడా ఆయన స్పష్టం చేశారు. దీంతో నరేంద్ర మోడీ అనుసరిస్తున్న తీరుతో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రీజినల్ రింగ్ రోడ్డు కు నిధుల కేటాయింపు జరగడం కదలిక రావడం తమ వల్లనే అని కాంగ్రెస్ పార్టీ అంటోంది. అయితే ఇది కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వల్లనే సాధ్యమైంది అని కూడా భారతీయ జనతా పార్టీ నాయకులు చెవ్తున్నారు. ప్రస్తుతం ఇది హాట్ టాపిక్గా మారింది. వ్యూహాత్మకమేనా! ప్రధానమంత్రి ఎన్నికల సమయంలో భారీగా నిధులు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. వ్యూహాత్మకంగానే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతీయ జనతా పార్టీకి కలిసి వచ్చే విధంగా తెలంగాణపై మమకారాన్ని ప్రదర్శించారని అంటున్నారు. ఇది ప్రధాని ద్విముఖ వ్యూహంతో వ్యవహరించారు అనడానికి ప్రబల నిదర్శనంగా మారిందని విశ్లేషకుల భావన. రీజనల్ రింగ్ రోడ్ మరియు రీజినల్ రింగ్ రైలు వల్ల కనీసం ఐదు జిల్లాలలో భారతీయ జనతా పార్టీకి అనుకూల వాతావరణం ఏర్పడుతుందని అంటున్నారు

# అగ్ని ప్రైమ్ మిస్సైల్ విజయవంతం

● పరీక్షించిన డీఆర్డీవో..! ● రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ హర్షం

భువనేశ్వర్ డీఆర్డీవో సహకారంతో భారత సైన్యం విజయవంతంగా అగ్ని ప్రైమ్ మిస్సైల్ను విజయవంతంగా పరీక్షించింది. ఒడిశాలోని ఏపీజే అబ్దుల్ కలాం ద్వీపం నుంచి బుధవారం రాత్ర ఈ మిస్సైల్ను పరీక్షించినట్లు రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది. స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ , డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ తో కలిసి కొత్త తరం మిస్సైల్ను పరీక్షించగా.. నిర్దేశిత అన్ని లక్ష్యాలను తాకిందని పేర్కొంది. సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, చీఫ్ ఆఫ్ స్ట్రాటజిక్ ఫోర్సెస్ కమాండ్ సహా పలువురు సీనియర్ డీఆర్డీవో అధికారులు ప్రయోగాన్ని పరిశీలించారు. ఈ మిస్సైల్ అణ్వాయుధాలను సైతం మోసకెళ్లనున్నది. అగ్ని ప్రైమ్ క్షిపణిని ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద దేశీయంగా అభివృాద్ధి చేశారు. ఇంతకు ముందు జూన్ 7న కూడా డీఆర్డీవో అగ్ని ప్రైమ్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. అగ్ని ప్రైమ్ క్షిపణి పరీక్ష విజయవంతంగా పరీక్షించడంపై రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ హర్షం వ్యక్తం చేశారు. డీఆర్డీవో, స్ట్రాటజిక్ ఫోర్సెస్ను అభినందించారు. మిస్సైల్ విజయవంతం కావడంతో భద్రతా బలగాలకు మరింత బలం చేకూరుతుందని పేర్కొన్నారు. అగ్ని ప్రైమ్ బాలిస్టిక్ మిస్సైల్ మీడియం రేంజ్ క్షిపణి. దీని రేంజ్ 1200-2000 కిలోమీటర్ల మధ్య ఉంటుంది. టార్గెట్ను ఖచ్చితత్వంతో ఛేదించడం దీని ప్రత్యేకత. అణ్వాయుధాలను సైతం మోసుకెళ్లగలదు. 1500 నుంచి 3000 కిలోల వార్హెడ్ను మోసుకెళ్లనున్నది. మిస్సైల్ బరువు దాదాపు 11వేల కిలోలు. అగ్ని సిరీస్లో ఇది ఆరో మిస్సైల్. ఇంటిగ్రేటెడ్ గైడెడ్ మిస్సైల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ కింద ఈ క్షిపణిని అభివృాద్ధి చేశారు. ప్రోగామ్లో పృథ్వీ, అగ్ని, త్రిశూల్, నాగ్, ఆకాశ్ తదితర మిస్సైల్ను అభివృాద్ధి చేశారు.



# తెలంగాణ భవన్కు వాస్తు దోషమేనా..?

### గేటు అందుకే మార్చారా

తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో పరాభవం ఎదురు కావడంతో దిద్దుబాటు చర్యలు చేపట్టింది. వాస్తు దోషాలను సెట్ చేసుకుంటోంది. వాస్తు దోషంతోనే పార్టీ కష్టాలు ఎదుర్కొంటోందని నమ్ముతున్నారు. అందుకే అవసరమైన మార్పులు చేపడుతోంది. కార్యాలయంలోకి వెళ్లే గేటు తెలంగాణ భవన్ కు అభిముఖంగా ఉండటంతో వాస్తు దోషాలు వస్తున్నాయని అంటున్నారు. వాయువ్య దిశలో ఉన్న మరో గేటు ద్వారా రాకపోకలు సాగిస్తున్నారు. అది ఈశాన్యం వైవు ఉండటంతో రాకపోకలకు అనుగుణంగా ఉంటుందని భావిస్తున్నారు. వీధిపోటు ఉన్నందున లక్ష్మీనరసింహ స్వామి చిత్రంతో కూడిన ఫ్లెక్సీని గేటుకు ఏర్పాటు చేశారు. దీంతో వాస్తు దోషం ఉండదని అనుకుంటున్నారు. వాస్తు కోసం బీఆర్ఎస్ పార్టీ కూడా పలు మార్పులు చేపడుతోంది. రాకపోకలకు వాయువ్యం నుంచి ఈశాన్యం వైవు మార్చడంతో ట్రాఫిక్ సమస్యలు కూడా తీరుతాయని చెబుతున్నారు. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12 వైవు వెళ్లే ప్రధాన రహదారి వెంట వాహనాల రాకపోకలు పెరగడం వల్ల ట్రాఫిక్ సమస్యలు వస్తున్నాయి. దీంతో అటుగా వెళ్లే వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. ఈ పరిస్థితుల్లో గేటు మార్పు ప్రాధాన్యం సంతరించుకుంది. వాయువ్య గేటు వైవు వాహనాలు నిలిపి ఉంచే పరిస్థితి లేదు. దీంతో ఈశాన్యం గేటును రాకపోకలకు వినియోగించు కుని ట్రాఫిక్ సమస్యల నుంచి బయట పడొచ్చని భావిస్తున్నారు. దీంతో పాటు లోపల కూడా కొన్ని మార్పులు చేపడుతున్నారు. చిన్నచిన్న మార్పులు చేసి వాస్తుకు అనుకూలంగా మార్చుకుంటున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ భవన్ వాస్తు ప్రకారం ఉండేలా మెరుగులు దిద్దుతున్నారు. భాగ్యనగరం రోజురోజుకు డెవలప్ అవుతుంటే ట్రాఫిక్ సమస్య తలెత్తడం మామూలే. అందుకే ఇబ్బందులు లేకుండా ఉండేందుకు గేటు మార్పు చేసినట్లు చెబుతున్నా అందులో వాస్తు దోషం కూడా ఉన్నట్లు తెలుస్తోంది. తెలంగాణ భవన్కు వాస్తు ఇబ్బందులు ఉండటం వల్లే ఓటమి బారిన పడినట్లు చెబుతున్నారు. దీంతోనే అందులో మార్పులు చేసి వాస్తుకు సిద్ధంగా తయారు చేసినట్లు సమాచారం.




# బీసీలకు 10 ఎంపీ సీట్లు ఇవ్వాలి

● బీసీ డిమాండ్లను తమ తమ మేనిఫెస్టోలో పొందుపర్చాలి ● అన్ని రాజకీయ పార్టీలు తమ విధాన ప్రకటన తెలియజేయాలి ● బీసీ వ్యతిరేక పార్టీలకు గుణపాఠం తప్పదు ● జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బీసీలకు 10 పార్లమెంటు సీట్లు ఇవ్వాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులను కోరారు. గురువారం కాచిగూడలో సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేసిన సమావేశానికి ముఖ్యాతిధిగా కృష్ణయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.సి ఉద్యమం ఉదృతం చేయడానికి తెలంగాణ జిల్లాల వారిగా బి.సి జోడో యాత్ర నిర్వహించాలని ఈ సమావేశంలో తీర్మానం చేశారు. బి.సి డిమాండ్లపై విదాన ప్రకటన చేసి తమ తమ మేనిఫిస్టో లో ప్రకటించాలి. 15 లక్షల ఉద్యోగాలను ప్రకటించాలి. లేనిచో పార్టీలను చిత్తుగా ఒడిస్తాం. అన్ని రాష్ట్రాలలో పర్యటించి దేశవ్యాప్త ఉద్యమం చేపడతామని కృష్ణయ్య హెచ్చరించారు. పోయిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు చాలా తక్కువ సీట్లు ఇచ్చారు. అధికార పార్టీ – ప్రతిపక్ష పార్టీల మధ్య హోరాహోరీ పోరు యున్నందున గెలువు గుర్రాలు, ఆర్థిక బలం అంటూ బీసీ అభ్యర్థులకు అన్యాయం చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో యుంది. బిఆర్ఎస్ పార్టీలలో బలంగా యున్నవి. బీజేపీ కేంద్రంలో అధికారంలో యుంది. బి.సి.లకు ఇవ్వడానికి ఎవరు సాకులు చెప్పనవసరం లేదు. ఈ మూడు పార్టీలు బి.సి.లకు ఇస్తే గెలిపించుకుంటామన్నారు. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు లేనందువలన బీసీలకు అన్యాయం జరుగుతుంది, అందుకే బీసీలు పార్టీలకు అతీతంగా పోరాడటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో అన్ని రాజకీయ పార్టీలు సామాజిక న్యాయం నినాదం ఇస్తూ పరుగులు తీస్తుంటే మన రాష్ట్రంలో అన్ని స్థాయిలలో టికెట్ల కేటాయింపులలో, నామినేటెడ్ పోస్ట్ ల కేటాయింపులలో బీసీలకు అన్యాయం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పోటీపడి బీసీలకు అన్యాయం చేస్తున్నాయి మొత్తం కేంద్ర బడ్జెట్ 47 కోట్ల 65లక్షల 768 కోట్లు బడ్జెటులో బీసీల సంక్షేమానికి బిక్షం ఇచ్చినట్లుగా కేవలం 2150 కోట్లు బడ్జెటు మాత్రమే కేటాయించి బీసీలకు అన్యాయం చేశారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో బీసీలకు కేటాయించిన మొత్తం చూస్తే, దేశంలో 75 కోట్ల మంది బీసీలకు పంచితే చాక్లెట్లు – బిస్కెట్లు కూడా రావని అన్నారు. బీసీల విద్యా, ఉద్యోగ, ఆర్థికాభివృద్ధి, ఎలాంటి స్కీములు కేటాయింపులు లేవు. కేంద్రీయ విద్యా సంస్థలలో లక్షలాది బీసీలు చదువుకుంటున్నారు. కానీ వారికి ఫీజు రియంబర్స్మెంట్ లేదు, స్కాలర్ షిప్ లేదు, హాస్టళ్ళు లేవు. వేలాది మంది బీసీలు చదువుకుంటున్నారు. ఒక్కొక్కరు ఒక లక్షా 80 వేల ఫీజు, ఒక లక్షా మెయింటనెన్సు చార్జీలు కట్టలేక అత్యంత వెనుకబడిన కులాల వారు. సీట్లు వచ్చిన చదువు మానుకుంటున్నారు. కేంద్ర స్థాయిలో స్కాలర్ షిప్, ఫీజుల రియంబర్స్మెంట్ స్కీములు, హాస్టళ్ళు లేవు. గురుకుల పాఠశాలలు లేవు. వీటిని నిర్వహిస్తున్న రాష్ట్రాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వడం లేదు. కులవృాత్తులకు స్వయంగా ఉపాధి పథకాలకు, జాతీయ బిసి కార్పొరేషన్ ద్వారా ఎలాంటి సబ్సిడీ రుణాలు ఇవ్వడం లేదు. ఆర్థికంగా ఈ కులాల అభివృద్ధికి ఎలాంటి స్కీములు లేవు. జాతీయ బిసి కార్పొరేషన్ కు బడ్జెట్ కేటాయించకుండా నిర్వీర్యం చేశారని విమర్శించారు. లెక్కలు చేయాలంటే అనేక అభ్యంతరాలు చెబుతున్నారు. ఈ వైఖరి మార్చుకోకపోతే బీసీలు తిరగబడతారని హెచ్చరించారు. సుప్రీం కోర్టు-హై కోర్టు బి.సి. జనాభా లెక్కలు సేకరించాలని 40 సం.రాలుగా కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నాయి. కానీ కేంద్ర వురుత్వం బి.సి జనాభా లెక్కలు తీయకుండా బికించి అన్యాయం చేస్తుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం బీసీ వ్యతిరేక వైఖరి మార్చుకోవాలని హెచ్చరించారు.

ఈ సమావేశంలో బీసీ నాయకులు నీలం వెంకటేశ్, వేముల రామకృష్ణ, అంజి, ఉదయ్ నేత, రాజ్ కుమార్, రాజు, నిఖిల్ పటేల్ మోడి రాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# కేజ్రీవాల్ అంశంలో మాకు పక్షపాతం లేదు

### వివరణ ఇచ్చిన అమెరికా

వాషింగ్టన్ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కు అనుకూల వైఖరి తీసుకొందన్న విమర్శలకు అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి మాథ్యూ మిల్లర్ వివరణ ఇచ్చారు. తాము ఎవరికీ అనుకూలం కాదని.. ప్రతి ఒక్కరిని చట్టప్రకారం సమానంగా చూడాలని, మానవ హక్కుల విషయంలోనే మాట్లాడతామని పేర్కొన్నారు. మాథ్యూ మిల్లర్ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ విషయంలో మాట్లాడతారు గానీ, పాక్లో ప్రతిపక్ష నేతల అరెస్టులపై మాత్రం మౌనంగా ఉంటారనే విమర్శలొచ్చాయి. ఈ విషయాన్ని ఓ జర్నలిస్టు బుధవారం నేరుగా ఆయన వద్దే ప్రస్తావించారు. దీనికి స్పందిస్తూ నేను దానిని అంగీకరించను. పాకిస్థాన్లో ప్రతి ఒక్కరిని చట్ట ప్రకారమే చూడాలని, వారి మానవహక్కులను గౌరవించాలని పలు మార్లు చెప్పాము. అదే వైఖరిని ప్రపంచంలోని అన్ని దేశాల విషయంలో అనుసరిస్తాం అని వివరణ ఇచ్చారు. మార్చి 21వ తేదీన కేజ్రీవాల్ను ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసింది. ఆ పరిణామాలపై అమెరికా విదేశాంగ శాఖ స్పందించింది. భారత్లోని ప్రతిపక్ష నేత అరెస్టుకు సంబంధించిన నివేదికలను నిశితంగా పరిశీలిస్తున్నామని, ఈ కేసులో పారదర్శక విచారణను ఆశిస్తున్నామని పేర్కొన్నారు. దీనిపై భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ కూడా ఈ అంశంపై మాట్లాడుతూ ఇది పాత చెడు అలవాటు. దేశాల మధ్య మర్యాద అనేది ఉండాలి. మనవి సార్వభౌమత్వం ఉన్న దేశాలు. మనం ఒకరి అంతర్గత విషయాల్లో మరొకరు జోక్యం చేసుకోకూడదు. ఒక దేశ రాజకీయాలపై మరొకరు వ్యాఖ్యలు చేయకూడదు. అందుకే వీటిపై మా అభ్యంతరాలను ఆయా దేశాల దౌత్యవేత్తలకు బలంగా చెప్పాం అని హితవు పలికారు.

పన్నూ హత్యకు కుట్ర కేసులో ఫలితాల కోసం చూస్తున్నాం..

ఖలిస్థానీ ఉగ్రవాది గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర కేసులో భారత్ అంతర్గత దర్యాప్తు నివేదికపై మిల్లర్ స్పందించారు. ఆ వివరాలను తాను వెల్లడించలేనన్నారు. ఇక భారత్ వైపు నుంచి జరిగిన దర్యాప్తు ఫలితం కోసం వేచి చూస్తున్నామన్నారు. మీడియా రిపోర్టులపై నేను స్పందించను. భారత్ను పూర్తిస్థాయి దర్యాప్తు చేయాలని కోరాం. దాని ఫలితాల కోసం చూస్తున్నాం. ఇంతకు మించి మీకు చెప్పేందుకు ఏమీ లేదు అని పేర్కొన్నారు.

# కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే : బండి సంజయ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ కాళేశ్వరం అంటే బీఆర్ఎస్ కృష్ణ వాటర్ అని తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నాయని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్ అంటే బీఆర్ఎస్ నీళ్లు ఇవ్వట్లేదని అంటుందన్నారు. గురువారం నాడు బీజేపీ కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత మొదలైందన్నారు. 6 గ్యారెంటీల అమలుపై చర్చ నడుస్తోందన్నారు. మహిళలకు రూ. 2500 , రూ. 4000 పెన్షన్ ఎక్కడ అని అడుగుతున్నారని చెప్పారు. రైతు భరోసా రూ. 15 వేలు ఎక్కడని రైతులు కాంగ్రెస్ నేతలను ప్రశ్నిస్తున్నారన్నారు. వ్యవసాయ కూలీలు రూ. 15 వేలు ఇవ్వట్లేదని, వడ్లకు రూ. 500 బోనస్ ఎందుకు ఇవ్వట్లేదని రైతులు నిలదీస్తున్నారన్నారు. ఈ హామీలన్నింటిపై ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకథ ఉందన్నారు. లోక్సభ ఎన్నికల కోసం కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటయ్యాయని ఆరోపించారు. 100రోజుల పాలనపై మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు 6 గ్యారెంటీలపై ఎందుకు ప్రశ్నించడం లేదని బండి సంజయ్ అన్నారు.

# కేటీఆర్కు లా, అడ్మినిస్ట్రేషన్ పరిజ్ఞానం లేదు




తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ మంత్రి కేటీఆర్కు లా, అడ్మినిస్ట్రేషన్ పరిజ్ఞానం లేదని మహబూబ్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే యన్నెం శ్రీనివాస్ రెడ్డి విమర్శించారు. గురువారం గాంధీ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడారు. కేటీఆర్ మాకు లీగల్ నోటీసులు పంపారు. కేటీఆర్ కు లా,అడిమిని స్ట్రేటివ్ పరిజ్ఞానం లేదు. తెలంగాణ లో వివిధ ప్రాంతాల్లో వార్ రూమ్ లు ఏర్పాటు చేసి ట్యాపింగ్ చేశారని మీడియాలో కథనాలు వచ్చాయి, మీడియా లో వార్తలను చూసి విచారణ జరపమని డిజిపికి పిర్యాదు చేశాను. నా ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అనుమానం తో పిర్యాదు చేసిన. ఫామ్ హౌస్,గెస్ట్ హౌస్ లో కూర్చొని పరిపాలన చేశారని అర్థమవుతుంది. ఇప్పటికి అధికారులు సస్పెండ్ అయ్యారు. లీగల్ నోటీసులు పంపి బెదిరించాలని చూస్తుండని ఆరోపించారు. టాస్క్ పోర్క్ వాహనాలలో డబ్బులు చేరవేసినమని రిమాండ్ లో ఉన్న పోలీసు అధికారులు చెప్పారు. ఇందిరాగాంధీ ఆఫీషియల్ గా వాహనాలు వాడుకుందని, అలహాబాద్ కోర్ట్ డిస్క్వాలి పై చేసింది. దీని ప్రకారం బీఆర్ ఎస్ ఎమ్మెల్యే లు అందరూ అనర్హులు. రేవంత్ రెడ్డి 2500 కోట్లు ఢిల్లీకి కప్పం కట్టారని అన్న మాటలకు మేము నీకు లీగల్ నోటీసులు ఇవ్వాలి. బీజేపీ ఎమ్మెల్యే శుభకార్యానికి కార్డు ఇవ్వడానికి వెళితే తప్పుడు ప్రచారం చేశారు. నాయకుల పై కుట్రలు కుతంత్రాలు చేసే కుటుంబం. మునుగులోడు బై పోల్ లో సర్వే ఎజెంట్లను కిడ్నాప్ చేశారు. వాళ్ళ ఎమ్మెల్యేల కదలికల పై ట్యాపింగ్ చెశారు, హై కోర్ట్ జడ్జిల ఫోన్లు కూడా ట్యాపింగ్ జరిగిందని మీడియా కథనాలలో వచ్చింది, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కే మీడియా సమక్షంలో ట్యాపింగ్ చేశామని చెప్పారు, వీడియో లు కూడా ప్రదర్శించారు. ట్యాపింగ్ తీవ్రవాదుల కదలికలపై నిఘా కోసం ట్యాప్ చేస్తారు,కానీ ప్రతిపక్ష నాయకుల ఫోన్ ట్యాపింగ్ చేయడం చరిత్రలో లేదు. ఫోన్ ట్యాపింగ్ లు అన్ని ప్రగతి భవన్ వేదికగా జరిగింది, గత ప్రభుత్వం లో ఉన్న అధికారులు ముఖ్యమంత్రి ఆదేశాల మేరకే ట్యాపింగ్ జరిగింది. డిజీపీ కి తెలియకుండా స్పెషల్ టీం ఏర్పాటు చేసి ట్యాపింగ్ చేశారని యన్నెం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

# తుక్కుగూడ సభను విజయవంతం చేయాలి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రేపు తుక్కుగూడలో జరిగే జన జాతర సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పిలుపునిచ్చారు. గురువారం సభ సక్సెస్ చేయాలని రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర అధ్యక్షుడు ,ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ , రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు,విష్ణు వర్ధన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ రంజిత్, మహేశ్వరం అసెంబ్లీ ప్రెసిడెంట్ దీక్షిత్, జిల్లా జనరల్ సెక్రటరీ అమీర్, ఇబ్రహీంపట్నం అసెంబ్లీ ప్రెసిడెంట్ నంద కిషోర్ ,ఎల్బీ నగర్ అసెంబ్లీ ప్రెసిడెంట్ వినీత్, రాష్ట్ర నాయకులు వినోద్ చారీ ఇతర ముఖ్యనాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బల్మూరి వెంకట్ మాట్లాడారు. తుక్కుగూడ లో జరిగే సభను విజయవంతం చేయాలి. నియోజకవర్గానికి ఎంత మంది రావలో ప్లాన్ చేసుకోండి. జాతీయ మేనిఫెస్టో మన దగ్గర విడుదల చేయడం హర్షణీయం. అసెంబ్లీ ఎన్నికల్లో ఎంతో కష్టపడి పని చేసింది. పార్టీ అధికారంలోకి రావడం లో ఎంతో కీలక పాత్ర పోషించాము. పార్లిమెంట్ ఎన్నికలో కీలక పాత్ర పోషించాలి. సభలో రీపప్రెంటేషన్ కనిపించాలి. ప్రతి కార్యకర్త చేతిలో జెండా ఉండాలి. కష్టానికి తగిన ప్రతిఫలం ఉంటుంది. ప్రతిపక్షం లో ఉన్నవుడు చేసిన పోరాటాలు ,అధికారం లో వచ్చాక చేసిన పనులు గుర్తు చేసి విధంగా సోషల్ మీడియా లో పోస్ట్ లు పెట్టాలి. పార్లమెంట్ ఎన్నికలో ఎక్కువ సీట్లు లు గెలిచే విదంగా పని చేయాలి. నేను ఎప్పటికి మీకు అండగా ఉంటానని బల్మూరి వెంకట్ స్పష్టం చేశారు.

# ఈటల గెలుపు ఖాయం

### తెలంగాణ ఆరె కటిక సేవా సమితి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బీసీ నేత బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్ గెలుపు ఖాయమని తెలంగాణ అరె కటిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్యాన్కర్ ఈశ్వర్ చౌదరి ధీమా వ్యక్తం చేశారు. గురువారం మల్కాజిగిరి పార్లమెంట్ పరిధి ఆరె కటికల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో 18వేల మంది ఆరె కటిక సామాజిక వర్గం ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈటల రాజేందర్ బీసీ బిడ్డ అని ఆయన గెలుపు కోసం బీసీలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. ఈటల రాజేందర్ ఏ పదవిలో ఉన్నా..ఆ పదవికి వన్నె తెచ్చారని, బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలబడే ఈటల రాజేందర్ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఈశ్వర్ చౌదరి పిలుపునిచ్చారు.



# రాక్షస పాలనలోనూ ధైర్యంగా మీ వద్దకు వచ్చా

● ఏపీలో అరాచక పాలన సాగుతోంది
● మీరున్నారన్న నమ్మకమే కారణం
● కడప పట్టణంలో చెంద్రాయుడు కుటుంబానికి పరామర్శ

కడప నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి జిల్లా పర్యటన కొనసాగుతోంది. మండుటెండను కూడా లెక్క చేయకుండా భువనేశ్వరిని కలిసేందుకు భారీగా టీడీపీ కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు రాత్రింబవళ్లు కష్టపడ్డారన్నారు. వైసీపీ రాక్షసపాలనలో టీడీపీ కార్యకర్తలను చంపడం, హింసించడం, ఇబ్బందులు పెట్టడం అలవాటుగా మారిందని విమర్శించారు. వైసీపీ చేసే ప్రతీ తప్పును చంద్రబాబుపై నెట్టేస్తున్నారని మండిపడ్డారు. గంజాయి, ఇసుక, భూకబ్జాలు, కల్తీ మద్యం మాఫియా ముఠాలలో ఏపీని వైసీపీ ముందు వరుసలో నిలబెట్టిందని భువనేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా గురువారం ఉదయం జిల్లాకు చేరుకున్న భువనేశ్వరి ముందుగా నగరంలోని 44 డివిజన్ చమ్మమియాపేటకు చేరుకున్నారు. ఈ సందర్భంగా చెంద్రాయుడు అనే భాదితుడి కుటుంబాన్ని పరామర్శించారు. చెంద్రాయుడు చిత్రపటానికి పూలమాలవేసి భువనేశ్వరి పరామర్శించారు. టీడీపీ అధినేత చంద్రబాబు అర్ధాంగి నారా భువనేశ్వరి కడప జిల్లాలో నిజం గెలవాలి యాత్ర చేపట్టారు. చంద్రబాబు అరెస్ట్ సమయంలో మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శిస్తూ ముందుకు సాగుతున్నారు. గురువారం కడప పట్టణంలోని 44వ వార్డులో వరద చెంద్రాయుడు అనే కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించారు.

# టిప్పర్ డ్రైవర్‌కి టికెట్ ఇస్తే తప్పేంటి?

● ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ● వాహన మిత్ర ద్వారా ఇప్పటివరకు రూ.1296 కోట్లు
● తిరుపతి జిల్లా చిన్నసింగమలలో లారీ, ఆటో డ్రైవర్లతో సీఎం జగన్ ముఖాముఖి



తిరుపతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : చంద్రబాబు కారణంగానే వృద్ధులు పింఛన్ కోసం ఎండలో నిలబడాల్సి వచ్చిందని, వలంటీర్లపై నిమ్మగడ్డతో ఫిర్యాదు చేయించింది టీడీపీనేనని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా చిన్నసింగమలలో లారీ, ఆటో డ్రైవర్లతో సీఎం జగన్ ముఖాముఖి నిర్వహించారు. టిప్పర్ డ్రైవర్కు సీటు ఇచ్చానని చంద్రబాబు అవహేళన చేశారు. టిప్పర్ డ్రైవర్ను చట్ట సభలో కూర్చోబెట్టేందుకే ఎమ్మెల్యేగా నిలబెడుతున్నా. ఒక టిప్పర్ డ్రైవర్కు టికెట్ ఇస్తే తప్పేంటి?. ఏం తప్పు చేశానని టీడీపీ నన్ను అవహేళన చేస్తోందని సీఎం జగన్ నిలదీశారు. వీరాంజనేయులు (శింగనమల నియోజకవర్గం వైఎస్సార్సీపీ అభ్యర్థి) ఎంఏ ఎకనామిక్స్ చదివాడు. చంద్రబాబు హయాంలో ఉద్యోగం రాకున్నా వీరాంజనేయులు బాధపడలేదు. ఉపాధి కోసం వీరాంజనేయులు టిప్పర్ డ్రైవర్గా పని చేస్తున్నాడు. టీడీపీలో కోట్ల రూపాయలు ఉన్నవారికే చంద్రబాబు సీట్లు ఇస్తున్నారని సీఎం జగన్ ప్రస్తావించారు. గత ఐదేళ్లుగా ఆటో, ట్యాక్సీ, టిప్పర్ డ్రైవర్లకు అండగా ఉంటున్నాం. ఏడాది రూ.10వేల చొప్పున ఈ ఐదేళ్లలో రూ. 50 వేలు సాయంగా ఇచ్చాం. వాహన మిత్ర ద్వారా ఇప్పటివరకు రూ.1296 కోట్లు ఇచ్చామని సీఎం జగన్ తెలిపారు.

**నేను అడుగుతున్నా.. ఇదే చంద్రబాబును :** అవునయ్యా జగన్ టిప్పర్ డ్రైవర్ కే సీటు ఇచ్చాడు. నువ్వు అవహేళన చేసేందుకు ఏం తప్పు చేశాడయ్యా? జగన్ అని అడుగుతున్నాను. నిజంగా నువ్వు చేయలేని పని, నువ్వు కోట్లు కోట్లు డబ్బులున్న పెత్తందార్లకు టికెట్లు ఇచ్చావు. నేను ఒక సామాన్యుడికి, ఒక పేదవాడికి పార్టీ తరఫున నిలబెట్టించి టికెట్ ఇచ్చి గెలిపించే కార్యక్రమం నేను చేస్తున్నాను. సొంత ఆటోలు కొనుక్కుని, ఈరోజు ట్యాక్సీలు కొనుక్కుని నడిపేవారు ఎంత మందో తెలుసా? అక్షరాలా 3,93,655 మంది. తమ జీవితం మీద తామే కంట్రోల్ తీసుకుంటూ వేరే వాళ్ల మీద ఆధారపడకుండా చదువుకున్న వాళ్లే వీరంతా కూడా. కాస్తో కూస్తో పెట్టుబడి పెట్టేవాళ్లే వీళ్లంతా. వీళ్లంతా కూడా ముందుకు వచ్చి ఎవడో ఉద్యోగం ఇవ్వలేదనో, ఎవడో తోడుగా ఉండటం లేదనో భయపడకుండా తామంతట తామే సొంత ఆటో కొనుక్కుని, సొంత ట్యాక్సీ కొనుక్కుని తమ కుటుంబాలను పోషిస్తున్న వారు అక్షరాలా 3,93,655 మంది. మొట్ట మొదటి ప్రభుత్వం. ప్రతి సంవత్సరం కూడా ఫిట్ నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలంటే బండికి ఇన్సూరెన్స్ ఉండాలి. చిన్న చిన్న రిపేర్లు చేయించాలి. ఈ రెండూ చేపిస్తే తప్ప ఫిట్ నెస్ సర్టిఫికెట్ రాదు. ఫిట్ నెస్ సర్టిఫికెట్ రావాలి అంటే కనీసం అంటే రూ.10 వేలు ఇన్సూరెన్స్ కోసమని, రిపేర్ల కోసం అయినా గానీ ఖర్చు పెట్టి ఆ రూ.10 వేలు ముందే జమ చేసి, ఖర్చు పెట్టి అన్నీ చేస్తే తప్ప ఫిట్ నెస్ సర్టిఫికెట్ వచ్చే కార్యక్రమం జరగదన్నారు.



**ఈ దఫా టిప్పర్ డ్రైవర్లకూ :** మరి ఈ మాదిరిగా ఫిట్ నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలంటే ఆటో డ్రైవర్లకు, ట్యాక్సీ డ్రైవర్లకు ఇంకా కాస్తా కూస్తో ఒక అడుగు ముందుకు వేసి ఈసారి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సొంత టిప్పర్లు ఉన్న టిప్పర్ డ్రైవర్లను కూడా ఈ కేటగిరీలోకి తీసుకొస్తాం. వీళ్లందరికీ కూడా క్రమం తప్పకుండా మన ప్రభుత్వం ప్రతి సంవత్సరం వీళ్లకు తోడుగా, అండగా ఉందని చెబుతూ ఏకంగా 3,93,655 మందికి క్రమం తప్పకుండా ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం. ఈ 3,93,655 మందికి, వాళ్ల కుటుంబాలకు మంచి చేస్తూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వరుసగా ఆర్థిక ఆసరా అందిస్తున్నామన్నారు. వాహన మిత్ర అనే స్కీము తీసుకొచ్చి సొంత ట్యాక్సీ గానీ, సొంత ఆటో గానీ కొనుక్కుని తన జీవనం సాగిస్తున్న సొంతంగా చేసుకుంటున్న వాళ్లకు ఏకంగా ఈ 58 నెలల కాలంలో రూ.1.296 కోట్లు వాళ్ల చేతుల్లో పెట్టామన్నారు. స్వయం ఉపాధి రంగంలో వీళ్లంతట వీళ్లు స్వయం ఉపాధి పొందుతూ అడుగులు ముందుకు వేస్తున్నారు. ఎవరి మీదో ఆధారపడకుండా తమ కాళ్ల మీద తాము నిలబడుతూ తమ కుటుంబాన్ని తాము పోషించేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారన్నారు.

**వైసీపీలో చేరిన మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి :** ఎద్దల చెరువు వద్ద బస్సుయాత్రలో తెలుగుదేశం పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అనుచరులుతో ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన నేతలు, కార్యకర్తలనుద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడారు. ఇక్కడికి వచ్చిన అన్నదమ్ములందరికీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఆహ్వానం పలుకుతున్నా. అందరినీ కలిసే పరిస్థితి కష్టం అనేది ఆలోచన చేయమని కోరుతున్నా. ఎన్నికల ప్రచారం మధ్యలో ఉన్నాం కాబట్టి వెళ్లాల్సిన రూటు చాలా ఉంది. ప్రతి ఒక్కరినీ కలవలేకోయాం అని బాధపడవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. ఇక్కడికి వచ్చినందుకు మీ అందరికీ పేరు, పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు. 6వ తేదీన కావలిలో కావలి సిద్ధం సభ మీ దగ్గరే జరుగుతుంది. మీ అందరినీ అప్పుడు వీలైనంతవరకు ఆ రోజు కలిపించమని విష్ణుకు చెబుతున్నానన్నారు.

# తండ్రి కోసం తనయుల ప్రచారం

● అంపలాం పంచాయతీలో యువ నాయకుల ప్రచారం ● అడుగడుగునా జన నీరాజనాలు పట్టిన జనాలు ● ఓటు వేసి మళ్లీ గెలిపించాలని యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు పిలుపు



పోలాకి, సూర్య బ్యూరో ప్రతినిధి : అందరికీ అందుబాటులో ఉంటూ నీతి, నిజాయితీలకు మారుపేరు. మంచితనానికి నిలువెత్తు రూపమైన మీ అందరి అదరిభిమానాలు పొందిన నాన్న క్రిష్ణ దాస్‌ని ఫ్యాన్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి మళ్లీ గెలిపించాలని యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, ధర్మాన రామలింగం నాయుడు పిలుపునిచ్చారు. గురువారం అంపలాం పంచాయతీలో తన తండ్రి ధర్మాన కృష్ణదాస్ ను గెలిపించాలని కోరుతూ తనయులు ప్రచారం చేపట్టారు. జగనన్న సంక్షేమ పాలనకు మరోసారి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా పంచాయతీ గ్రామాల్లో యువ నాయకులకు అపూర్వ స్వాగతం పలికారు. మహిళలు, యువకులు అధిక సంఖ్యలో హాజరై జగనన్న ప్పాటలకు డాన్స్ లు చేసారు . ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, పార్టీ అధ్యక్షులు కణితి కృష్ణారావు, జేసి ఎస్ కన్వీనర్ కణితి సత్తిబాబు, వైస్ ఎంపీపీ తోట అప్పారావు, తాతారావు, మండల విభాగం అధ్యక్షుడు రెంటి కోట త్రినాధరావు,, సర్పంచ్ వ్యాపార జ్యోతి,ధర్మారావు , ఎంపీటీసీ కొమరవు సత్యవతి నారాయణమూర్తి, మండల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కల్లేపల్లి లక్ష్మణరావు తో పాటు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# అవనిగడ్డ అసెంబ్లీ జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధ ప్రసాద్



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : అవనిగడ్డ శాసన సభ స్థానం నుంచి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ పేరును పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఖరారు చేశారు. గురువారం పవన్ కళ్యాణ్ పార్టీ ముఖ్య నాయకులతో చర్చించారు. తదుపరి బుద్ధ ప్రసాద్ అభ్యర్థిత్వానికి ఆమోదం తెలిపారు. పాలకొండ అసెంబ్లీ స్థానానికి సంబంధించిన అభ్యర్థి పేరుపై రెండు రోజుల్లో నిర్ణయాన్ని ప్రకటిస్తారు. అభ్యర్థిగా ఎవరు ఉండాలనే అంశంపై అభిప్రాయ సేకరణ చేస్తూ పార్టీ నాయకులతో చర్చించారు.

## విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం
# ఆర్ట్స్ డీన్‌గా డాక్టర్ కనుమూరి సునీత



నెల్లూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : విక్రమ సింహపురి విశ్వవిద్యాలయ కళాశాలలోని సోషల్ వర్క్ విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె. సునీతని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జీ.ఎం సుందరవల్లి అనుమతితో ఆర్ట్స డీన్ గా నియమిస్తూ విక్రమ సింహపురి విశ్వ విద్యాలయ సచివులు డాక్టర్ పి. రామచంద్రరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై యూనివర్సిటీ ఆర్ట్స డీన్ గా డాక్టర్ కే సునీత విధులు నిర్వహించనున్నారని విశ్వవిద్యాలయం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించనున్న సునీతని విశ్వవిద్యాలయ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధన విద్యార్థులు ఆమెను అభినందించారు.

# అమరావతిలో పేదవారికి ఇళ్ళు ఇస్తాం



ఎన్టీఆర్ జిల్లా, సూర్య బ్యూరో ప్రతినిధి : ఎన్టీఆర్ జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు వైస్సార్సీపీ సెంట్రల్ నియోజకవర్గం వైస్సార్సీపీ అభ్యర్థి వెలంపల్లి శ్రీనివాసరావు గురువారం నియోజకవర్గంలో స్థానిక 27వ డివిజన్ గులాబీ తోట తదితర ప్రాంతాలలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కొండాయగుంట మల్లేశ్వరి, తదితరులతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న హయాంలో చేకూరిన లబ్దిని వివరిస్తూ కరపత్రం అందచేసి ఓట్లను అభ్యర్థించారు. డివిజన్ పర్యటనలో భాగంగా 27వ డివిజన్ పరిధిలో పర్యటించారు. వైస్సార్సీపీ హయాంలో డివిజన్ డివిజన్ అభివృద్ధి జరిగిందన్నారు. అందరికి అన్ని సంక్షేమ పథకాలు అందయని, ఈ ప్రాంత ప్రజలకు అమరావతి లో ఇల్లు ఇచ్చామని, అయితే చంద్రబాబు అక్కడ పేదవారు ఉండకూడదని అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఖచ్చితంగా అక్కడ ఇల్లు ఇచ్చి తీరుతామన్నారు. అమరావతి లో పేద ప్రజలకు ఖచ్చితంగా ఇల్లు కట్టి ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 27వ డివిజన్ సీనియర్ నాయకులు, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తాగునీటికి ఇబ్బంది రావద్దు

● తాగునీటి చెరువులకు 6న ప్రకాశం బ్యారేజి, 8న నాగార్జున సాగర్ నుండి నీరు విడుదల ● తాగునీటికై విడుదల చేసే నీరు ఇతర అవసరాలకు మళ్ళించకుండా గట్టి నిఘా పెట్టండి ● ట్యాంకుల ద్వారా నీటి సరఫరాను సక్రమంగా పర్యవేక్షించండి ● సిపిడబ్ల్యుఎస్ పథకాలన్నీ సమక్రమంగా పనిచేసేలా చూడండి ● ఉపాధి హామీ పనులు ఉదయం 10 లోపు పూర్తి చేయాలి ● ఉపాధిహామీ పనులకు వెళ్ళేవారు వెంట మంచినీటిని తీసుకువెళ్ళాలి ● రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : వేసవి తాగునీటి అవసరాల దృష్ట్యా సమ్మర్ స్టోరేజి ట్యాంకులను పూర్తిగా నీటితో నింపేందుకు ఈనెల 6వ తేదీన ప్రకాశం బ్యారేజి నుండి ఏలూరు కాలువ, బందరు కాలువ,రైవస్ కాలువల ద్వారా ఎన్టిఆర్, కృష్ణా, ఏలూరు జిల్లాలకు, బకింగ్ హాం కాలువ ద్వారా గుంటూరు, బాపట్ల జిల్లాలకు నీటిని విడుదల చేయడం జరుగుతుందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి చెప్పారు. నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ ద్వారా పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాలకు ఈనెల 8 నుండి 18వ తేదీ వరకూ 10 రోజుల పాటు నీటిని విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితులు, ఉపాధి హామీ పథకం పనులపై గురువారం వెలగపూడి సచివాలయంలో సంబంధిత శాఖల అధికారులతో సిఎస్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా వివిధ వివిధ తాగునీటి చెరువులను నింపేందుకు ప్రకాశం బ్యారేజి, నాగార్జున సాగర్ కుడి ప్రధాన కాలువ ద్వారా విడుదల చేసే నీటిని శివారు ప్రాంతాల వరకూ సమక్రంగా చేరి ఆయా సమ్మర్ స్టోరేజి ట్యాంకులను పూర్తిగా నీటితో నింపేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత జిల్లాల కలక్టర్లు,ఇతర అధికారులను సిఎస్ ఆదేశించారు. తాగునీటి చెరువులు నింపేందుకు కాలువల ద్వారా విడుదల చేసే నీటిని చేపల, రొయ్యల చెరువులు తదితర తాగునీటేతర అవసరకాలకై కాలువలపై ఇంజన్లు,మోటార్లు వేసి అక్రమంగా నీటిని మళ్ళించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి ఆయా జిల్లా కలక్టరలతో పాటు సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ఇందుకై కాలువల వెంబడి గట్టి నిఘాను ఏర్పాటు చేసి సకాలంలో చెరువులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి ఎద్దడి గల ఆవాసాలకు ట్యాంకులు ద్వారా మంచినీటిని సరఫరా చేసే విధానాన్ని కట్టుదిట్టంగా పర్యవేక్షించాలని ఆర్డబ్ల్యుఎస్ తదితర విభాగాల అధికారులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని సిపిడబ్ల్యుఎస్ పథకాలన్నీ సక్రమంగా పనిచేసే విధంగా చూడాలని చెప్పారు. గ్రామీణ,పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటికి ఇబ్బంది రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం అమలు తీరును సమీక్షిస్తూ ఎండ తీవ్రత దృష్ట్యా కూలీలెవరు వడదెబ్బకు లోను కాకుండా ఉండేలా ఉపాధి హామీ పనులను ఉదయం 10లోపు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు. పనులకు వచ్చే కూలీలు అందరూ వారివెంట సరిపడిన మేరకు తాగునీటిని వెంట తీసుకువెళ్ళాలని సూచించారు. ఉపాధి పనులు నిర్వహించే వర్కు సైట్లలో కూలీలకు తగిన నీడ ఉండేలా చూడడంతో పాటు అత్యవసర మెడికల కిట్లను ఇతర సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సిఎస్.జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరులు,పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశి భూషణ్ కుమార్ రాష్ట్రంలో ప్రస్తుతం తాగునీటి పరిస్థితులు, ఉపాధి హామీ పథకం పనులు జరుగుతున్న తీరును సిఎస్ కు వివరించారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ శాఖ కమీషనర్ కె.కన్నబాబు, ఆర్డబ్ల్యుఎస్ సిఇ గాయిత్రి, భూగర్భ జల వనరుల శాఖ డైరెక్టర్ జాన్ సత్యరాజ్ తదితర అధికారులు పాల్గొన్నారు. వర్చువల్ గా ఆర్థికశాఖ కార్యదర్శి డా.కెవివి సత్యనారాయణ, మున్సిపల్ పరిపాలన శాఖ కమీషనర్, డైరెక్టర్ శ్రీకేష్ బాలాజీరావు, జలవనరులు శాఖ ఇఎన్సి నారాయణ రెడ్డి పాల్గొన్నారు.

# మార్కెట్‌లోకి ఆయుర్వేద లిక్కర్



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : మద్యం ప్రియులకు శుభవార్త. మద్యం తాగితే ఆరోగ్యం పాడవుతుందని ఆందోళన పడాల్సిన అవసరం లేకుండా మార్కెట్ లోకి ఆయుర్వేద లిక్కర్ అందుబాటులోకి వచ్చింది. హైదరాబాద్ లో బయో లిక్కర్స్ అండ్ డిస్టలరీస్ సంస్థ ఆయుర్వేద మద్యాన్ని రూపొందించింది. ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ బి. శ్రీనివాస అమర్నాథ్ ఈలిక్కర్ ను సృష్టించారు. బయో విస్కీ, బ్రాందీ, వైల్డ్ ఫాక్స్, వోడ్కా ఉత్పత్తులు తెలంగాణ రాష్ట్రంలో విక్రయించనున్నట్లు సంస్థ తెలిపింది.

# వాలంటీర్ల వ్యవస్థను ఎవరూ ఏమీ చేయలేరు

● డబ్బులు లేవంటూ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు ● సచివాలయ వ్యవస్థ ఉపయోగం నేడు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లకు తెలిసివచ్చింది ● చంద్రబాబు చేసిన నిర్వాకం వల్ల పెన్షన్ల కోసం వృద్ధులు, వికలాంగులకు కష్టాలు ● ఐఏఎస్, ఐపిఎస్ అధికారుల్ని డీమోరల్ చేయడానికే పురందేశ్వరి ఈసికి ఫిర్యాదులు
● మీడియాతో వైయస్సార్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి



గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వాలంటీర్ వ్యవస్థపై చంద్రబాబు కుట్రపూరితంగా వ్యవహరించారని వైయస్ఆర్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించారు. సచివాలయ వ్యవస్థ ఉపయోగం నేడు చంద్రబాబు, పవన్ కల్యాణ్ లకు తెలిసివచ్చిందన్నారు. సీఎం జగన్ మానసపుత్రిక అయిన సచివాలయ వ్యవస్థ ఉద్యోగులతో పెన్సన్ ల పంపిణి చేయచ్చని నేడు వారే చెబుతున్నారు. జగన్ ఉద్యోగాలు ఇవ్వలేదని గత నాలుగేళ్ళుగా విమర్శలు గుప్పించిన వాళ్ళే 1.30 లక్షల మంది సచివాలయ ఉద్యోగులతో పెన్సన్ లు పంచవచ్చని అంటున్నారని సజ్జల మండిపడ్డారు. తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయంలో తనను కలిసిన మీడియా ప్రతినిధులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. వాలంటీర్ల ద్వారాపెన్సన్ పంపిణి జరగకపోవడం వల్ల కలుగుతున్న ఇబ్బందులు పై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఆ వ్యవస్థ ద్వారా సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందించారు. అవగాహన కల్పించారు. ప్రకృతి వైపరిత్యాలప్పుడుగాని,కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులలోగాని నేరుగా ప్రభుత్వానికి సమాచారం అందించేందుకు ఒక లింక్ ఫామ్ చేశారు.

ఉన్నతమైనదేకాక, శాశ్వతమైన పరిష్కారం ఇచ్చే వ్యవస్థ అది. దానిని నీచమైనగా చూవుతూ వైయస్సార్ సిపి కి మేలు చేసేదిగా ఆ వ్యవస్థను చూవుతూ వచ్చారు. వాలంటీర్లపై చంద్రబాబు కనుక ఫిర్యాదుచేస్తే ప్రజలు ఉమ్మేస్తారు...రాళ్ళేసి కొడతారని భావించి తన సన్నిహితుడు నిమ్మగడ్డ రమేష్ తో ఎన్నికల కమీషన్ కు ఫిర్యాదు చేయించారన్నారు. పెన్సన్ ల పంపిణి నుంచి వాలంటీర్లను తప్పించాలని లెటర్ పెట్టించిందే చంద్రబాబే అని అదే రీతిలో కోర్టులో వేయించారని వివరించారు. అసలు సిటిజన్స్ ఫర్ డెమక్రసీ అని సంస్థను పెట్టించిందే దీనికోసం అని ఆరోపించారు. వాలంటీర్లు అనే వారి బాధ్యత పెన్సన్ ల పంపిణి. ఇకపై ఆర్టిసి,రెవిన్యూ ఉద్యోగులు,మున్సిపల్ ఉద్యోగాలు ఏ పనిచేయకూడదు. వీరి ఆలోచన అలానే ఉంది. ఏదైనా పథకాల అందించినా ఎల్లోమీడియా బ్యాచ్ చర్యలతో పెన్షన్ల కోసం ఈరోజు వృద్ధులు, వికలాంగులకు కష్టాలు పడుతున్నారని చెప్పారు. ప్రజల్లో చంద్రబాబుపై వ్యతిరేకత మరింత పెరిగిపోయింది. చంద్రబాబు స్వార్థం తప్ప మరేమి చూసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో చంద్రబాబు స్వార్థం తప్ప మరేమీ చూసుకోలేదని, ఆ స్వార్థంతోనే ఏం చేస్తున్నారో ఆయనకే తెలియడం లేదన్నారు. వలంటీర్ల విషయంలో ఈసీ మీద ఒత్తిడి తీసుకొచ్చారు.

డబ్బులు లేవని ఇప్పుడు ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ప్రజలకు ఆ మాత్రం తెలియదా?. చంద్రబాబు తీరు చూసి ప్రజలకు ఒక్కసారిగా జన్మభూమి కమిటీల అరాచకాలు గుర్తుకు వచ్చాయి. ప్రజలలో చంద్రబాబుపై తిరుగుబాటు వస్తోంది. ప్రజలు శాపాలు పెడుతున్నారు. తిరిగి చంద్రబాబు వాలంటీర్ల ద్వారా మేం వస్తే 4 వేలు ఇస్తామని చెబుతున్నారు. ఓ వైపు వాలంటీర్లను తిడుతూనే వాళ్ళు వద్దని అంటూనే వారిని కొనసాగిస్తామని చెప్పడం దుర్మార్గం. సమాజంలో ఉండటానికి అర్హత లేని వ్యక్తిగా గుర్తింపు పొందిన చంద్రబాబు అవసాన దశలో ఉన్న టిడిపి అధ్యక్షుడుగా ఉండటం మన దౌర్భాగ్యం అన్నారు.

# పశ్చిమలో పెత్తందారులకు చోటులేదు

● ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై మీ పెత్తనం కుదరదు
● డబ్బులతో ప్రజల మనసులను గెలవలేరు
● టీడీపీ నేతలపై వైసీపీ అభ్యర్థి ఆసిఫ్ ఫైర్



విజయవాడ, సూర్య బ్యూరో ప్రతినిధి : తమపై పెత్తందారుల పెత్తనాన్ని విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు అంగీకరించబోరని వైసీపీ పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి షేక్ ఆసిఫ్ చెప్పారు. ఇక్కడ కులమతాలకు అతీతంగా అన్ని మతాలు, కులాల ప్రజలు కలిసిమెలిసి అన్నాదమ్ములుగా జీవిస్తున్నారని, పెత్తందారులకు చోటు లేదని స్పష్టంచేశారు. ఒకవేళ డబ్బు మూటలతో వచ్చి నమ్మకంగా నటించి ఓట్లు పొంది, తర్వాత పెత్తనం చేయవచ్చని చూసినా కుదరదని, ఇక్కడ ప్రజలు చైతన్యవంతులని చెప్పారు. స్థానిక 47వ డివిజన్లో గురువారం ఆసిఫ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చిన తాగునీరు వంటి కొన్ని సమస్యలపై అధికారులతో అక్కడి నుంచే మాట్లాడి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ పాలనలో ప్రభుత్వ యంత్రాంగాన్ని ప్రతి పేదవాడి గడప వద్దకు నడిపంచారని, ఏ సమస్య ఉన్నా తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఇంకా ఏమైనా మిగిలిపోయిన సమస్యలు ఉంటే తాము గడపగడపకు వెళ్లి తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. కనీసం ఇక్కడ వీధులు, ప్రజలు, సమస్యలు ఏమీ తెలియని సుజనా చౌదరికి బీజేపీ సీటు ఇవ్వడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబు చేసిన కుట్రలో భాగంగానే పశ్చిమ నియోజకవర్గానికి ఇవాళ ఒక పెత్తందారు డబ్బు మూటలతో వచ్చి నియోజక వర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల ఆత్మగౌరవంతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ వంటి మతోన్మాద పార్టీకి, దానికి వంతపాడుతున్న టీడీపీ, జనసేనలకు ఇక్కడ స్థానం లేదన్నారు.

# ఏపీలో కలెక్టర్లు, ఎస్పీల బదిలీలు

● కొత్త నియామకాలు చేపట్టిన ఈసీ
● ఏపీలో ముగ్గురు ఐఏఎస్‌లకు, ఆరుగురు ఐపీఎస్‌లకు స్థానచలనం ● కృష్ణా, అనంతపురం, తిరుపతి జిల్లాల కలెక్టర్ల బదిలీ ● పల్నాడు, ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు, అనంతపురం జిల్లా ఎస్పీల బదిలీ ● గుంటూరు రేంజి ఐజీ పాలరాజుకు స్థానచలనం ● కొత్త కలెక్టర్లను, ఎస్పీలను, ఐజీని నియమిస్తూ ఈసీ ఉత్తర్వులు

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ఏపీలో ఎన్నికల నేపథ్యంలో ఇటీవల పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల్ని ఎన్నికల సంఘం బదిలీ చేసింది. తాజాగా బదిలీ చేసిన స్థానాల్లో కొత్త నియామకాలు చేపట్టింది. ఈ మేరకు ఎన్నికల సంఘం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా నియమితులైన అధికారులు రాత్ర 8గంటల్లోగా ఛార్జ్ తీసుకోవాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. బదిలీ చేసిన స్థానాల్లో ఈసీ తాజా నియామకాలు చేపట్టింది. తిరుపతి కలెక్టర్ గా ప్రవీణ్ కుమార్, అనంతపురం కలెక్టర్ గా వినోద్ కుమార్, కృష్ణా జిల్లా కలెక్టర్ గా డీకే బాలాజీలను నియమిస్తూ ఈసీ నేడు ఉత్తర్వులు జారీ చేసింది. గుంటూరు రేంజి ఐజీగా సర్వశ్రేష్ఠ త్రిపాఠీని నియమించింది. ఇక, నెల్లూరు ఎస్పీగా ఆరిఫ్ హాఫీజ్, ప్రకాశం ఎస్పీగా సుమిత్ సునీల్, అనంతపురం ఎస్పీగా అమిత్ బర్దార్, పల్నాడు ఎస్పీగా బిందు మాధవ్, చిత్తూరు ఎస్పీగా మణికంఠ చందోలును నియమించింది. ఏపీలో ఇటీవల ముగ్గురు ఐఏఎస్ అధికారులను, ఆరుగురు ఐపీఎస్ కేంద్ర ఎన్నికల సంఘం బదిలీ చేసిన సంగతి తెలిసిందే. తిరుపతి కలెక్టర్ లక్ష్మీషా, అనంతపురం కలెక్టర్ గౌతమి, కృష్ణా జిల్లా కలెక్టర్ రాజబాబులను ఈసీ బదిలీ చేసింది.



# మీ మాటలు వింటున్న వేరే చెవులున్నాయ్

## కంతలు వెదికి తొంగి చూసే జాడ్యం బలహీనతే పొరుగింటి ముచ్చట్లను రిక్కించి వినటం వారి నైజం



**పూట భోజనం లేకపోయినా బతుకచ్చమే కానీ సెల్ ఫోన్ చేతిలో లేకపోతే క్షణం గడవదు అయితే ఆ ఫోన్ మనిషి మనుగడకే ప్రమాదకరంగా మారింది . ట్యాపింగ్ ట్యాపింగ్ కొద్దిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో ఇదే అంశంపై చర్చ నడుస్తోంది. మన ఇంటి సంగతి అలా ఉంచి,పొరిగింటి పుల్లకూర రుచికోసం ఆరటపడటం మానవ నైజం.పొరుగింటి ముచ్చట్లు అంటే చెవులు రిక్కించి వినటం,వారి స్వవిషయంలో తలదూర్చటం,వారి పడక గదుల్లోకి కంతలు వెదికి తొంగి చూడటం అనే జాడ్యం మానవ బలహీనతే కాదు. ఒక మానసిక రోగం కూడా!**

ట్యాపింగ్ ట్యాపింగ్ కొద్దిరోజులుగా తెలంగాణ రాజకీయాల్లో ఇదే అంశంపై చర్చ నడుస్తోంది. కొద్ది కాలం క్రితం నాటి పాలకులు ఎమ్మెల్యేల ఎర కేసు విషయంలోనూ ట్యాపింగ్ కీలకంగా మారింది ఈ మధ్య తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సైతం తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారని అనుమానం వ్యక్తం చేయటం గమనార్హం నేపథ్యంలో అసలు ఫోన్ ట్యాపింగ్ అంటే ఏంటో తెలుసుకుందాం.

### ఫోన్ ట్యాపింగ్ అంటే

%అనుమతి లేకుండా మరొకరి సంభాషణ వినడం లేదా చదవటం వంటివి చేస్తే దానిని ఫోన్ ట్యాపింగ్ అంటారు. దీన్నే వైర్ ట్యాపింగ్ అని కూడా అంటారు. ఉదాహరణకు.. మీరు ఎవరితోనైనా ఫోన్లో మాట్లాడుతుంటే మూడో వ్యక్తి మీ ఇద్దరి సంభాషణను రికార్డ్ చేస్తే లేదా చదివినట్లయితే ట్యాపింగ్ చేయటం అని అంటారు ఒక రకంగా మన రహస్యాలను బహిర్గత పరచడం అన్న మాట ఫోన్ ట్యాపింగ్, వైర్ ట్యాపింగ్ అని కూడా పిలుస్తారు, ఈ వ్యవహారంలో పాల్గొన్న పార్టీల అనుమతి లేకుండా టెలిఫోన్ సంభాషణలను వినడం లేదా రికార్డ్ చేయడం ద్వారా రహస్యంగా పర్యవేక్షించడం.వంటి విధానాలు ఇది న్యాయస్థాన ఉత్తర్వుతో చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలు లేదా అనధికార వ్యక్తులు లేదా సంస్థల ద్వారా చట్టవిరుద్ధంగా చేయవచ్చు. ఫోన్ ట్యాపింగ్ అనేది గోప్యత మరియు పౌర హక్కుల గురించి ఆందోళన కలిగించే వివాదాస్పద మైన పద్ధతి. ఇది వివిధ అధికార పరిధిలో వివిధ చట్టాలు మరియు నిబంధనలకు లోబడి ఉంటుంది. రాష్ట్రాల పరిధిలో చూస్తే ఫోన్ ట్యాపింగ్ చేసే అధికారం పోలీసులకు ఉంటుంది. ఇక కేంద్రం పరిధిలో చూస్తే ఇంటెలిజెన్స్ బ్యూరో, సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ), ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), నార్కొటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్సీబీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (సీబీడీటీ), డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ), రీసెర్చ్ అండ్ అనాలసిస్ వింగ్ (ఆర్ఏడబ్ల్యూ), డైరెక్టరేట్ ఆఫ్ సిగ్నల్ ఇంటెలిజెన్స్, ఢిల్లీ పోలీస్ కమిషనరేట్ ఉన్నాయి.ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు సాధారణంగా ఫోన్ ట్యాపింగ్ చేసేందుకు మూడు నుంచి నాలుగు వర్క్ స్టేషన్లు, డెస్క్ టాప్ మానిటర్లు, హెడ్ ఫోన్లతో కూడిన ఒక గది ఉంటే చాలు. ఈ గది మొత్తాన్ని సీసీ టీవీ కెమెరా నిఘాలో ఉంచుతారు. మన దేశంలో చూస్తే ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885 ప్రకారం ఫోన్ ట్యాపింగ్ గురించి చెబుతుంది. ఈ చట్టంలోని సెక్షన్ 5(2) ప్రకారం దేశ సార్వభౌమత్వం, సమగ్రత, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాశ్రేయస్సు వంటి అంశాల్లో రాష్ట్రాలు లేదా కేంద్ర ప్రభుత్వం ట్యాపింగ్ చేసే వీలు ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం చాలా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర హోంశాఖ కీలక పాత్ర పోషిస్తోంది. దీనికి పెద్ద ప్రక్రియే ఉంటుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000లోని సెక్షన్ 69 కూడా ట్యాపింగ్ కు సంబంధించి పలు అంశాలను చెబుతోంది. ఇక కాల్స్‌ను రికార్డు చేయడానికి లేదా ఇంటర్‌సెప్ట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వ విషయంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం విషయంలో రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి అనుమతి తప్పనిసరి.ప్రైవేటు వ్యక్తులు, ప్రైవేటు సంస్థలు కూడా ప్రత్యేక సాఫ్ట్ వేర్లు రూపొందించి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడే అవకాశం ఉంటుంది. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 26 (బి) ప్రకారం ఫోన్ ట్యాపింగ్‌కు గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష విధిస్తారు. ఇలా చేస్తే పౌరుడి గోప్యత హక్కును ఉల్లంఘించటం కిందకు వస్తుంది.



### సెల్ టవర్లు ఎక్కువైతే ట్యాంపరింగ్ పరికరం అవసరం?



ఇటీవల కాలంలో సెల్ టవర్లు ఎక్కువైన దృష్ట్యా టవర్ మీద కూడా ట్యాపింగ్ పరికరాన్ని ఏర్పాటు చేసి కాల్స్ ను ట్యాపింగ్ చేసే వెసులుబాటు ఉంది. దీని ద్వారా ఆ టవర్ ప్రాంతంలో ఉన్న అన్ని నెంబర్లనూ ట్యాప్ చేసే అవకాశం ఉంటుంది గరిష్టంగా ఒక ఫోన్ ను మూడు నెలల పాటు అదే పనిగా టాపింగ్ చెయ్యచ్చు అయితే ఈ ట్యాపింగ్ తో జరుగుతున్నా నష్టాన్ని అవమానాల్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల్ని అమల్లోకి తెచ్చింది.దేశ భద్రతను దృష్టిలో పెట్టుకుని, కేంద్ర ప్రభుత్వం ప్రతి నెలా దాదాపుగా 9 వేల ఫోన్ల ట్యాపింగ్ కు గురి అవుతున్నాయని నివేదిక పేర్కొన్నది. గరిష్టంగా ఒక ఫోన్ ను మూడు నెలల పాటు ట్యాప్ చేయవచ్చు ఫిక్స్డ్-లైన్ ఫోన్ల యుగంలో, మెకానికల్ ఎక్స్ఛేంజీలు కాల్ నుండి ఆడియో సిగ్నల్ను రూట్ చేయడానికి సర్క్యూట్లను అనుసంధానిస్తారు. ఎక్సేంజ్ లు డిజిటల్ గా మారినప్పుడు, ట్యాపింగ్ కంప్యూటర్ ద్వారా చేయబడింది. నేడు, చాలా సంభాషణలు మొబైల్ ఫోన్ల ద్వారా జరిగినప్పుడు, అధికారులు సర్వీస్ ప్రొవైడర్ కు ఒక అభ్యర్థన చేస్తారు, ఇది ఇచ్చిన నంబర్లో సంభాషణలను రికార్డ్ చేయడానికి అనుసంధానించబడిన కంప్యూటర్ ద్వారా రియల్ టైమ్లో వాటిని అందించడానికి వ్యవస్థ ఉంటుంది.అతి తీవ్ర మైన ఉగ్రవాదులు, మిలిటెంట్లు విషయంలో అయితే ప్రతి రెండు నెలలకొకసారి ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది. ఉగ్రవాదులు, మిలిటెంట్లు విషయంలో అనుమతి తీసుకోకుండానే 72 గంటల పాటు నిఘా సంస్థలు ఒక ఫోన్ ను ట్యాప్ చేయవచ్చు. ఆ తర్వాత ప్రభుత్వం అనుమతి నిరాకరిస్తే, 48 గంటల్లో ఆ ఫోన్ సంభాషణలను ధ్వంసం చేయాల్సి ఉంటుంది. ట్యాప్ చేయాల్సిన నంబర్ ను టాపింగ్ లేక హ్యాకింగ్ మిషన్లోకి ఫీడ్ చేస్తారు. వాళ్లకు ఎప్పుడు కాల్ వచ్చినా, కాల్ వెళ్లినా వెంటనే అది వెంటనే తద్వారా పార్థి సమ్భసన విపులంగ రికార్డయిపోతుంది, ఈ చట్ట విరుద్ధమైం చర్యకు ఇన్వెస్టిగేషన్ లో నిర్దోషిగా తేలితే జ్ చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందే ఈ లాంటి విశ్యాల్ని ట్టబద్ధంగా చేయాలంటే అన్ని చట్ట ప్రకారం పరికరాలు సమకూర్చుకోవాలి. కానీ, కానీ చట్టవ్యతిరేకంగా ఇలాంటి చేయాలంటే అన్ని పరికరాలు, యంత్ర సామాగ్రి విధిగా సమకూర్చుకోవాలి.



### ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 ప్రకారం

భారతదేశంలో ఫోన్ ట్యాపింగ్ ను నియంత్రించే చట్టపరమైన నిబంధనలు రాజ్యాంగం ప్రకారం, జాబితా 1 లోని ఎంట్రీ 31 (ఆర్టికల్ 246) పోస్ట్ లు, టెలిగ్రాఫ్ లు మరియు ఇతర కమ్యూనికేషన్ రూపాలపై చట్టాలను నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వానికి అధికారం ఉంది . ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యాక్ట్ 2000 ప్రకారం ఫోన్ ట్యాపింగ్ జరుగుట నిషేధం . టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 5 ప్రకారం ప్రజారోగ్యం, పబ్లిక్ ఎమర్జెన్సీ అనే రెండు కారణాలతో ప్రభుత్వం చట్టబద్ధంగా అడ్డుకోవడం లేదా ట్యాపింగ్ చేయడం, గోప్యతకు సహేతుకమైన పరిమితి విధించడం చట్టపరమైన చర్య . ఇంకా, సబ్ క్లాజ్ 2 ప్రకారం ఇది ఒక క్రిమినల్ చర్య . మీ ఫోన్ ట్యాప్ అయ్యే ప్రమాదాన్ని తగ్గించడానికి కొన్ని మార్గాలు మీ ఫోన్ ను అప్ డేట్ చేసుకోండి ఆధునిక ఫోన్లు ట్యాప్ లు, గూఢచర్యం వైరస్ ల నుండి మిమ్మల్ని రక్షించడంలో సహాయపడే అనేక అంతర్నిర్మిత భద్రతా ఎంపికలను వాడుకోవాలి. సురక్షితమైన కమ్యూనికేషన్ యాప్లను ఉపయోగించండి కాల్ ఫార్వార్డింగ్ను నిలిపివేయండి%ా% మీరు ఆన్లైన్లో ఉన్నప్పుడు విపిఎన్ ఉపయోగించండి ఉపయోగించని, కాలం చెల్లిన లేదా అనుమానాస్పద అనువర్తనాలను తొలగించండి. ఫోన్ వాడే సమయాలు అతిగా ఉపయోగించడాలు అన్ని విషయాలు ఆన్ లైన్ లో అప్డేట్ చేయడాలు వ్యక్తిగత గోప్యనికి హానికరము అను బాధితుల మాట%ా%సురక్షిత మైన కమ్యూనికేషన్ వ్యవస్థ మన చేతుల్లోనే ఉందన్నది నిజం.

### పెగాసెస్‌తో నిఘా




పెగాసెస్ అనే ఇజ్రాయేల్ స్పైవేర్‌తో భారత్‌లోని మానవ హక్కుల కార్యకర్తలు, జర్నలిస్టులపై నిఘా పెటారని ఆరోపణలు వచ్చాయి. ఇదే విషయంలో ప్రస్తుతం ఉన్న ఏపీ సర్కార్ విచారణ కూడా జరుపుతోంది. ప్రభుత్వంలో ఉన్నప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ పెగాసెస్‌ను ఉపయోగించిందనే ఆరోపణలు ఉన్నాయి. మన దేశంలో సీబీఐ, రా, ఐబీ, ఈడీ, జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థ, డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, ఆదాయపన్ను విభాగం, రాష్ట్ర పోలీసు విభాగం అధికారులు మాత్రమే వీటి ద్వారా ట్యాపింగ్ చేయడానికి అధికారాన్ని కలిగి ఉన్నారు అయితే అధికారం లో ఉన్న పార్టీలు ప్రతిపక్షాల ఫోన్ లు టాప్ చేయడమనేది అధికార దుర్వినియోగమే అంతే కాకుకుండా వ్యక్తిగత భద్రత డొల్లే అని అనుభవజ్ఞుల మాట

### తెలంగాణలో

ఇప్పుడు తెలంగాణలో నిన్న మొన్నటి వరకు బీఆర్ఎస్ ప్రభుత్వం ఇజ్రాయేల్ నుండి ఈ సాఫ్ట్ వేర్ ను కేంద్ర ప్రభుత్వం అనుమతి లేకుండానే తెచ్చిందనీ, చట్టవిరుద్ధంగా గత 5-6 ఏళ్ళుగా పోలీసుల ద్వారా రాష్ట్రంలో దానిని ఉపయోగించదని ఆరోపణలు వచ్చాయి.ఈ ఫోన్ల ట్యాపింగ్ ల ద్వారా విపక్ష నేతలపై నిఘా పెట్టినట్లు తెలుస్తుంది, సినిమా,బిజినెస్, గ్రేడ్ వన్ కాంట్రాక్టర్లు మొదలకు ప్రముఖ వ్యక్తుల సంభాషణలను రికార్డ్ చేసి, వారిని బెధిరించి అక్రమంగా వేలకోట్లు సంపాధించారనే అనేక అభియోగాలు ఉన్నాయి.చివరకు పోలీసుల ఉన్నత అధికారులతో పాటు స్వపక్ష నేతల ఫోన్లను కూడా ట్యాపింగ్ చేశారని ఇప్పుడు కాంగ్రేస్ ప్రభుత్వం చెబుతుంది. ఈ కేసుల్లో కొందరు ఉన్నత పోలీస్ అధికారులకు ప్రమేయం కూడా ఉందని ప్రభుత్వం తేల్చింది.ఇప్పటికే ఆనాటి ప్రభుత్వంలో పనిచేసిన ఉన్నత పోలీస్ అధికారులను అరెస్ట్ చేసి సమాచారం రాబడుతుంది.ఇందులో ఎంతమేరకు నిజముందో భవిష్యత్తులో కోర్టులు తేల్చాల్సివుంది. మన పొరుగు తెలుగు రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో కూడా గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు పై ఇదే ఆరోపణలను ప్రతిపక్ష నాయకుని హోదాలో జగన్ చేశాడు. ఇప్పుడు చరిత్ర తిరగబడింది. ఏది ఏమైనాప్రజా శ్రేయస్సు కోసం, దేశ రక్షణ కోసం వినియోగించాల్సిన సాంకేతిక విజ్ఞాన సాధనాలు రాజకీయ నేతల స్వార్ధ ప్రయోజనాలకు చట్టవిరుద్ధంగా పాల్పడటం శోచనీయం. ఇది వ్యక్తిగత,కుటుంబ,సామాజిక జీవితంలోకి ప్రవేశించి గోప్యతను,మానవ సంబంధాలను దెబ్బతీసే అధికారం చట్టపరంగా,నైతికంగా కూడా సరైనది కాదు.వీరికి తగినవిధంగా కఠిన శిక్షలు పడటమే న్యాయం.ధర్మం కూడా.


**డా.కోలాహలం రామ్ కిశోర్,**
**9849328496**






# ఓటమి బాధలు.. గాయాల బెడదలు

వైజాగ్లో కోల్కతా నైట్ రైడర్స్ పరుగులతో మోత మోగించింది. ఢిల్లీ క్యాపిటల్స్ బౌలర్లను ఒక ఆట ఆడుకున్నారు. బుధవారం ఢిల్లీతో జరిగిన మ్యాచ్లో కోల్కతా 106 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ సీజన్లో ఆడిన మూడు మ్యాచ్లో గెలిచి పాయింట్స్ టేబుల్లో టాప్లో నిలిచింది. మ్యాచ్ విజయం సాధించిన తర్వాత కేకేఆర్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ మాట్లాడుతూ పేసర్ హర్షిత్ రాణా మైదానాన్ని ఎందుకు వీడాడో తెలీదని అన్నాడు. భుజాన్ని పట్టుకుని నొప్పితో బయటకు వెళ్లాడని అన్నాడు. డ్రెస్సింగ్ రూమ్ కి వెళ్లినతర్వాత గానీ విషయం తెలీదని అన్నాడు. ముంబై ఇండియన్స్ హ్యాట్రిక్ పరాజయం తర్వాత ప్లేయర్లు అందరూ డ్రెస్సింగ్ రూమ్ కి చేరిపోతే హార్దిక్ పాండ్యా మాత్రం ఒక్కడు ఒంటరిగా స్టేడియంలోనే ఉండిపోయాడు. మూడు మ్యాచ్ ల వరకు ఎంతో ఉత్సాహంగా వచ్చిన పాండ్యాకు ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని అతను ఊహించలేదు. ఇన్నాళ్లూ స్టేడియంలోకి వచ్చే అభిమానులు హార్దిక్ ను చూసి అభినందించేవారు, సపోర్ట్ చేసేవారు. ఆ ఉత్సాహంతో రెచ్చిపోయి ఆడేవాడు. కానీ ఇప్పుడలా కాదు. రోహిత్ అభిమానులు అందరూ గేలి చేయడంతో తను మానసికంగా కుంగిపోతున్నాడు. దీనికి జట్టు యాజమాన్యం గానీ, అటు రోహిత్ శర్మ గానీ ఎవరూ ముందుకు రావడం లేదు.



# గిల్ విధ్వంసం

**▪ తెవాటియా మెరుపులు ▪ పంజాబ్ ముందు భారీ లక్ష్యం**

**కెప్టెన్ శుభ్మన్ గిల్ విధ్వంసానికి తోడు రాహుల్ తెవాటియా, సాయి సుదర్శన్ మెరుపు ఇన్నింగ్సతో చెలరేగడంతో పంజాబ్ కింగ్స్ ముందు గుజరాత్ టైటాన్స్ 200 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. కెప్టెన్ ఇన్నింగ్స్తో చెలరేగిన గిల్(89) అజేయ హాఫ్ సెంచరీతో గుజరాత్ భారీ స్కోర్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు.**



అహ్మదాబాద్: కెప్టెన్ శుభ్మన్ గిల్ ( ) విధ్వంసానికి తోడు రాహుల్ తెవాటియా( ), సాయి సుదర్శన్ మెరుపు ఇన్నింగ్సతో చెలరేగడంతో పంజాబ్ కింగ్స్ ముందు గుజరాత్ టైటాన్స్ 200 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. కెప్టెన్ ఇన్నింగ్స్తో చెలరేగిన గిల్(89) అజేయ హాఫ్ సెంచరీతో గుజరాత్ భారీ స్కోర్ సాధించడంలో కీలకపాత్ర పోషించాడు. చివర్లో క్రీజులోకి వచ్చిన రాహుల్ తెవాటియా తన మార్కు ఫినిషింగ్ ఇచ్చాడు. మెరుపు ఇన్నింగ్స్తో చెలరేగాడు. పంజాబ్ బౌలర్లలో రబాడ 2 వికెట్లు పడగొట్టాడు. టాస్ ఓడి బ్యాటింగ్కు దిగిన గుజరాత్ టైటాన్స్ 29 పరుగుల వద్ద వృద్ధిమాన్ సాహా(11) వికెట్ కోల్పోయింది. రబాడ బౌలింగ్లో ధావన్కు క్యాచ్ ఇచ్చి సాహా ఔటయ్యాడు. హర్ప్రీత్ బ్రార్ వేసిన మొదటి ఓవర్లోనే గిల్ ఓ సిక్సర్ బాదాడు. దీంతో ఈ ఐపీఎల్ సీజన్లో 300 సిక్సులు పూర్తయ్యాయి. అనంతరం కేన్ విలియమ్సన్తో కలిసి కెప్టెన్ గిల్ మూడో వికెట్కు 40 పరుగులు జోడించాడు. 9వ ఓవర్లో విలియమ్సన్(26)ను ఔట్ చేసిన ఈ భాగస్వామ్యాన్ని హర్ప్రీత్ బ్రార్ విడదీశాడు. అనంతరం సాయి సుదర్శన్తో కలిసి గిల్ మూడో వికెట్కు 53 పరుగులు జోడించాడు.

ఈ క్రమంలో గుజరాత్ స్కోర్ 100 పరుగులు దాటింది. ధాటిగా ఆడిన సుదర్శన్ 6 ఫోర్లతో 19 బంతుల్లో 33 పరుగులు చేశాడు. 14వ ఓవర్లో సాయి సుదర్శన్(33)ను ఔట్ చేసి ఈ భాగస్వామ్యాన్ని పేసర్ హర్షల్ పటేల్ విడదీశాడు. దీంతో 122 పరుగులకు గుజరాత్ 3 వికెట్లు కోల్పోయింది. అనంతరం విజయశంకర్తో కలిసి ఇన్నింగ్స్ను ముందుకు తీసుకెళ్లిన గిల్ 31 బంతుల్లో హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ఐపీఎల్ లో గిల్ కు ఇది 19వ హాఫ్ సెంచరీ. 15 ఓవర్లు ముగిసే సమయానికి గుజరాత్ స్కోర్ 134/3గా ఉంది. హాఫ్ సెంచరీ అనంతరం గిల్ మరింత చెలరేగాడు. ఈ క్రమంలో జట్టు స్కోర్ 150 పరుగులు దాటింది. మరోసారి చెలరేగిన రబాడ 18వ ఓవర్లో విజయ్ శంకర్(8)ను పెవిలియన్ చేర్చాడు. దీంతో 164 పరుగులకు గుజరాత్ 4 వికెట్లు కోల్పోయింది. హర్షల్ పటేల్ వేసిన 19వ ఓవర్లో 20 పరుగులొచ్చాయి. అర్ష్దీప్ సింగ్ వేసిన చివరి ఓవర్లో 13 పరుగులొచ్చాయి. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో గుజరాత్ టైటాన్స్ జట్టు 4 వికెట్ల నష్టానికి 199 పరుగులు చేసింది. 6 ఫోర్లు, 4 సిక్సులతో 48 బంతుల్లో 89 పరుగులు చేసిన గిల్.. 3 ఫోర్లు, ఒక సిక్స్తో 8 బంతుల్లోనే 23 పరుగులు చేసిన రాహుల్ తెవాటియా నాటౌట్గా నిలిచారు. వీరిద్దరు కలిసి నాలుగో వికెట్కు అజేయంగా 14 బంతుల్లోనే 35 పరుగులు జోడించారు. చివరి 5 ఓవర్లలో గుజరాత్ కు 65 పరుగులొచ్చాయి. పంజాబ్ బౌలర్లలో రబాడ 2, హర్ప్రీత్ బ్రార్, హర్షల్ పటేల్ తలో వికెట్ తీశారు.





# ముస్తాఫిజుర్ రెహ్మాన్ దూరం

**సన్రైజర్స్ హైదరాబాద్తో తలపడే సీఎస్కే తుది జట్టు ఇదే**

ఐపీఎల్ 2024 సీజన్లో తొలి ఓటమిని ఎదుర్కొన్న చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్కే) మరో ఆసక్తికరపోరుకు సిద్దమైంది. శుక్రవారం ఉప్పల్ వేదికగా సన్రైజర్స్ హైదరాబాద్తో జరగనున్న మ్యాచ్లో సీఎస్కే విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. ఈ సీజన్ను గెలువుతో ప్రారంభించిన చెన్నై.. అదే జోరులో గుజరాత్ టైటాన్స్ను ఓడించింది. హోమ్ గ్రౌండ్లో చెలరేగిన సీఎస్కే.. వైజాగ్ వేదికగా ఢిల్లీ క్యాపిటల్స్తో జరిగిన మ్యాచ్లో మాత్రం ఓటమిపాలైంది. ఈ క్రమంలోనే హైదరాబాద్ వేదికగా జరిగే మ్యాచ్లో విజయం సాధించి మళ్లీ గెలువు బాట పట్టాలని భావిస్తోంది.

ఆల్టైమ్ రికార్డ్ నమోదు చేసినా... మరోవైపు కోల్కతా వేదికగా కేకేఆర్ చేతిలో ఓడిన సన్రైజర్స్.. సొంతగడ్డపై భారీ విజయాన్ని నమోదు చేసింది. పటిష్ట ముంబై ఇండియన్స్ను చిత్తు చేయడంతో పాటు ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక స్కోర్ నమోదు చేసి ఆల్టైమ్ రికార్డు దక్కించుకుంది. అయితే అహ్మదాబాద్ వేదికగా గుజరాత్ టైటాన్స్తో జరిగిన మ్యాచ్లో మాత్రం ఆ జట్టు ఆ జోరు కొనసాగించలేకపోయింది.

స్టార్ పేసర్ దూరం: ఈ క్రమంలోనే సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ను ఓడించాలనే పట్టుదలతో ఉంది. ఈ క్రమంలోనే ఈ మ్యాచ్పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. అయితే చెన్నై సూపర్ కింగ్స్.. తమ స్టార్ పేసర్ ముస్తాఫిజుర్ రెహ్మాన్ సేవలను కోల్పోయింది. టీ20 ప్రపంచకప్ కోసం అమెరికా వెళ్లేందుక వీసా సమస్యలు తలెత్తడంతో తమ బోర్డు ఆదేశాలతో ముస్తాఫిజుర్ స్వదేశం వెళ్లిపోయాడు. గత మూడు మ్యాచ్లో అతను సీఎస్కే తరఫున కీలక పాత్ర పోషించాడు. అతని స్థానంలో మహీష్ తీక్షణ బరిలోకి దిగే అవకాశం ఉంది. ఒకవేళ ముస్తాఫిజుర్ స్థానాన్ని లెఫ్మార్మ్ పేసర్తో భర్తీ చేయాలనుకుంటే మాత్రం ముకేష్ చౌదరీ జట్టులోకి వస్తాడు. ఈ ఒక్కటి మినహా జట్టులో ఎలాంటి మార్పు జరిగే అవకాశం లేదు.



# మిల్లర్ స్థానంలో విలియమ్సన్

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా గుజరాత్ టైటాన్స్తో జరుగుతున్న మ్యాచ్లో పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శిఖర్ ధావన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. పిచ్ బౌలింగ్కు అనుకూలంగా ఉందనే ఈ నిర్ణయం తీసుకున్నానని శిఖర్ ధావన్ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేయాలనుకుంటున్నాం. ఈ పిచ్ బౌలింగ్కు అనుకూలంగా ఉండటంతో పాటు మ్యాచ్ అసాంతం ఒకేలా ఉండనుంది. దాంతోనే మేం ఛేజింగ్ చేయాలనుకుంటున్నాం. కొన్ని మ్యాచ్లో భారీ స్కోర్లు నమోదయ్యాయి. అయితే ప్రతీ మ్యాచ్లో అలా జరగదు. ఎందుకంటే ప్రతీ జట్టు బలంగానే ఉంది.

మేం మంచి క్రికెట్ ఆడుతున్నాం. టోర్నీలో ఇది ఆరంభం మాత్రమే. మరింత మెరుగైన ప్రదర్శన చేసేందుకు ప్రయత్నిస్తాం. తుది జట్టులో ఒక మార్పు చేశాం. లివింగ్స్టన్ స్థానంలో సికిందర్ రాజాను తీసుకున్నాం.'అని శిఖర్ ధావన్ తెలిపాడు. మరోవైపు టాస్ గెలిస్తే తాము కూడా బౌలింగ్ ఎంచుకునేవాళ్లమని గుజరాత్ టైటాన్స్ సారథి శుభ్మన్ గిల్ అన్నాడు. 'మేం కూడా ముందుగా బౌలింగ్ చేయాలనుకున్నాం. పిచ్ బౌలింగ్కు అనుకూలంగా ఉండనుంది. అయితే ఇక్కడి ఓవర్కాస్ట్ కండిషన్స్ చూస్తుంటే డ్యూ వచ్చే అవకాశం లేదనుకుంటా. ఈ పిచ్పై మేం కొన్ని మ్యాచ్లు ఆడాం. భారీ స్కోర్ నమోదు చేసి ప్రత్యర్థి జట్టుపై ఒత్తిడి తెస్తాం. తుది జట్టులో ఒక మార్పు చేశాం. ఫిట్నెస్ సమస్యలతో బాధపడుతున్న డేవిడ్ మిల్లర్ స్థానంలో కేన్ విలియమ్సన్ తుది జట్టులోకి వచ్చాడు.'అని శుభ్మన్ గిల్ చెప్పుకొచ్చాడు.

తుది జట్లు:

పంజాబ్ కింగ్స్: శిఖర్ ధావన్(కెప్టెన్), జానీ బెయిర్స్టో, జితేశ్ శర్మ(కీపర్), ప్రభ్సిమ్రాన్ సింగ్, సామ్ కరణ్, శశాంక్ సింగ్, సికిందర్ రాజా, హర్ప్రీత్ బ్రార్, హర్షల్ పటేల్, కగిసో రబడా, అర్ష్దీప్ సింగ్

గుజరాత్ టైటాన్స్:వృాఎద్దిమాన్ సాహా(కీపర్), శుభ్మన్ గిల్(కెప్టెన్), సాయి సుదర్శన్, కేన్ విలియమ్సన్, విజయ్ శంకర్, అజ్మతుల్లా ఒమర్జాయ్, రాహుల్ తెవాటియా, రషీద్ ఖాన్, నూర్ అహ్మద్, ఉమేశ్ యాదవ్, దర్శన్ నల్కండే.

# పృథ్వీషా-గిల్ గొడవ

**విచారణ చేయాలని పోలీసులకు కోర్టు ఆదేశాలు**



టీమిండియా క్రికెటర్ పృాఎథ్వీ షా – సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ సప్న గిల్ గొడవ మళ్లీ తెరపైకి వచ్చింది. పృథ్వీ షాపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదంటూ సప్న గిల్ మరోసారి కోర్టు మెట్లెక్కింది. ఈ నేపథ్యంలో విచారణ చేపట్టిన ముంబై కోర్టు పోలీసులకు కీలక ఆదేశాలు జారీచేసింది. పృాఎథ్వీషాపై సప్న చేసిన వేధింపుల ఆరోపణలపై దర్యాప్తు చేయాలని, జూన్ 19వ తేదీలోపు విచారణ నివేదిక సమర్పించాలని మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ పోలీసులను ఆదేశించారు. మరోవైపు ఎఫ్ఐఆర్ నమోదు చేయనందుకు పోలీసులపై చర్యలు తీసుకోవాలని సప్న చేసిన విజ్ఞప్తిని కోర్టు తోసివుచ్చారు. అసలేం జరిగిందంటే.. గతేడాది ఫిబ్రవరిలో ఓ హోటల్లో పృాఎథ్వీ షా– సప్న గిల్ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పృాఎథ్వీషాతో సెల్ఫీ కోసం సప్న స్నేహితులు ప్రయత్నించడంతో గొడవ మొదలైంది. తొలుత ఒకరికి సెల్ఫీ ఇచ్చిన పృాఎథ్వీ షా, తర్వాత మిగిలిన వారికి నో చెప్పాడు. దీంతో సప్న ఫ్రెండ్స్ క్రికెటర్ను ఇబ్బంది పెట్టారు. మరోవైపు దీన్ని గమనించిన హోటల్ సిబ్బంది సప్న గ్రూప్ను బయటకు పంపారు. అంతటిలో ఆ గొడవ ముగియలేదు. పృాఎథ్వీ షా వెళ్తున్న కారును సప్న గ్రూప్ వెంబడించింది. అంతేగాక పృాఎథ్వీపై వాళ్లు దాడికి దిగారు. దీనికి సంబంధించిన వీడియోలు అప్పట్లో నెట్టింట వైరల్గా మారాయి.

# ముంబై ఇండియన్స్కు రోహిత్ గుడ్ బై?

ఐపీఎల్–2024 సీజన్ ముగిసిన అనంతరం రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ ఫ్రాంఛైజీని వీడనున్నాడని జాతీయ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రస్తుత ముంబై జట్టులోని ఒకరు ఈ విషయాన్ని మీడియాకు లీక్ చేశారని కథనాలు వస్తున్నాయి. కెప్టెన్సీ మార్పు, హార్దిక్ పాండ్యతో భిన్నాభిప్రాయాల కారణాలతో రోహిత్ అసంతృాఎప్తిగా ఉన్నాడని సదరు ఆటగాడు వెల్లడించాడని పేర్కొన్నాయి. అంతేగాక వచ్చే ఏడాది జరగనున్న ఐపీఎల్ మెగా వేలంలో రోహిత్ శర్మ పాల్గొననున్నట్లు సమాచారం. ఈ సీజన్ ముగిసిన అనంతరం ఫ్రాంఛైజీలు తమ ఆటగాళ్లలో ముగ్గురు లేదా నలుగురిని మాత్రమే రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ జాబితాలో ముంబై తరఫున జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్య, సూర్యకుమార్ యాదవ్ హాట్ ఫేవరేట్గా ఉంటారని అందరికీ తెలిసిందే.

అయితే ముంబై ఫ్రాంఛైజీతో కొనసాగడానికి రోహిత్ శర్మ ఇష్టపడకపోతే రోహిత్ స్థానంలో తిలక్ వర్మ లేదా విదేశీ ప్లేయర్ను అంటిపెట్టుకునే అవకాశం ఉందని ప్రచారం సాగుతోంది. కాగా, వేలానికి ముందు గుజరాత్ టైటాన్స్ నుంచి ముంబై ఇండియన్స్ హార్దిక్ పాండ్యను ట్రేడ్ చేసుకున్న విషయం తెలిసిందే. అయితే ట్రేడ్కు ముందు కెప్టెన్సీ ఒప్పందంతోనే హార్దిక్ ముంబై గూటికి చేరాడని కథనాలు వచ్చాయి. మరోవైపు రోహిత్ శర్మను బలవంతంగా సారథి బాధ్యతలు నుంచి తప్పించాడని ప్రచారం జోరుగా సాగింది. అయిదు



టైటిళ్లు అందించిన రోహిత్ శర్మను కాదని హార్దిక్ను కెప్టెన్ చేయడంపై జట్టులో బయటా అసంతృాఎప్తి మొదలైంది. ఈ నేపథ్యంలో హార్దిక్ను రోహిత్ అభిమానులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. స్టేడియంలో హార్దిక్ను హేళన చేస్తున్నారు. అంతేగాక ముంబై జట్టులో రెండు గ్రూప్ల ఏర్పడ్డాయని వార్తలు వస్తున్నాయి. రోహిత్ మద్దతుదారులు ఓ వర్గంగా ఏర్పడ్డారని, అందులో జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్ వంటి స్టార్ ప్లేయర్లు ఉన్నారని కథనాలు చక్కర్లు కొడుతున్నాయి. హార్దిక్–రోహిత్ కెప్టెన్సీ వివాదంపై మాజీ క్రికెటర్లు కూడా చర్చలు మొదలుపెట్టారు. హార్దిక్ను కెప్టెన్గా కొనసాగిస్తారని కొందరు మాజీలు అభిప్రాయపడగా, గొడవను సద్దుమణచడానికి రోహిత్కు తిరిగి సారథి బాధ్యతలు అందిస్తారని మరికొందరు తమ వాదన వినిపిస్తున్నారు.



# కోహ్లి 15వ ఓవర్ వరకు క్రీజులో ఉండాలి

ఎప్పటిలానే ఎన్నో అంచనాల మధ్య బరిలోకి దిగిన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మరోసారి నిరాశపరుస్తోంది. ప్రారంభ మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడిన ఆర్సీబీ తర్వాత సొంతమైదానంలో పంజాబ్ కింగ్స్ను గెలిచి ఘనంగా బోణీ కొట్టింది. కానీ ఆ తర్వాత హెమ్ గ్రౌండ్లో జరిగిన రెండు మ్యాచ్లోనూ విఫలమైంది. కేకేఆర్, లక్నో సూపర్ జెయింట్స్ చేతిలో దారుణంగా ఓటమిపాలైంది. నాలుగు మ్యాచ్లో ఒక్క దాంట్లోనే గెలిచిన ఆర్సీబీ పాయింట్స్ టేబుల్లో అట్టడుగు నుంచి రెండో స్థానంలో నిలిచింది. మరోవైపు ఈ సీజన్లో అత్యధిక పరుగులు సాధించిన జాబితాలో విరాట్ కోహ్లి అగ్రస్థానంలో నిలిచాడు. 67 సగటుతో 203 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ను అందుకున్నాడు. అయితే బెంగళూరు తిరిగి గెలువు బాట పట్టాలంటే కోహ్లి 15వ ఓవర్ వరకు క్రీజులో ఉండాలని ఆర్సీబీ మాజీ ప్లేయర్ ఏబీ డివిలియర్స్ అన్నాడు. అలాగే డుప్లెసిస్ మరింత బాధ్యతాయుతంగా ఆడాలని సూచించాడు. "విరాట్ కోహ్లి మంచి ఆరంభాల్ని అలానే కొనసాగించాల్సి ఉంది. అదే జోరును మిడిల్ ఓవర్లలోనూ కంటిన్యూ చేయాలి. డుప్లెసిస్ మరింత బాధ్యతాయుతంగా ఆడాలి. అయితే విరాట్ ఆరు ఓవర్లు తర్వాత క్రీజులో తప్పక ఉండాలి. అతడి నుంచి నేను ఆదే ఆశిస్తున్నాను. కోహ్లి 6 నుంచి 15 ఓవర్ల మధ్య బ్యాటింగ్ చేస్తే ఆర్సీబీ విధ్వంసకరంగా పరుగులు సాధించగలదు" "ఆర్సీబీ పేలవమైన ప్రారంభాలు చేయట్లేదు. అలా అనీ గొప్ప ఆరంభాలు చేయట్లేదు. సమస్య అంత మిడిల్లోనే ఉంది. అయితే ఆర్సీబీకి ఇప్పుడు విజయాలు అవసరం. వాళ్లు తిరిగి గెలువు బాట పడతారని ఆశిస్తున్నా. తిరిగి హోమ్ గ్రౌండ్కు వచ్చేలోపు వాళ్లు సత్తాచాటి లయను అందుకుంటారని భావిస్తున్నా" అని డివిలియర్స్ పేర్కొన్నాడు. శనివారం జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్తో ఆర్సీబీ తలపడనుంది.

# మంజుమ్మల్ బాయ్స్ ఎక్స్ ట్రార్డినరీ ఫిల్మ్



సౌబిన్ షాహిర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్ భాసి ప్రధాన పాత్రలలో చిదంబరం ఎస్ పొదువల్ దర్శకత్వం వహించిన మలయాళ సర్వైవల్ థ్రిల్లర్ 'మంజుమ్మల్ బాయ్స్' ఇండస్ట్రీ హిట్ అయ్యింది. మలయాళంలోనే 200 కోట్లకు పైగా గ్రాస్తో ఈ సంవత్సరం ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాలలో ఒకటిగా నిలిచింది. పరవ ఫిలింస్ పతాకంపై బాబు షాహిర్, సౌబిన్ షాహిర్, షాన్ ఆంటోని నిర్మించిన ఈ చిత్రం తమిళంలో కూడా మంచి విజయం సాధించింది. పాన్ ఇండియా ప్రొడ క్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ తెలుగు ప్రేక్షకులకు ముందు ఈ సర్వైవల్ థ్రిల్లర్ను తీసుకువ స్తోంది. తెలుగు వెర్షన్ను నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమం చిలి సమర్పిస్తు న్నారు. ఏప్రిల్ 6న తెలుగు రాష్ట్రాల్లో ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేప ధ్యంలో మేకర్స్ ప్రీరి లిజ్ ఈవెంట్ ని నిర్వహించారు. నిర్మాతలు వివేక్ కూచిభొట్ల, శశిధర్ రెడ్డి, నవీన్ యెర్నేని, నిరంజన్ రెడ్డితో పాటు చిత్ర యూనిట్ సభ్యులంతా పాల్గొన్న ఈ వేడుక చాలా గ్రాండ్గా జరిగింది. నిర్మాత వివేక్ కూచి భొట్ల మాట్లాడుతూ.. ట్రెమండస్ సక్సెస్ ని అందుకున్న 'మంజుమ్మల్ బాయ్స్' టీంకి అభినందనలు. తెలుగు రిలీజ్ కి ఆల్ ది బెస్ట్. మైత్రీ శశి గారు ఈ సినిమా రైట్స్ తీసుకున్నామని చెప్పారు. సినిమా గురించి చాలా గొప్పగా వింటున్నాని చెప్పాను. ఈ మధ్య మలయాళం చిన్న సినిమాలు మంచి విజయాలు సాధిస్తున్నాయి. ఎక్కడికి వెళ్ళిన ప్రేమలు, 'మంజు మ్మల్ బాయ్స్' చూశారా అని అడుగుతున్నారు. తెలుగులో కూడా ఇంకా మంచి సినిమాలు వస్తాయి. ఈ సినిమాలని ఆదరిస్తే అటువంటు ధైర్యం మనకీ వస్తుంది. టీం అందరికీ మరోసారి ఆల్ ది బెస్ట్ తెలిపారు. నిర్మాత నవీన్ యెర్నేని మాట్లాడుతూ.. ఈ సినిమాని యుఎస్లో చూశాను. ఎక్స్ట్రార్డినరీ ఫిలిం. ఈ మధ్య కాలంలో చూసిన బెస్ట్ ఫిలిం. సినిమా యూనిట్ అందరికీ అభినందనలు. ఈ సినిమా ఇప్పటికే 200 కోట్లకు పైగా కలెక్ట్ చేసి బిగ్ హిట్ అయ్యింది. తెలుగులో కూడా పెద్ద విజయాన్ని సాధిస్తుంది. తెలుగు ప్రేక్షకులందరు ఇష్టపడ తారు. విజువల్స్, మ్యూజిక్ ఎక్స్ట్రార్డినరీ. ఏప్రిల్ 6న సినిమా రిలీజ్ చేస్తున్నాం. తప్పకుండా థియేటర్స్కి వచ్చి చూడండి. ప్రతి ఒక్కరూ ఎంజాయ్ చేస్తారు' అన్నారు.

# శివమ్ మీడియా టీజర్ అండ్ సాంగ్ లాంచ్



డైరక్టర్ వాలి మోహన్ దాస్ మాట్లాడుతూ: తనకి తెలుగు అంటే చాలా ఇష్టం. ఇలాంటి ఒక హార్ట్ఫిల్మ్, చేసినందుకు నాకు చాలా హ్యాపీ గా ఉంది. అందరూ చాలా బాగా చేశారు. సత్య సినిమా నాకు చాలా స్పెషల్ ఎందుకంటే ఇది నా మొదటి సినిమా, మొదటి హీరో, మొదటి హీరోయిన్, మొదటి ప్రొడ్యూ సర్.. నా అనుభవం నుండి తీసిన కథ ఇది అని చెప్పారు. తెలుగులో సత్య సినిమాకి మాటలు అందిచిన కె.ఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ: సత్య ఒక సినిమాలాగా ఉండదు ప్రతీది కూడా చాలా లైవ్ గా ఉంటుంది.. ఎన్నో ఫ్యామిలీ ఎమోషన్స్ ఉన్నాయి, ఒకరు ఇద్దరు తప్ప అందరూ ఈ సినిమాలో కొత్తవారే, మొదటి సారి డైరక్టర్ అయినప్పటికీ వాలి మోహన్ దాస్ చాలా బాగా డైరెక్ట్ చేశారు. ఈ సినీమా చుస్తున్నత సేపు ఏదో సినిమా చూసాం అని అనిపించదు, శివ జర్నీ మీరు అందరూ చూస్తారు.. పైగ స్టూడెంట్స్ అందరూ ఆలోచిస్తారు. ప్రొడ్యూసర్ శివ మల్లాల గారు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు, నన్ను నమ్మినందుకు రుణ పడి ఉంటాను.. నిర్మాత కె.బాబు రెడ్డి మాట్లాడుతూ: శివ నిర్మాతగా మొదటి సినిమానే సత్య లాంటి పేరుతో మొదలు పెట్టారు, పెద్ద పెద్ద విజయాలు అందుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని చెప్పారు. శివమ్ మీడియా అధినేత శివమల్లాల మాట్లా డుతూ.. ఈసినిమా కొసం అన్ని అవే కలిసొ చ్చాయి.. ఈరోజు మన ఈవెంట్ జరగాలిసిన టైం లో ఇక్కడ ఫ్యామిలీ స్టార్ స్క్రీనింగ్ జరిగింది.. దిల్ రాజ్ గారు అంటే నాకు చాలా ఇష్టం అయన కష్టపడి ఎదిగిన విధానం నాకు ఒక ఇన్స్పిరేషన్.. దిల్రాజుగారు లాంటి స్టార్ ప్రొడ్యూ సర్ కూడా ఈరోజు అమరేషను, ప్రార్థన సందీప్ని విష్ చేశారు. నాన్న అంటే ఎవరికీ ఇష్టం ఉండదు.. నాకు నాన్న లేరు, అందుకని నాకు అయన విలువ బాగా తెలుసు, అందరు పిల్లలు నాన్న మనకి ఏం ఇచ్చారు అనుకుంటారు, కాని నా సినిమాలో హీరో సత్య మాత్రం నేను నాన్నకి ఏమన్నా ఇవ్వాలి అని, అను కుంటే ఏమన్నా చెయ్యగలను అని తన జర్నీ ని స్టార్ట్ చేశారు. ఈ సినిమాని చాలా మంది నిర్మాతలు తెలు గులో చేస్తాం అని అడిగారు కాని సతీష్గారు నేను శివకి మాట ఇచ్చాను అని, నన్ను నమ్మి నాకు ఈ సినిమా ఇచ్చారు, ఎన్నో సినిమాలకి రివ్యూస్ రాసిన నేను, కచ్చితంగా మీ ముందుకు మంచి సినిమానే తీసుకొని వస్తాను.

# క్లీన్ యు సర్టిఫికెట్ పొందిన ఫ్యామిలీ స్టార్

స్టార్ హీరో విజయ్ దేవరకొండ నటించిన ఫ్యామిలీ స్టార్ సినిమా మరికొద్ది గంటల్లో వరల్డ్ వైడ్ గా ప్రేక్షకుల ముందుకు గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ సినిమాకు సెన్సార్ నుంచి క్లీన్ యు సర్టిఫికెట్ దక్కింది. 2 గంటల 30 నిమిషాల నిడివితో సకుటుంబంగా ప్రేక్షకులంతా కలిసి చూసేలా ఫ్యామిలీ స్టార్ సినిమా ఉండబోతోంది. ఈ సినిమా ఘన విజయం సాధిస్తుందనే పాజిటివ్ వైబ్స్ అంతటా కనిపిస్తున్నాయి. ఫ్యామిలీ స్టార్ సినిమా కోసం అన్ని వర్గాల ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు.



ఫ్యామిలీ స్టార్ సినిమాను ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ లో స్టార్ ప్రొడ్యూసర్స్ దిల్ రాజు, శిరీష్ నిర్మించారు. హోల్ సమ్ ఎంటర్ టైనర్ గా సక్సెస్ ఫుల్ డైరెక్టర్ పరశు రామ్ పెట్ల రూపొందించారు. విజయ్ సరసన మృాఎణాల్ ఠాకూర్ హీరోయిన్ గా నటించింది. ఈ చిత్రానికి క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా వాసు వర్మ వ్యవహరిస్తున్నారు. ఫ్యామిలీ స్టార్ సినిమా రేపు ఘనంగా తెలుగు, తమిళ భాషల్లో విడుదలవుతోంది.

# డైరెక్టర్ పరశురామ్ లేకుంటే ఫ్యామిలీ స్టార్ లేదు



సినిమా అనేది డైరెక్టర్ విజన్ అని నమ్మే హీరో విజయ్ దేవరకొండ. అందుకే నిన్న జరిగిన ఫ్యామిలీ స్టార్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో దర్శకుడు పరశురామ్ పై ప్రశంసలు కురిపించారు. పరశురామ్ లేకుంటే ఫ్యామిలీ స్టార్ సినిమా లేదని చెప్పారు విజయ్. దూలపల్లి మైసమ్మగూడలోని నరసింహారెడ్డి ఇంజినీరింగ్ కాలేజ్ లో నిర్వహించిన ఈ ప్రీ రిలీజ్ వేడుకలకు పెద్ద సంఖ్యలో స్టూడెంట్స్ హాజరయ్యారు. ఈ సందర్భంగా
హీరో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ – ఫ్యామిలీ స్టార్ నా కెరీర్ లో ఒక ఇంపార్టెంట్ మూవీ. పరశురామ్ నాకు ఈ కథ చెప్పినప్పుడు మా నాన్న గుర్తుకువచ్చాడు. ఈ సినిమాలో నా పర్ ఫార్మెన్స్ నెక్ట్ లెవెల్ అని పరశురామ్ అంటున్నాడు. కానీ నేను చేసిన పర్ ఫార్మెన్స్ కు మొత్తం క్రెడిట్ పరశురామ్ కే ఇవ్వాలి. ఈ సినిమాకు హార్ట్ అండ్ సోల్ పరశురామ్. ఆయన లేకుంటే ఫ్యామిలీస్టార్ సినిమానే లేదు. ఈ సినిమాకు ఎన్ని అవార్డ్స్ వచ్చినా ఆ క్రెడిట్ అంతా పరశురామ్ కే దక్కుతుంది. అన్నారు.
పరశురామ్ తో కలిసి గీత గోవిందం అనే బ్లాక్ బస్టర్ మూవీ చేశారు విజయ్. ఇప్పుడు ఫ్యామిలీ స్టార్ మీద కూడా భారీ అంచనాలు ఉన్నాయి. ఈ నెల 5వ తేదీన వరల్డ్ వైడ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది ఫ్యామిలీ స్టార్.

# స్వయంభూ లో జాయిన్ అయిన నభా నటేష్



కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా పావులారిటీ సంపాదించుకున్న నిఖిల్ నటిస్తున్న 'స్వయంభూ' ప్రస్తుతం దేశంలోని క్రేజీ ప్రాజెక్ట్లలో ఒకటి. లెజెండరీ యోధుడిగా నటిస్తున్న నిఖిల్ పాత్ర కోసం ఆయుధాలు, మార్షల్ ఆర్ట్స్, గుర్రపు స్వారీలో ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకున్నారు. భరత్ కృాఎష్ణమాచారి దర్శకత్వం వహిస్తున్న 'స్వయంభూ' నిఖిల్ 20వ చిత్రం. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్పై భువన్, శ్రీకర్ ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ను నిర్మిస్తున్నారు. స్వయంభూ టాప్–క్లాస్ టెక్నికల్, ప్రొడక్షన్ స్టాండర్డ్స్తో రూపొందుతోంది. ఈ చిత్రంలో సంయుక్త ఒక కథానాయికగా నటిస్తోంది. ఆమె తన పాత్ర కోసం శిక్షణ కూడా తీసుకుంది. మేకర్స్ ఈరోజు ఒక పెద్ద అప్డేట్తో వచ్చారు. చేతికి గాయమైన నభా నటేష్ మళ్లీ వర్క్లో చేరారు. ఈ మాస్టర్పీస్లో ఒక మహిళా ప్రధాన పాత్రను పోషించడానికి ఆమె బోర్డులోకి వచ్చారు. మేకర్స్ ఆమె లుక్ ని రివిల్ చేశారు. నభా గాయం నుంచి కోలుకుని టీంలో చేరినట్లు వీడియోలో ప్రజెంట్ చేశారు. ఈ పాత్ర కోసం ఆమె ట్రాన్స్ ఫర్మేషన్ అద్భుతంగా వుంది. మేకర్స్ విడుదల చేసిన పోస్టర్లో, చీరలో నగలతో ఆమె యువరాణిలా కనిపిస్తోంది. నిఖిల్ కూడా వీడియోలో ఆమె లుక్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ఈ చిత్రంలో నభా నటేష్ కీలకమైన, శక్తివంతమైన పాత్రను పోషిస్తోంది. అది పోస్టర్లో ఆమె గెటప్, లుక్లలో స్పష్టంగా కనిపిస్తుంది. ఆమె పాత్రకు పర్ఫెక్ట్ ఛాయిస్.

# ఓటీటీలో క్రైమ్ కామెడీ థ్రిల్లర్ కిస్మత్ కి అద్భుత స్పందన



థియేటర్లలో ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ పొందిన కామెడీ థ్రిల్లర్ కిస్మత్ ... ఇప్పుడు ఓటీటీలోనూ అధ్భుత ఆదరణ పొందుతోంది. ఈ సినిమాలో నరేష్ అగస్త్య, అభినవ్ గోమటం, విశ్వదేవ్ హీరోలుగా నటించారు. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ పతాకం పై కిస్మత్ మూవీ నీ రాజు, భాను ప్రసాద్ రెడ్డి లు నిర్మించారు. ఇటీవల ఆహా, అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో రిలీజైంది. క్రైమ్ కామెడీ థ్రిల్లర్గా తెరకెక్కిన ఈ సినిమాతో శ్రీనాథ్ బాదినేని దర్శకుడిగా టాలీవుడ్లోకి ఎంట్రీ ఇచ్చాడు. ఇందులో అవసరాల శ్రీనివాస్ కీలక పాత్రను పోషించాడు. ఈ వేసవిలో ఓటీటీలో విడుదలయిన మంచి కామెడీ థ్రిల్లర్ గా ప్రేక్షకుల నుంచి ఆదరణ పొందుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 2న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ తెలుగు ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అభినవ్ గోమటం, నరేష్ అగస్త్య కామెడీని బాగా ఎంజాయ్ చేశారు. కిస్మత్ రిలీజైన రోజు టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద ఎనిమిది సినిమాలు రిలీజ్ అయినా... కిస్మత్ మంచి ఆదరణ పొందింది. ఇప్పుడు అమెజాన్లో ఇండియా వైడ్ గా నెంబర్ 4గా ట్రెండ్ అవుతుంది. అలాగే అహా ఓ టి టి లో కూడా ప్రేక్షకుల్ని థ్రిల్ చేస్తోంది.

# చాలా కష్టాలు పడ్డాను

బాలీవుడ్ ఐటం బాంబ్ నోరా ఫతేహీ గురించి పరిచయం అవసరం లేదు. నేడు కోట్ల రూపాయలు పారితోషికం అందుకుంటుంది. అమ్మడిని అభిమానించే వారెంతో మంది ఉన్నారు. నోరా పేరిటి సోషల్ మీడియాలో ఎన్నో ఫ్యాన్స్ పేజీలున్నాయి. లక్షలాది మంది ఫాలోవర్లను కలిగిన బ్యూటీ. ప్రస్తుతం బాలీవుడ్ లో ఎంతో బిజీగా ఉన్న డాన్సర్ కం నటి. ఇదంతా ఇప్పుడు ఒకప్పుడు నోరా వేరు. కెనడా నుంచి ఇండియాకి వచ్చిన బ్యూటీ కెరీర్ లోచాలా కష్టాలే ఎదుర్కున్నట్లు తెలుస్తోంది.

తాజాగా తన జర్నీ గురించి అమ్మడు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. 'నేను నా జేబులో కేవలం రూ. 5000తో భారతదేశానికి వచ్చాను. 1000 డాలర్లు ఎలా ఉంటాయో కూడా నాకు తెలియదు. త్రీ బీహెచ్ కే అపార్ట్మెంట్లో తొమ్మిది మంది మానసిక రోగులతో కలిసి కొన్నాళ్ల పాటు కలిసి ఉన్నాను. అటుపై మరో ఇద్దరు అమ్మాయిలతో గదిని పంచుకున్నాను. నేను ఇప్పటికీ బాధతో ఉన్నాను' అని తెలిపింది. ఇంతవవరకూ నోరా వ్యక్తిగత విషయాలు ఎక్కడా లీక్ చేయలేదు. తొలిసారి ఇండస్ట్రీ కష్టాల్ని అమ్మడు రివీల్ చేసింది. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. నోరా కెనడా నుంచి ఇండియాకి రావడంతో అంతా రిచ్ కిడ్ అనుకున్నారు. సినిమాలపై ప్యాషన్ తో ఇక్కడికి వచ్చి స్థిరపడింది అనుకున్నారు. కానీ ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చి సక్సెస్ అయిన నటి అని తెలుస్తోంది. నోరా ఫతేహీ టాలీవుడ్ లో 'టెంపర్' తోలాంచ్ అయిన బ్యూటీ అటుపై 'షేర్'."కిక్'–2.. 'లోఫర్' లాంటి సినిమాలతో ఒకే ఏడాది ఇండస్ట్రీలో హంగామా చేసింది.

# ఏప్రిల్ 12న గామి స్ట్రీమింగ్



తెలుగువారికే కాదు అన్ని భాషల వారికి వైవిధ్యమైన కథలను అందించడంలో ముందు ఉంటుంది ఓటీటీ ప్లాట్ ఫామ్ జీ5. ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను మరో కొత్త సినిమాతో పలకరించటానికి సిద్ధమైంది. ఆ చిత్రమే గామి. మాస్ కా దాస్ విశ్వక్ సేన్ ప్రధానపాత్రలో నటించారు. ఆయన ఇప్పటి వరకు చేసిన సినిమాలకు భిన్నంగా, వైవిధ్యమైన కథాంశంతో గామి సినిమా తెరకెక్కింది. విధ్యాధర్ కాగిత దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీ మార్చి 8న థియేటర్స్లో విడుదలై సూపర్బ్ రెస్పాన్స్ను రాబట్టుకుంది. ఈ సూపర్ హిట్ చిత్రాన్నిఉగాది సందర్భంగా జీ 5 ఏప్రిల్ 12 నుంచి తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనుండటం విశేషం. హరిద్వార్లో ఉండే అఘోరా శంకర్ (విశ్వక్ సేన్) వింత సమస్యతో బాధపడుతుంటాడు. అందుకనే అక్కడి నుంచి ఎక్కడికి వెళ్లడు. కానీ కొన్ని పరిస్థితుల కారణంగా శంకర్ తనున్న ప్రదేశాన్ని వీడి తన సమ స్యకు పరిష్కారాన్ని వెతుక్కుంటూ కాశీకి వెళతాడు. అక్కడ తన సమ స్యకు పరిష్కారం దొరికే చోటు హిమాలయాలు అని తెలుస్తుంది. అక్కడ 36 ఏళ్లకు అరుదుగా దొరికే మాలి పత్రాలు కోసం శంకర్ అన్వేషిస్తూ బయలుదేరుతాడు. అదే సమయంలో అతనికి డాక్టర్ జాహ్నవి పరిచ యం అవుతుంది. ఈ ప్రయాణంలో శంకర్ మనసులో చిత్ర విచిత్రమైన ఆలోచనలు, కలలు వస్తుంటాయి. ఓ పల్లెటూరుల్లో ఉండే దేవదాసి ఉమ, ఓ ప్రయోగశాలలో చిక్కుకుని తప్పించుకోవాల నుకునే ఓ యువ కుడు కనిపిస్తుంటారు. అసలు వాళ్లకు శంకర్కు ఉన్న సంబంధం ఏంటి? శంకర్ సమస్య ఏంటి? తన సమస్యకు శంకర్ పరిష్కారం కనుక్కు న్నాడా? అనే విషయాలను దర్శకుడు తెరకెక్కించిన తీరు అభినందనీయం.

# 7న చెన్నైలో ఘనంగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ సిల్వర్ జూబ్లీ ఉగాది పురస్కారాలు



ఏటా ఉగాది పురస్కారాలు అందిస్తూ చెన్నైలో తెలుగు వారి కీర్తిని చాటుతున్న శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఈ ఏడాది సిల్వర్ జుబ్లీ ఉగాది పురస్కారాలు అందించబోతోంది. ఈ సంస్థ స్థాపించి పాతికేళ్ల అవుతుంది. ఈ నెల 7వ తేదీన చెన్నైలోని మ్యూజిక్ అకాడెమీలో సిల్వర్ జుబ్లీ ఉగాది పురస్కారాల కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమ వివరాలు హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో కమిటీ మెంబర్స్ వివరించారు.శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు బేతిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ.. చెన్నై మహానగరంలో తెలుగు వారి ఘన కీర్తిని చాటుతూ పాతిక సంవత్సరాలుగా శ్రీ కళాసుధ తెలుగు అసోసియేషన్ ఉగాది పురస్కారాలు అందిస్తున్నాం. 1998, నవంబర్ 21వ తేదీన ఈ అవార్డ్స ప్రారంభించాం. శ్రీ కళా సుధ తెలుగు అసోసియేషన్ స్థాపించి ఇరవై ఐదేళ్లు పూర్తయింది. ఉగాదికి రెండు రోజుల ముందే ఈ నెల 7వ తేదీన సాయంత్రం 5 గంటల నుంచి చెన్నై మ్యూజిక్ అకాడెమీలో ఈ కార్యక్రమం నిర్వహిస్తాం. ఈ సందర్భంగా సావనీర్ రిలీజ్ చేయబోతున్నాం. క్రోధి నామ సంవత్సరం ఉగాది రోజున మహిళా రత్న పురస్కారం, ఒక నటి, దర్శకుడికి బాపు రమణ పేరు మీద బాపుబొమ్మ అవార్డ్ ఇస్తున్నాం. అలాగే నిర్మాత ఆదిత్య రామ్ గారికి విశిష్ట ఉగాది పురస్కారం, రవి ప్రసాద్ యూనిట్ అధినేత చంగయ్య గారికి లైఫ్ టైమ్ అఛీవ్ మెంట్ అవార్డ్ ఇవ్వబోతున్నాం.అన్నారు.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.